పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 153 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) శుక్రవారం 4-9-2026 పేజీలు 12 వేల 5/-

## తెలంగాణ రైతాంగానికి నీళ్లు ఇవ్వరా?..

### కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ సూటి ప్రశ్న..



**మిర్యాలగూడ: మీడియా టుడే**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఫోన్ చేస్తే ఆటోలో యూరియా వచ్చేదని, కాంగ్రెస్ పాలనలో మాత్రం యూరియా కోసం రైతులు తమ చెప్పులను లైన్లలో పెట్టాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. నల్లగొండ జిల్లాకు దరిద్రాన్ని తెచ్చుకుని నెత్తిన పెట్టుకున్నామని.. రక్తం రుచి మరిగిన కాంగ్రెస్ రాక్షస పులిని తెచ్చుకున్నామంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మిర్యాలగూడలో కేటీఆర్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రులపై తీవ్ర విమర్శలు గుప్పించారు. నాగార్జునసాగర్‌లో నీళ్లు ఉన్నప్పటికీ జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు శనిలా దాపురించారని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ రైతుల కళ్లల్లో నీళ్లు తెప్పించిన 'నీళ్ల మంత్రి' ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాద ఘటనపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలనూ కేటీఆర్ ప్రస్తావించారు. సొరంగంలో 'వాటర్‌లో నీళ్లు కలిశాయి' అంటూ మంత్రి మాట్లాడారని.. అసలు ఆయన 'క్వార్టర్‌లో నీళ్లు కలిశాయో ఏమో' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. హుజూర్‌నగర్‌లో నీళ్ల కోసం రైతులు తమ బాధలు చెప్పుకుందామంటే వారిని గెదుముతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. మంత్రి కోమటిరెడ్డి వ్యవహారం కూడా అందుకు భిన్నంగా లేదని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంటే సీఎం రేవంత్ రెడ్డి భయపడుతున్నారని, అందుకే తెలంగాణ నీళు కిందికి పోతున్నా మాట్లాడటం లేదని ఆరోపించారు. రాష్ట్ర రైతుల ప్రయోజనాలను పక్కనపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన మండిపడ్డారు. సెప్టెంబర్ 14న వినాయక చవితి లోపు రైతులకు నీళ్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అప్పటిలోగా నీళ్లు ఇవ్వకపోతే కోదాడ నుంచి హాలియా వరకు వేలాది మంది రైతులతో పాదయాత్ర చేపడతానని హెచ్చరించారు. ఈనెల 7 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో రైతులకు నీళ్లు ఇవ్వాల్సిందేనని ప్రభుత్వాన్ని నిలదీస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# సురేఖ బర్తరఫ్

- మంత్రివర్గం నుంచి తొలగిస్తూ ముఖ్యమంత్రి నిర్ణయం
- గవర్నర్‌కు సిఫారసు.. వెంటనే ఆమోదం
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి తొలగింపు
- ఆ స్థానంలో గద్వాల విజయలక్ష్మి నియామకం
- మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద
- వరంగల్ 'కుడా' చైర్‌పర్సన్‌గా గుండు సుధారాణి
- ముగ్గురు బీసీ మహిళలకు నామినేటెడ్ పోస్టులు
- సీఎంపై సురేఖ కూతురి వ్యాఖ్యలతో మొదలైన వివాదం
- వివరణ అడిగితే ఎదురుదాడికి దిగిన సురేఖ
- మంత్రివర్గం నుంచి తొలగించాలని పీసీసీ సిఫారసు
- క్రమశిక్షణ తప్పితే కఠిన చర్యలు ఉంటాయని సంకేతం



**హైదరాబాద్, సెప్టెంబరు 3: మీడియా టుడే**

కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం చిట్టచివరకు క్రమశిక్షణకే ఓటు వేసింది. టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ సిఫారసులను ఆమోదిస్తూ కొండా సురేఖ, చిన్నారెడ్డిలపై కఠిన నిర్ణయం తీసుకుంది. అధిష్ఠానం సూచన మేరకు రాష్ట్ర మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తప్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు కొండా సురేఖను బర్తరఫ్ చేయాలని గురువారం సాయంత్రం గవర్నర్‌కు సిఫారసు చేశారు. సీల్డ్ కవర్‌లో ఉంచిన సిఫారసు లేఖను సీఎంవో కార్యదర్శి శేషాద్రి స్వయంగా గవర్నర్ శుక్లాకు అందించారు. ఆయన వెంటనే ఆమోదం తెలిపారు. అలాగే ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షునిగా చిన్నారెడ్డి నియామకాన్ని కూడా ముఖ్యమంత్రి రద్దు చేశారు. ఆయన స్థానంలో జీహెచ్ఎంసీ మాజీ మేయర్ గద్వాల విజయలక్ష్మిని నియమించారు. అందుకు సంబంధించి ప్రభుత్వం గురువారమే ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తమ్మీద ఆగస్టు 18న కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో మొదలైన వివాదం మంత్రివర్గం నుంచి కొండా సురేఖ బర్తరఫ్‌కు దారి తీసింది. కొండా సురేఖ బీసీ మహిళ కావడం.. మున్నూరు కాపు, పద్మశాలీ సామాజిక వర్గాలకు తాను ప్రతినిధినంటూ ఆమె ప్రస్తావిస్తూ ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానం అన్ని జాగ్రత్తలు తీసుకుంది. ఒక బీసీ మహిళకు బదులుగా ముగ్గురు బీసీ మహిళలను కీలకమైన నామినేటెడ్ పోస్టుల్లో నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షురాలిగా నియమితులైన గద్వాల విజయలక్ష్మి మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన మహిళ. గద్వాల విజయలక్ష్మి మహిళా కమిషన్ చైర్ పర్సన్‌గా ఉన్నారు. ఆమెను ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షురాలిగా నియమించడంతో ఖాళీ అయిన మహిళా కమిషన్ చైర్ పర్సన్ పదవిలో గౌడ సామాజిక వర్గానికి చెందిన నేరెళ్ల శారదను సీఎం రేవంత్‌రెడ్డి నియమించారు. నిజానికి విజయలక్ష్మికి ముందు శారద మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా ఉన్నారు.

# ఎల్‌నినో తీవ్రం!

- 30 ఏళ్లలో ఎన్నడూ లేనంత తక్కువ వానలు
- 52శాతం లోటు వర్షపాతం నమోదు
- అయినా తాగునీటికి ఇబ్బందులు రాకూడదు
- తర్వాతి ప్రాధాన్యం పశువులు, పశుగ్రాసానికి
- వేసిన పంటలకు నీటి కొరత రాకూడదు
- ఒక్క ఎకరా ఎండకూడదు.. జీఎ?సడీపీ తగ్గకూడదు
- ఎప్పటికప్పుడు పరిస్థితిని కేంద్రానికి నివేదిద్దాం
- వీలైనంత ఎక్కువ విపత్తు నిధులు సాధిద్దాం
- కరువు పరిస్థితుల్లోనూ గొడ్డలి పార్టీ రాజకీయం
- ప్రాజెక్టుల్లో నీళ్లున్నా పంటలకు ఇవ్వడం లేదని
- తప్పుడు ప్రచారం.. మంత్రులు తిప్పికొట్టాలి
- నిత్యావసర ధరలపై నిరంతర సమీక్ష
- క్యాబినెట్ భేటీలో సీఎం చంద్రబాబు నిర్దేశం



**అమరావతి, సెప్టెంబరు 3 మీడియా టుడే**

రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉన్నాయని, గడచిన 30 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా అతి తక్కువ వర్షపాతం నమోదైందని సీఎం చంద్రబాబు తెలిపారు. అన్నమయ్య జిల్లాలో అతి తక్కువగా 76 శాతం, ప్రకాశం జిల్లాలో 70 శాతం మేర లోటు వర్షపాతం నమోదైందన్నారు. దేశంలో లోటు వర్షపాతం 14 శాతంగా ఉంటే రాష్ట్రవ్యాప్తంగా సగటున 52 శాతం లోటు వర్షపాతం నమోదైందని, ఈ పరిస్థితుల్లో అన్ని శాఖలూ ఎల్‌నినోను సమర్థంగా ఎదుర్కోవడంపై దృష్టి సారించాలని కోరారు. తాగునీటికి ప్రథమ ప్రాధాన్యమిచ్చి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో అజెండా అంశాలపై చర్చ తర్వాత పలు అంశాలపై సీఎం మంత్రులతో మాట్లాడారు. ఎల్‌నినోపై సుదీర్ఘ చర్చ జరిగింది. తాగునీటికి ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులు తలెత్తకూడదని, భూగర్భ జలాల పరిస్థితిని అంచనా వేస్తూ అవసరమైన చోట్ల బోర్లు వేసైనా తాగునీటికి ఇబ్బందులు రాకుండా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆ తర్వాతి ప్రాధాన్యం పశువులు, పశుగ్రాసానికి ఇవ్వాలని కోరారు. ఇప్పటికే వేసిన పంటలకు నీటి కొరత లేకుండా చూడాలని, ఎల్‌నినో కారణంగా ఒక్క ఎకరా కూడా ఎండడానికి వీల్లేదని స్పష్టం చేశారు. అదే సమయంలో వ్యవసాయ అనుబంధ రంగాల్లో జీఎస్‌డీపీ తగ్గకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్‌నినో పరిస్థితులను ఎప్పటికప్పుడు కేంద్రం దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. తాను ఈ రోజే కేంద్రానికి లేఖ రాస్తానని చెప్పారు. వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు వ్యవసాయ మార్కెట్ కమిటీలను, సాగునీటి వినియోగ తదారుల సంఘాలను భాగస్వాములను చేయాలని సూచించారు.

**గొడ్డలి పార్టీ ప్రచారంపై జాగ్రత్త**

ఓపక్క రాష్ట్రంలో పరిస్థితులు తీవ్ర వర్షాభావంతో కరువు ఛాయలను తలపిస్తుంటే.. గొడ్డలి పార్టీ మాత్రం దీనిని కూడా రాజకీయం చేస్తోందని సీఎం ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రాజెక్టుల్లో నీళ్లున్నా పంటలకు ఇవ్వడం లేదని తప్పుడు ప్రచారం చేస్తోందని.. దీనిని గట్టిగా తిప్పికొట్టాలని మంత్రులను ఆదేశించారు. 'తప్పుడు ప్రచారాలతో ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు గొడ్డలి పార్టీ ప్రయత్నిస్తోంది. మనం సమర్థంగా ప్రజలకు, రైతులకు చెప్పి వారిని చైతన్యవంతులను చేయాలి. అవసరమైతే వారితో గ్రామస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేయాలి' అని కోరారు. వెలిగొండ ప్రారంభోత్సవం, పోలవరం ఎడమ కాలువకు నీటి విడుదలను గొడ్డలి పార్టీ తన ఘనతగా తప్పుడు ప్రచారం చేసుకుంటోందన్నారు. కూటమి ప్రభుత్వం చేసే ప్రతి మంచినీ ప్రజలకు వివరించాలని కోరారు. మంత్రులు మరింతగా క్షేత్ర స్థాయి పర్యటనలు చేయాలన్నారు. తమిళనాడులో విజయ్ పాలనపై ప్రజలు ఏమనుకుంటున్నారనేది గమనించాలని సూచించారు.

**నిత్యావసరాల ధరలపై దృష్టి పెట్టండి**

ఎల్‌నినో సాకుతో నిత్యావసర ధరలు పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతాయని, నిత్యం పర్యవేక్షిస్తూ ధరలను కట్టడి చేయాలని సీఎం మంత్రులను కోరారు. మంత్రులు నాదెండ్ల మనోహర్, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్ ఈ బాధ్యత చేపట్టాలని సూచించారు. జిల్లాల్లో జటిలమైన సమస్యల పరిష్కారంపై ఇన్‌చార్జి మంత్రులు దృష్టిపెట్టాలని చెప్పారు. తేలని సమస్యలను ఇన్‌చార్జి మంత్రి.. సంబంధిత శాఖ మంత్రి వద్దకు తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో ప్రజల అధీనంలో ఉన్న సుమారు 6వేల ఎకరాలకు పట్టాలు లేవని, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి వారు పోరాడుతూనే ఉన్నారని.. దీనికి 2 నెలల్లో పరిష్కారం చూపాలని ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఇలాంటి సమస్యలను గుర్తించి పరిష్కరించాలన్నారు.

## పదవి ఉన్నా.. లేకున్నా ప్రజలతోనే

### మాజీ మంత్రి చిన్నారెడ్డి



వనపర్తి జిల్లా: పదవి ఉన్నా.. లేకున్నా తన గౌరవం తనకు ఉంటుందని మాజీ మంత్రి జి.చిన్నారెడ్డి అన్నారు. తనను నమ్ముకున్న కార్యకర్తలను ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోనని స్పష్టం చేశారు. పదవిలో ఉన్నా, లేకున్నా వారి కోసం ఏ పని చేయడానికైనా సిద్ధంగా ఉంటానని తేల్చి చెప్పారు. గురువారం గోపాల్‌పేట మండలంలోని తన స్వగ్రామం జయన్న తిరుమలాపూర్‌లో వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా తనను తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడి పదవి నుంచి తొలగించడంపై చిన్నారెడ్డి స్పందించారు. క్యాబినెట్ హోదా ఉన్న సమయంలోనే తనకు ప్రభుత్వం కల్పించిన కారు, డ్రైవర్, సెక్యూరిటీ తదితర సౌకర్యాలను తిరిగి పంపించానని చిన్నారెడ్డి తెలిపారు. తనకు ఇచ్చిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్ష పదవికి సంబంధించిన ఉత్తర్వుల్లోనే 'ఇంటిగ్రేటెడ్ ఆర్డర్'గా పేర్కొన్నారని, అయితే ఎన్ని సంవత్సరాల పాటు పదవిలో కొనసాగాలనే విషయాన్ని అందులో ప్రస్తావించలేదన్నారు. తన కుమారుడికి ఏదైనా పదవి ఇప్పించాలని ముఖ్యమంత్రి వద్ద తాను ఎప్పుడూ అడగలేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీలో వి. హనుమంతరావు తర్వాత తానే సీనియర్ నాయకుడినని పేర్కొన్నారు. ప్రస్తుతం తలెత్తిన సమస్యకు ప్రధాన కారణం కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవేనని చిన్నారెడ్డి ఆరోపించారు. తన రాజకీయ ప్రస్థానం, పార్టీ కోసం చేసిన సేవలను గుర్తు చేస్తూ.. తెలంగాణ ఉద్యమ సమయంలో 42 మంది ఎమ్మెల్యేలతో వనపర్తిలో భారీ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఆ సమయంలో సంతకాలు సేకరించి ఉద్యమానికి తాను ఊపిరి పోసినట్లు గుర్తు చేసుకున్నారు. పదవులు వస్తుంటాయి.. పోతుంటాయని, అయితే ప్రజలు, కార్యకర్తలతో తన అనుబంధం మాత్రం శాశ్వతమని చిన్నారెడ్డి పేర్కొన్నారు. పదవి లేకపోయినా ప్రజల మధ్యనే ఉంటానని, తనను నమ్ముకున్న వారి కోసం ఎప్పటికీ పనిచేస్తానని స్పష్టం చేశారు.

## రేప్ కేసుల సెటిల్‌మెంట్‌కు రూ.5 కోట్లు!

### పంజాబ్ సీఎం మాన్ దంపతులపై బీజేపీ తీవ్ర ఆరోపణలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3: మీడియా టుడే**

పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఆయన సతీమణి గుర్‌ప్రీత్ కౌర్‌పై బీజేపీ సంచలన ఆరోపణలు చేసింది. సీఎం దంపతులు రేప్ కేసుల్ని సెటిల్ చేసేందుకు మధ్యవర్తుల ద్వారా ఒక రాకెట్ నడుపుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. అందుకోసం రూ.5 కోట్లు తీసుకున్నారని ఆరోపించింది. ఈ మేరకు బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ గురువారం సంచలన ఆరోపణలు చేశారు. అందుకు ఆధారాలు అంటూ కొన్ని ఆడియో క్లిప్‌లను విడుదల చేశారు. కొన్నిరోజుల క్రితం ఇన్‌స్టాగ్రామ్ ఇన్‌ఫ్లూయెన్సర్ గుర్విందర్‌సింగ్ చాహల్ జైలు నుంచి విడుదలవడంతో ఈ వివాదం మొదలైంది. ఒక మహిళను కిడ్నాప్ చేసి, అత్యాచారానికి పాల్పడినట్లు అతనిపై ఆరోపణలు ఉన్నా యి. చాహల్‌కు అనుకూలంగా వ్యవహరించేందుకు గుర్‌ప్రీత్ కౌర్ రూ.5కోట్లు డిమాండ్ చేశారని మాజీ న్యాయమూర్తి రంజిత్‌సింగ్ ఆరోపణలు చేశారు. ఈక్రమంలోనే బీజేపీ నేత ప్రదీప్ ఆడియో క్లిప్స్ విడుదల చేశారు. కాగా, బీజేపీ ఆరోపణలను ఆప్ ఖండించింది.

## మోదీకి 'ఇండియా గేట్' చాక్లెట్ ఇవ్వాలనుకున్నా..

### ద్వైపాక్షిక సమావేశంలో బెల్జియం ప్రధాని

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3: మీడియా టుడే**



ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఓ ప్రత్యేకమైన కానుక ఇవ్వాలని భావించినట్లు బెల్జియం ప్రధాని బార్ట్ డి వెవర్ తెలిపారు. అత్యుత్తమ బెల్జియం చాక్లెట్లతో తయారుచేసిన 'ఇండియా గేట్' ప్రతిరూపాన్ని బహుమతిగా ఇవ్వాలనుకున్నట్లు చెప్పారు. అయితే ప్రయాణంలోనే ఆ చాక్లెట్ దెబ్బతిని భారత్‌కు చేరుకునేలోపే పాడైపోయిందని వెల్లడించారు. న్యూఢిల్లీలో జరిగిన ద్వైపాక్షిక సమావేశంలో ఈ ఆసక్తికర విషయాన్ని బార్ట్ స్వయంగా తెలిపారు. "నిజమైన ఇండియా గేట్ శతాబ్దాలుగా చెక్కుచెదరకుండా నిలబడింది. కానీ చాక్లెట్‌తో చేసిన ఇండియా గేట్ మాత్రం భారత్‌కు చేరుకునేలోపే కరిగిపోయింది. దౌత్యపరమైన సంబంధాలకు చాక్లెట్లు బాగుంటాయి. కానీ దౌత్య ప్రయాణాలకు కాదని అర్థమైంది"అని ఆయన సరదాగా వ్యాఖ్యానించారు. దీంతో మోదీతో సహా సమావేశంలో ఉన్నవారంతా నవ్వులు చిందించారు. అయితే మరో 'ఇండియా గేట్' చాక్లెట్ బెల్జియంలో సురక్షితంగా ఉందని, త్వరలోనే దానిని మోదీకి అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఇరుదేశాల ప్రధానులు రక్షణ, వాణిజ్యం, పెట్టుబడులు, ఆవిష్కరణలు, సెమీకండక్టర్లు, ఫిన్‌టెక్, క్లీన్ ఎనర్జీ, ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై విస్తృతంగా చర్చించారు.

## సెక్రటేరియట్ ముట్టడి ఉద్రిక్తం!

- ప్రధాన ద్వారం వద్ద బీజేపీ నేతల ఆందోళన
- రాంచందర్‌రావు, డీకే అరుణ సహా పలువురు నేతల అరెస్టు
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేసేదాకా ఆందోళన: రాంచందర్‌రావు
- ప్రధాన ద్వారం వద్ద పార్టీ నేతల ఆందోళన
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, డీకే అరుణ సహా పలువురు నేతల అరెస్టు



**హైదరాబాద్, సెప్టెంబరు 3 మీడియా టుడే**

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నేతలు గురువారం నిర్వహించిన సచివాలయం ముట్టడి ఉద్రిక్తతకు దారితీసింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు, ఎంపీ డీకే అరుణ, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తదితర నేతలు, కార్యకర్తలు సచివాలయం సౌత్ ఈస్ట్ గేటు వద్ద మెరుపు ధర్నాకు దిగారు. పోలీసులు వారిని అడ్డుకోగా, కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా 8 లక్షల మందికి పైగా విద్యార్థుల నుంచి సేకరించిన సంతకాలతో కూడిన వినతిపత్రాలను ప్రభుత్వానికి సమర్పించేందుకు రాంచందర్‌రావు నేతృత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సచివాలయానికి ఆకస్మిక పాదయాత్ర చేపట్టారు. విద్యార్థుల ఆవేదనను నేరుగా ప్రభుత్వానికి వినిపించాలనే సంకల్పంతో ఆయన, పార్టీ కార్యకర్తలతో కలిసి సచివాలయానికి తరలివెళ్లారు. సచివాలయం ప్రధాన ద్వారం వద్దకు చేరుకోగానే పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో రాంచందర్‌రావుతో పాటు పార్టీ నాయకులు అక్కడే బైఠాయించి నిరసన చేపట్టారు. రాంచందర్‌రావుతో పాటు బీజేపీ శ్రేణులను పోలీసుల అదుపులోకి తీసుకుని చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తన అక్రమ అరెస్టుపై రాంచందర్‌రావు తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో విద్యార్థి వ్యతిరేక ప్రభుత్వం కొనసాగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 15వేల కోట్ల పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయకపోవడం వల్ల దాదాపు 40 లక్షల మంది విద్యార్థులు ఉన్నత చదువులకు, ఉద్యోగ అవకాశాలకు దూరమయ్యారని, వారి జీవితాలు సర్వనాశనమయ్యాయని మండిపడ్డారు. బకాయిలపై 8 లక్షల మంది విద్యార్థుల సంతకాలతో కూడిన వినతిపత్రాలను సేకరించినా సర్కారుకు కాస్తయినా చలించలేదని, ఇది కాంగ్రెస్ పార్టీ అహంకారానికి, విద్యార్థి వ్యతిరేక మనస్తత్వానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. బకాయిల కోసం వెనకడుగు వేసేది లేదని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు. బీజేపీ సెక్రటేరియట్ ముట్టడిలో పాల్గొన్న ఎంపీ డీకే అరుణను పోలీసులు అదుపులోకి తీసుకుని గాంధీనగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్ఠించండి

## - పర్యావరణాన్ని కాపాడండి"-హెచ్ఎండిఏ చీఫ్ ఇంజనీర్ పరంజ్యోతి



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 03:** హెచ్ఎండిఏ చీఫ్ ఇంజనీర్ పరంజ్యోతి గారు ఈరోజు హెచ్ఎండిఏ ప్రధాన కార్యాలయంలో హైదరాబాద్ జిందాబాద్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిఈ పరంజ్యోతి మాట్లాడుతూ... రాబోయే వినాయక చవితికి మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్ఠించాలని, పర్యావరణ పర్యావరణాన్ని కాపాడాలని నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలలో విస్తృతంగా అవగాహన కల్పించాలని, హెచ్ఎండిఏ ప్రతి సంవత్సరం ఉచితంగా మట్టి గణపతులను పంపిణీ చేస్తున్నదని అన్నారు .హైదరాబాద్ జిందాబాద్, హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం (ఎజఖీ) ప్రధాన కార్యదర్శి కె.వీరయ్య మాట్లాడుతూ... ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను ప్రతిష్ఠించడం వలన నగరంలో హుస్సేన్ సాగర్ మరియు చెరువులు కుంటలు కాలుష్యానికి గురవుతున్నాయని, పర్యావరణానికి హానికరం కాని మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్ఠించాలని పిలుపు నిచ్చారు. నగరంలో వైభవంగా నిర్వహించుకొనే "వినాయక చవితి" పండుగ సందర్భంగా అందరూ ఇండ్లలోనూ, అపార్ట్‌మెంట్స్, కాలనీ, బస్తీలలో సామూహికంగాను మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించాలని అన్నారు. నగరంలో ఇప్పటికే పెరిగిపోతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి, మరింతగా పెరగకుండా ఉండటానికి అందరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. గౌరవ హైకోర్టు " పర్యావరణానికి హాని చెయ్యని మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠించాలని, విగ్రహాల ఎత్తు ఐదు అడుగులు మించకుండా చూడాలని" సూచించిందని అన్నారు. భక్తుల విశ్వాసాలను, సమాజ భవిష్యత్తు, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో పెట్టుకొని గౌరవ హైకోర్టు ఇచ్చిన సూచనలను అందరం పాటిద్దాం అని అన్నారు.వినాయక విగ్రహాలలో అత్యధికం ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో అనేక రకాల రసాయనిక రంగులతో తయారవుతున్నాయని, ఈ విగ్రహాలను హుస్సేన్ సాగర్‌లోను, నగరంలోని వివిధ చెరువులలో నిమజ్జనం చెయ్యటం జరుగుచున్నదని చెప్పారు. పర్యావరణ వేత్తల లెక్కల ప్రకారం నిమజ్జనం సమయంలో ఒక్క రోజులోనే హుస్సేన్ సాగర్‌లో 8,000 నుండి 9,000 టన్నుల ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ప్లాస్టిక్ , పాదరసం, సీసం, నిహాల్, టర్పెంటైన్, రెడ్ ఆక్సైడ్, సిలికాన్ వంటి అనేక విష రసాయనాలు ఉంటున్నాయని కె. వీరయ్య అన్నారు. ఈ విష రసాయనాలు హుస్సేన్‌సాగర్ మరియు చెరువులలో కలవటం వలన కాలుష్య సాగరాలుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు."మానవ సేవే మాధవ సేవ", మానవ సమాజ మనుగడకే ముప్పుగా పరిణమిస్తున్న కాలుష్యాన్ని నియంత్రించాల్సిన అవసరముందని అన్నారు. నగరంలోని కొన్ని చెరువుల చుట్టు ప్రక్కల కాలనీలలోని డ్రైనేజి పైప్ లైన్లు ఆయా చెరువులలో కలిపేస్తున్నారని, ఫలితంగా చెరువులన్నీ కాలుష్య భరితమై దుర్గంధంతో దోమల కేంద్రాలుగా తయారయ్యాయని అన్నారు. వీటికి తోడు ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయరైన విగ్రహాల నిమజ్జనం ఫలితంగా కాలుష్యం మరింత పెరిగి పరిసర కాలనీల ప్రజల ఆరోగ్యాలపై ప్రభావం చూపిస్తున్నాయని చెప్పారు. వీటి కారణంగా క్యాన్సర్, చర్మవ్యాధులకు గురికావలసి వస్తున్నదని అన్నారు.గత 10 సంవత్సరాల నుండి "హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం"( హైదరాబాద్ జిందాబాద్) ఆధ్వర్యంలో హెచఎండిఏ సహకారంతో గ్రేటర్‌లోని 45 కాలనీలలో, అపార్ట్‌మెంట్‌లలో మట్టి గణపతుల ఉచిత పంపిణి చేస్తున్నామని ,పర్యావరణహితమైన మట్టి విగ్రహాలను భక్తితో అందరం పూజిద్దాం అని అన్నారు.ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం రామంతాపూర్ లో "శ్రీనిధి మహిళా ఫౌండేషన్" ఫౌండర్ చైర్మన్ బాపట్ల పుష్పలత మరియు ఫౌండేషన్ సభ్యులు, "ప్రజాసంకల్పం" ఫౌండర్ బాపట్ల కృష్ణమోహన్ గత 10 సంవత్సరాలనుండి హైదరాబాద్ సిటిజెన్స్ ఫోరం (హైదరాబాద్ జిందాబాద్) ఆధ్వర్యంలో హెచఎండిఏ సహకారంతో పర్యావరణాన్ని పరిరక్షించేందుకు మట్టి గణపతుల ఉచిత పంపిణి చేస్తున్నారు.పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో హెచ్ఎండిఏ సూపరిండెంట్ ఇంజనీర్ అప్పారావు గారు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ గారు, హైదరాబాద్ జిందాబాద్ నాయకులు ఎం.శ్రీనివాసరావు, మోహన్ నాయుడు, పి.శ్రీనివాసరావు, గోపాల్, మల్లం రమేష్, బాపట్ల కృష్ణమోహన్, తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటూ

# యూట్యూబర్ ఇమ్రాన్ ఖాన్ అవగాహన

### గ్యాంగ్స్ ఆఫ్ సికింద్రాబాద్ మూవీ ప్రమోషన్ లో భాగంగా పాదయాత్ర

**కోదాడ, సెప్టెంబర్ 03 (మీడియా టుడే)–:** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో పరేషాన్ బోయ్స్ యూట్యూబర్ ఇమ్రాన్ ఖాన్ సందడి చేశారు. గ్యాంగ్స్ ఆఫ్ సికింద్రాబాద్ పేరుతో నూతన చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు.మూవీ ప్రమోషన్‌లో భాగంగా హైదరాబాద్ రామోజీ ఫిలిం సిటీ నుంచి విశాఖపట్నం వరకు పాదయాత్ర చేపట్టినట్లు వెల్లడించారు. పాదయాత్రలో భాగంగా ప్రతి గ్రామంలో మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై యువతకు అవగాహన కల్పిస్తూ ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు.ఈ క్రమంలో కోదాడకు చేరుకున్న ఇమ్రాన్ ఖాన్... మత్తు పదార్థాల బారిన పడి ఎంతోమంది యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల కారణంగా యువత మాత్రమే కాకుండా కుటుంబాలు కూడా తీవ్రంగా నష్టపోతున్నాయని అన్నారు.కోదాడ పట్టణానికి చేరుకున్న పరేషాన్ బోయ్స్ యూట్యూబర్ ఇమ్రాన్ ఖాన్‌కు స్థానికులు స్వాగతం పలికారు.గ్యాంగ్స్ ఆఫ్ సికింద్రాబాద్ నూతన చిత్ర నిర్మాణం చేపట్టినట్లు తెలిపిన ఆయన... సినిమా ప్రమోషన్‌తో పాటు సామాజిక అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పాదయాత్ర చేస్తున్నట్లు వెల్లడించారు .హైదరాబాద్ రామోజీ ఫిలిం సిటీ నుంచి విశాఖపట్నం వరకు కొనసాగుతున్న ఈ పాదయాత్రలో... మార్గమధ్యంలోని గ్రామాల్లో మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలను వివరిస్తూ యువతకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్న యువత సంఖ్య పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. మత్తు పదార్థాల కారణంగా కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు."మనకు ఎప్పుడూ మంచి జరగాలని కోరుకునేది తల్లి మాత్రమే. ప్రతి ఒక్కరూ తల్లిదండ్రుల మాట విని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి. మంచిగా చదువుకొని విద్యావంతులుగా ఎదగాలి."యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని... తల్లిదండ్రుల మాట విని విద్యపై దృష్టి సారించాలని ఇమ్రాన్ ఖాన్ పిలుపునిచ్చారు.సినిమా ప్రమోషన్‌తో పాటు సామాజిక బాధ్యతగా మత్తు పదార్థాలపై అవగాహన కల్పిస్తూ చేపట్టిన తన పాదయాత్రకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## 'గొల్లల గుడి'ని జాతీయ ప్రాధాన్య కట్టడంగా కేంద్ర ప్రభుత్వ గుర్తింపు



బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 03: తెలంగాణలోని ములుగు జిల్లా, పాలంపేటలో గల 'గొల్లల గుడి'ని జాతీయ ప్రాధాన్య కట్టడంగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం అధికారిక ప్రకటన జారీచేసింది. ఈ మేరకు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ పరిధిలోని భారత పురావస్తు అధ్యయన విభాగం (ఏఎస్ఐ) జారీ చేసిన 31.08.2026 నాటి ప్రకటన నెం.ఎస్.ఒ.4802(ఇ) 'గెజిట్ ఆఫ్ ఇండియా'(ప్రత్యేక సంచిక) పార్ట్– ××లోని సెక్షన్ 3 ఉప సెక్షన్ (ఊఊ) కింద ప్రచురితమైంది. "ప్రాచీన కట్టడాలు–పురావస్తు ప్రదేశాలు–అవశేషాల చట్టం– 1958" (1958నాటి 24వ చట్టం)లోని సెక్షన్ 4, ఉప–సెక్షన్ (3) కింద సంక్రమించిన అధికారాల మేరకు 'ఏఎస్ఐ' ఈ ప్రకటన జారీ చేసింది. ములుగు జిల్లా పాలంపేట గ్రామంలోని యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం 'కాకతీయ రుద్రేశ్వర' (రామప్ప) ఆలయానికి నైరుతి దిశలో ఈ 'గొల్లల గుడి' ఉంటుంది. ఇది తూర్పు ముఖంగా గల మండపం, దాని చుట్టూ మూడు గర్భాలయాలతో కూడిన 'త్రికూటాలయం'గా కనిపిస్తుంది. గుడి ప్రహరీ శిల్పాలంకృతమై, పైకప్పు అంచు నిర్మాణం, ద్వారబంధాల వద్ద చెక్కిన హంసల వరుసతో, 'సునిశిత రంధ్రాల వల' పనితనంతో ఈ ఆలయం ఎంతో విశిష్టమైనదిగా అలరారుతోంది.ళఈ ప్రధాన గుడికి ముందు వైపున రెండు ప్రత్యేక ఉప ఆలయాలు ఎంతో అందంగా చెక్కిన ద్వారపాలకుల విగ్రహాలతో అలంకృతమై ఉంటాయి. వీటికి ముందు గల అంతరాలయాల అంచులు కూడా చక్కని తెరలతో శోభాయమానంగా కనిపిస్తాయి. ప్రధాన ఆలయ నిర్మాణం ముందు భాగాన మండపం గుండా మధ్యలో గల ప్రధాన మందిరానికి మార్గం ఉంటుంది. దీనికి ఉత్తర, దక్షిణ, పశ్చిమ దిశలలో అంతరాలయాలతో మూడు గర్భాలయాలు కూడా ఉంటాయి. ఆలయ కుడ్యాలపై కనిపించే వివిధ గూళ్లలో విష్ణుమూర్తి, లక్ష్మి, గణేశుడు, మహిషాసురమర్దిని విగ్రహాలు దర్శనమిస్తాయి. జంతువుల ఆకారాలు, పుష్పాలంకరణతో కూడిన ఎత్తయిన వేదికపై ఈ ఆలయం నిర్మితమైంది.

## మల్కరంలో విద్యుత్ సిబ్బంది భద్రతను టీజీఎస్

# పీడీసీఎల్ సీఎండీ శ్రీ జితేష్ వి. పాటిల్ స్వయంగా తనిఖీ చేశారు

### అధికారులు అంటే కేవలం ఆదేశాలు ఇవ్వడం మాత్రమే కాదు, ఆచరించి చూపించిన సీఎండీ

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 03:** అధికారులు అంటే కేవలం ఆదేశాలు ఇవ్వడం మాత్రమే కాదు, ఆచరించి చూపించడం అని ఈ స్ఫూర్తిని ప్రదర్శిస్తూ, టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ మరియు ఐఏఎస్ అధికారి జితేష్ వి. పాటిల్, "బస్తీ బటా" కార్యక్రమంలో భాగంగా, క్షేత్రస్థాయి విద్యుత్ సిబ్బంది అనుసరిస్తున్న భద్రతా పద్ధతులను తనిఖీ చేయడానికి చేవెళ్ల సెక్షన్ పరిధిలోని మల్కరం గ్రామంలోని ఒక విద్యుత్ స్తంభాన్ని స్వయంగా ఎక్కారు.తనిఖీని కేవలం కార్యాలయ సమీక్షకు పరిమితం చేయకుండా, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సవాళ్లను అర్థం చేసుకోవడానికి మరియు విద్యుత్ లైన్లు, స్తంభాలపై పనిచేసేటప్పుడు అనుసరిస్తున్న భద్రతా విధానాలను వ్యక్తిగతంగా అంచనా వేయడానికి జితేష్ వి. పాటిల్ స్వయంగా క్షేత్రస్థాయిలోకి అడుగుపెట్టారు.ప్రతి క్షేత్రస్థాయి కార్యకలాపంలో భద్రతకే అత్యధిక ప్రాధాన్యత ఉండాలని నొక్కి చెబుతూ, ఆయన వ్యక్తిగత రక్షణ పరికరాలు (పీపీఈ), భద్రతా పరికరాలు, పని పద్ధతులు మరియు ముందుజాగ్రత్త చర్యల వినియోగాన్ని తనిఖీ చేశారు.ఉద్యోగుల భద్రత విషయంలో ఎటువంటి రాజీకి తావులేదని సీఎండీ గట్టిగా స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి సిబ్బంది అందరూ నిర్దేశించిన భద్రతా నియమాలను ఖచ్చితంగా పాటించాలని, మినహాయింపు లేకుండా పీపీఈ (గ్రాజు)ని ఉపయోగించాలని ఆయన ఆదేశించారు. ఆయన స్వయంగా రంగంలోకి దిగిన తీరు సిబ్బందికి ఒక బలమైన సందేశాన్ని పంపింది. ఉన్నతాధికారులు తమ ఉద్యోగులకు అండగా నిలుస్తారని, వారి సవాళ్లను అర్థం చేసుకుంటారని మరియు వారి ప్రాణాలకు, భద్రతకు అన్నింటికన్నాఅధికప్రాధాన్యత ఇస్తారని అన్నారు. క్షేత్రస్థాయి తనిఖీలో వ్యక్తిగతంగా పాల్గొనడం ద్వారా, శ్రీ జితేష్ వి. పాటిల్ లాంటి అధికారులు క్షేత్రస్థాయిలో ఉండటం, ఆదర్శంగా నిలవడం మరియు ప్రజలకే మొదటి ప్రాధాన్యత ఇవ్వడం అని నిరూపించారు.






## తానూర్ వాసవి స్కూల్‌లో వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



నిర్మల్ జిల్లా తానూర్ మండల కేంద్రంలోని వాసవి స్కూల్‌లో గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అత్యంత వేడుకగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్, డైరెక్టర్లు నర్సయ్య, దిగంబర్ ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని వైభవంగా ప్రారంభించారు. చిన్నారులు రాధాకృష్ణులు, గోపికల వేషధారణలతో అందరినీ విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు యోగిరాజ్, పుష్పశ్రీ, మమత, దివ్య, అఖిల, నీరజ, నవనీత, నక్షత్ర, కృష్ణవేణి, ప్రియాంక మరియు వైష్ణవి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## పరుగు పందెంలో జాతీయ స్థాయి పోటీకి ఎంపికైన తోటకూరి శివాని

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, సెప్టెంబర్ 04:రామన్నపేట, ప్రతినిధి**



రామన్నపేట ఆగస్ట్ 26,27 తేదీల్లో హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన 12వ తెలంగాణ స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి.ఎ. ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని తోటకూరి శివాని వెయ్యి మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించి జాతీయస్థాయి పోటీకి ఎంపికైనందుకు కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య రాహత్ ఖానం, వ్యాయామ విభాగం అధిపతి డాక్టర్ ఎం.రవీందర్ రావుతో పాటు అధ్యాపకులు అభినందించారు.ఈనెల 16 నుండి 18 వరకు పాండిచ్చేరిలోని ఇందిరా గాంధీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఉప్పలంనందు నిర్వహించే 37వ సౌత్ జోన్ జాతీయ స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో శివాని తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొననున్నదని వారు తెలిపారు.

## ఘనంగా శోభనాపురం పాఠశాలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 04: రామన్నపేట,ప్రతినిధి**



శోభనాద్రిపురం స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అబ్బాయిలు శ్రీ కృష్ణుడి వేషధారణలో, అమ్మాయిలు గోపికల వేషధారణలో చూపరులను అలరించారు.గ్రామస్థులు, గృహిణులు మరియు తల్లిదండ్రులు గోపికలతో కలిసి దాండియా నృత్యం లో పాల్గొని పాఠశాల విద్యార్థులతో సరదాగా గడిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలు మన పిల్లలకు నేర్పించినప్పుడే అవి మనుగడలో ఉంటాయి.మన దేశ సంస్కృతి చాలా సంపన్నమైనది.దానిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉంది అని తెలిపారు.ఈ కార్యక్రమం లో సీనియర్ ఉపాధ్యాయురాలు శ్రీమతి పెరుమాండ్ల కళావతి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## త్రిపురారం నుంచి మిర్యాలగూడకు బీఆర్ఎస్ శ్రేణుల ర్యాలీ



**త్రిపురారం: సెప్టెంబర్ 3 మీడియా టుడే( నల్లగొండ జిల్లా బ్యూరో )** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనకు నిరసనగా మిర్యాలగూడలో నిర్వహించిన 'సమరభేరి' కార్యక్రమానికి త్రిపురారం మండల కేంద్రం నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరారు. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నా కార్యక్రమంలో పాల్గొనేందుకు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కామర్ల జానయ్య, వార్డు సభ్యులు చింతకాయల యాదయ్య, శివ, మైనార్టీ నాయకులు ఎస్కే సయ్యద్, దానేలు, విజయ్ ప్రసాద్, వంగాల విజయ్, నరసింహ గౌడ్, కోదాటి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి

**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 03**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూర్ గ్రామంలోని కొప్పుల భారతమ్మ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి 5,000/– రూపాయలు, అరూర్ గ్రామ ఉపసర్పంచ్ మండలం ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గొడ్డేటి సత్యం 5,000/– రూపాయలు, అరూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర నరసింహా 5,000/– రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ధర్మకర్త దామెర అంజయ్య శివాజీ యూత్ అధ్యక్షులు బత్తిని కరుణ గౌడ్ కాంగ్రెస్ నాయకులు బండారు మహిపాల్ రెడ్డి చిలకమర్రి ఉపేందర్ ఎలిమినేటీ పెంటయ్య కొప్పుల దాసు ఎర్ర గుట్ట ఎర్ర శ్రీనివాస్ నూతన లక్ష్మణ్ నల్ల రాములు బత్తిని కిష్టయ్య యూత్ అధ్యక్షులు ఎర్ర సాయి ఉపాధ్యక్షులు పాక మహేష్ సోషల్ మీడియా కన్వీనర్ బుర్ర శ్రీకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పోస్టర్ ఆవిష్కరణ



**మీడియా టుడే, సెప్టెంబరు03/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ఆర్ ఆర్:**
8,9 సెప్టెంబర్ 2026న మంచిర్యాలలో జరుగు (ఏఐకేఎంఎస్ )తెలంగాణ రాష్ట్ర తొమ్మిదవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆలేరు మండలం టంగుటూరు గ్రామములో పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇక్కిరి సహదేవ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ, ప్రజల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం, పోరాటాలు నిర్వహిస్తుంది. భూమి, కూలీ భూస్వాములు, పెత్తందారులు ఆగడాలు దౌర్జన్యాలను ఎదిరించి గోదావరిలోయ పరివాహక ప్రాంతంలో సంఘం నాయకత్వాన ఆదివాసులు, ఫారెస్ట్ బంజరు భూముల సమస్యలు పరిష్కారం కోసం దోపిడి లేని సమా సమాజాన్ని నిర్మాణం చేయడం కోసం అఖిలభారత రైతుకూలీ సంఘం పోరాడుతుంది. ప్రజలందరూ ప్రజాపోరాటంలో కలిసి రావలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు మారుజోడు సిద్దేశ్వర్, వడ్డేపల్లి బాలరాజు, నల్ల నరసింహ, ఇక్కిరి నరసింహులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## యాంటీ క్రైమ్ ఫౌండేషన్ ఆల్ ఇండియా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా కానుగంటి శ్రీశైలంకు నియామక పత్రం అందచేత

**మీడియా టుడే, సెప్టెంబరు03/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**




యాంటీ క్రైమ్ ఫౌండేషన్ ఆల్ ఇండియా జాతీయ స్థాయి నియామక ప్రకటన గురువారం రోజు యాంటీ క్రైమ్ ఫౌండేషన్ ఆల్ ఇండియా ఆధ్వర్యంలో జాతీయ ఫౌండర్ నాగమణి మరియు జాతీయ చీఫ్ ప్రెసిడెంట్ అరుణాచల అయ్యప్ప ఆధ్వర్యంలో కానుగంటి శ్రీశైలంకి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు అధికారికంగా అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీశైలంకి హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేస్తూ, యాదాద్రి భువనగిరి జిల్లాలో సంస్థ యొక్క సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తున్నాము. సేవ, న్యాయం,మానవ హక్కులు, నేర నిర్మూలనలపై అవగాహన కలిపిస్తున్నందుకుగాను పలితం దక్కిందని ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన కానుగంటి శ్రీశైలం. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా యాంటీ క్రైమ్ ఫౌండేషన్ ఆల్ ఇండియా జాతీయ ఫౌండర్ నాగమణి,యాంటీ క్రైమ్ ఫౌండేషన్ ఆల్ ఇండియా జాతీయ చీఫ్ ప్రెసిడెంట్ అరుణాచల అయ్యప్ప,తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ ప్రశాంతంగా జరపాలి

### ఆలేరు ఎస్హెచ్ఓ ఉదయ్ కిరణ్

**మీడియా టుడే, సెప్టెంబరు03/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని పోచమ్మ తల్లి బోనాల పండుగ ప్రశాంతంగా నిర్వహించాలని ఆలేరు ఎస్ హెచ్ ఓ ఉదయ్ కిరణ్ మీడియాతో మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండ కొత్తపెల్లి సంఘటనను పునరాయుధం చేసుకుని, అడ్డగూడూరు పునరాయితం చేసుకొని, ఆలేరు మండల పరిసర గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. బోనాల పండుగ ప్రజలు గ్రామాలలో ప్రశాంతంగా జరుపుకోవాలని పోచమ్మ గుడి దేవాలయం చుట్టూ డ్రైవర్లు ట్రాక్టర్లను తిప్పవద్దని జనసంచారం అంటే, మహిళలు బోనం ఎత్తుకొని వెళుంటారు,ప్రజలు తిరిగే చోట మద్యం సేవించి వాహనాల నడపొద్దు,ట్రాక్టర్లు గ్రామాలలో తిరుగవద్దు, యువకులు, బైక్ ర్యాబింగ్ అతివేగం నడపవద్దు, ప్రశాంతంగా పోచమ్మ తల్లికి బోనాలను సమర్పించాలని ఏలాంటి ఆవచనీయ సంఘటన జరగకుండా బోనాల పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## కొండపోచమ్మ సాగర్ జలాల కోసం బొమ్మలరామారం రైతుల పాదయాత్ర




**మీడియా టుడే, సెప్టెంబరు03/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**
యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలానికి కొండపోచమ్మ సాగర్ ద్వారా కాళేశ్వరం జలాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం రోజు భారీ పాదయాత్ర నిర్వహించారు. గత మూడు సంవత్సరాలుగా బొమ్మలరామారం మండలానికి కాళేశ్వరం జలాలు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఖాజీపేట గ్రామంలోని శామీర్‌పేట వాగు బ్రిడ్జి వద్ద నుంచి తిమ్మాపూర్ గ్రామంలోని గూడెం చెరువు వరకు సుమారు 500 మంది రైతులతో ఈ పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రలో మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి పాల్గొని రైతులకు సంఘీభావం తెలిపారు. బొమ్మలరామారం మండల రైతులకు సాగునీరు అందే వరకు బీఆర్ఎస్ పార్టీ తరపున పోరాటం కొనసాగిస్తామని ఆమె అన్నారు.

# గీతంలో వైభవంగా ఓనం వేడుకలు

### రంగులు, సంస్కృతి, స్నేహభావంతో కేరళం సాంస్కృతిక వారసత్వాన్ని చాటాయి




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 3 :** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం కేరళం గొప్ప సాంస్కృతిక వారసత్వమైన ఓనం పండుగను ఉత్సాహభరితంగా, ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. రంగులు, సంస్కృతి, స్నేహభావంతో నిర్వహించే ఈ ఉత్సవాలు గీతం విద్యార్థులు, అధ్యాపకులను ఒకచోట చేర్చాయి. కేరళ సాంప్రదాయ పంటల పండుగ అయిన ఓనం, మలయాళీ మాసమైన చింగంలో జరుపుకుంటారు. ఇది ఆగస్టు-సెప్టెంబరు నెలల్లో వస్తుంది. పది రోజుల పాటు జరిగే ఈ పండుగ, పౌరాణిక రాజు మహాబలిని స్మరించుకుంటూ, కృతజ్ఞత, శ్రేయస్సు, ఐక్యత, సోదరభావ స్ఫూర్తిని చాటుతుంది. ఈ పండుగ కేరళంకు ప్రకృతితో ఉన్న గాఢమైన అనుబం ధాన్ని, దాని సంగీతం, నృత్యం, క్రీడలు, సామూహిక వేడుకల యొక్క గొప్ప సంప్రదాయాలను కూడా ప్రతిబిం బిస్తుంది. గీతం హైదరాబాదు ప్రాంగణంలో రంగురంగుల పూలు, సాంప్రదాయ సంగీతం, ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలతో కళకళలాడింది. విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలు, వివిధ రకాల పండుగ కార్యక్రమాల ద్వారా కేరళ సంప్రదాయాల వైభవాన్ని ప్రదర్శించారు. ఈ వేడుకలు కేరళం యొక్క రుచికరమైన వంటకాలతో పాటు, విశిష్ట పాకశాస్త్ర వారసత్వాన్ని చాటిచెప్పే అద్భుతమైన ఓనం సద్య విద్యార్థులను లొట్టలేయించింది. పండుగ వాతావరణానికి మరింత శోభను చేకూరుస్తూ, కేరళ సాంప్రదాయ 'చెండ మేళం'తో ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా ముగిసింది. ఇది ప్రాంగణాన్ని లయ, వైభవంతో నింపింది. ఈ వేడుక విద్యార్థులను, అధ్యాపకులను ఆనందం, ఐక్యత, సాంస్కృతిక వినిమయం అనే స్ఫూర్తితో ఒకచోట చేర్చింది. ఈ ఉత్సవాలు భారతదేశపు విభిన్న సాంస్కృతిక సంప్రదాయాలను గౌరవిస్తూనే, ఐక్యతను, బలమైన సామాజిక భావవను పెంపొందించాలనే గీతం నిబద్ధతను ప్రతిబింబించాయి. గీతం హైదరాబాదులో జరిగిన ఈ ఉత్సాహభరితమైన ఓనం వేడుకలు, సాంస్కృతిక వైవిధ్యాన్ని కలిసి జరుపుకున్నప్పుడు అది ఐక్యతా బంధాలను, అనుబంధాన్ని బలపరుస్తుందనే విషయాన్ని చక్కగా గుర్తు చేశాయి.

## మండల స్థాయి క్రీడల్లో 'సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం క్రీడాకారుల ప్రభంజనం

### పతకాల పంటతో మార్మోగిన వెలిదండ మైదానం.. విద్యార్థులకు ఘన అభినందనలు

**?గరిడేపల్లి: సెప్టెంబర్3: మీడియా టుడే:**
విద్యార్థుల్లో దాగున్న ప్రతిభకు క్రీడలే ప్రాణవాయువని, ఆటల్లో గెలుపోటముల కంటే భాగస్వామ్యమే ముఖ్యమని నిరూపిస్తూ మండల స్థాయి క్రీడా పోటీల్లో సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు విజయభేరి మోగించారు. ?మండల పరిధిలోని వెలిదండ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఘనంగా నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీల్లో పొనుగోడు గ్రామానికి చెందిన సెయింట్ జోసెఫ్ విద్యాసంస్థల విద్యార్థులు అద్భుత ప్రదర్శనతో సత్తా చాటారు. వివిధ విభాగాల్లో జరిగిన పోటీల్లో తమ క్రమశిక్షణ, పట్టుదలతో ఆధిపత్యం చెలాయించి పతకాల పంట పండించారు. క్రీడా మైదానంలో విద్యార్థులు ప్రదర్శించిన నైపుణ్యాలు, క్రీడాస్ఫూర్తి ప్రేక్షకులను, నిర్వాహకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ?చదువుతో పాటు క్రీడల్లోనూ ముందంజపాఠశాల స్థాయిలో చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వడం వల్లే విద్యార్థులు ఈ స్థాయి విజయాన్ని అందుకున్నారని పాఠశాల యాజమాన్యం కొనియాడింది. రేపటి పౌరులుగా ఎదిగే క్రమంలో క్రీడలు మానసిక వికాసానికి, శారీరక దృఢత్వానికి తోడ్పడతాయని పేర్కొన్నారు. మండల స్థాయిలో మెరిసిన మన విద్యార్థులు రాబోయే జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఇదే ఊపును కొనసాగించి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ?ఘనంగా సన్మానం అభినందనల జల్లువివిధ క్రీడాంశాల్లో విజేతలుగా నిలిచి పాఠశాల కీర్తికిరీటంలో మరొక మైలురాయిని చేర్చిన క్రీడాకారులను పాఠశాల ఆవరణలో ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ రెవరెంట్ ఫాదర్ స్వామినాథన్, అడ్మినిస్ట్రేటర్ రెవరెంట్ ఫాదర్ ప్రశాంత్



కుమార్, ప్రిన్సిపల్ సిస్టర్ స్పందన, వ్యాయామ ఉపాధ్యాయులు, ఇతర బోధనా సిబ్బంది మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆలేరు అగ్రికల్చర్ ఏడిఈ ఆఫీస్ ముందు ధర్నా వినతిపత్రం అందచేత



**మీడియా టుడే, సెప్టెంబరు03/ ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గురువారం రోజు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశానుసారం రేవంత్ రెడ్డి 1000 రోజుల పాలనపై నిరసన కార్యక్రమాల్లో భాగంగా గురువారం రోజు రైతు బీమా మరియు యూరియా యాప్ ఎత్తివేయాలని రైతుబంధు ఎకరానికి 15000 ఇవ్వాలని కాలేశ్వరం ప్రాజెక్టును మేడిగడ్డ రెండు పిల్లర్లను మరమ్మతులు చేసి రాష్ట్ర ప్రజలకు కాలేశ్వరం జలాలను అందించాలని గురువారం రోజు ఆలేరు పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆలేరు అగ్రికల్చర్ ఏడిఈ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి ఏడిఈకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ మొగలగాని మల్లేష్ గౌడ్ మాజీ ఎంపీపీ క్యాసగళ్ల అనసూయ మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ పట్టణ సెక్రెటరీ జనరల్ కుండే సంపత్ కౌన్సిలర్ యాట శివ మాజీ కౌన్సిలర్ బేతి రాములు మాజీ జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి కొలుపుల హరినాథ్ మాదాని ఫిలిప్స్ జల్లి నరసింహులు జింకల రామకృష్ణ యాదవ్ జూకంటి చిన్న ఉప్పలయ్య యూత్ అధ్యక్షుడు పూల శ్రావణ్ పాకాల హరీష్ పాసికంటి శ్రీనివాస్ జింకల భరత్ యాదవ్ ఎలుగల హరికృష్ణ వసపరి రవి కటకం మల్లేష్ అరిగ చంద్రశేఖర్ ఎండి ఫయాజ్ మంగ అరవింద్ టింకు మొగిలిపాక కృష్ణ పల్లె మహేష్ గౌడ్ బిఆర్ఎస్ నాయకులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శిరీష హంతకున్ని చట్టపరంగా కఠినంగా శిక్షించాలి

### పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఆర్.సీత

**మీడియా టుడే, సెప్టెంబరు03/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**
హైదరాబాద్ లోని తుక్కుగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రేమ్ కేర్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలానికి చెందిన నిరుపేద శిరీషను దారుణంగా హత్య, అత్యాచారం చేయడాన్ని ప్రగతిశీల మహిళా సంఘం(పీ ఓ డబ్ల్యూ)తీవ్రంగా ఖండిస్తుంది. ప్రజలు,ప్రజాస్వామిక వాదులు, ప్రగతిశీల శక్తులు,మహిళలు అందరూ ఖండించాలని పీ ఓ డబ్ల్యూ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షురాలు ఆర్.సీత విజ్ఞప్తి చేశారు. శిరీషను హత్య చేసిన హంతకున్ని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని ఇలాంటి దుర్మార్గాలు పునరావృతం కాకుండా తగిన గట్టి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలేరు మండలం మందనపల్లి లో శిరీష హత్యను ఖండిస్తూ ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీత మాట్లాడుతూ మనుషులలో ముఖ్యంగా యువత,విద్యార్థులలో మానసిక పరివర్తనలో మార్పు అనేది చాలా ముఖ్యమని, అందుకు ప్రస్తుత వ్యవస్థలో పాదుకుపోయిన అసభ్యత, అశ్లీలత, మహిళలను, విద్యార్థినీలను, అమ్మాయిలను గౌరవించలేని సంస్కృతిని రూపుమాపాల్సిన అవసరం ఉందని అన్నారు. సమాజానికి అందిస్తున్న పాఠ్యాంశంలోని (సిలబస్) బోధనలు మారాలని, శాస్త్రీయత లేని,ఎదుటి వారిని గౌరవించలేని విష సంస్కృతి యువతను ఇలాంటి అరాచకాలకు పురిగొల్పుతోందని అన్నారు. మద్యం డ్రగ్స్ అశ్లీలత తదితర సాంఘిక దురాచారాలను నిషేధించడం మూలంగా యువతలో కొంతమేరకైనా మార్పును తీసుకురావడానికి దోహదపడుతుందని అందుకు పాలకులు ఈ దిశగా దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. ఈ సందర్భంగా నే గంగసాని సరోజిని ఏలియాస్ సీతక్క సిపిఐ ఎం.ఎల్ న్యూ డెమోక్రసీ అజ్ఞాత దళ నాయకురాలు, ప్రగతిశీల మహిళా సంఘం ఉమ్మడి



ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షురాలు, గౌరవ అధ్యక్షురాలుగా పనిచేసిన సీతక్కకు ఘనంగా విప్లవ జోహార్లు తెలిపారు. ఈ కార్యక్రమములో పీ ఓ డబ్ల్యూ జిల్లా నాయకురాలు మరియు మదనపల్లి గ్రామ ఉపసర్పంచ్ పద్మ శశిరేఖ, పి ఓ డబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి తమ్మడి మాధవి, పీ ఓ డబ్ల్యూ ప్రతినిధులు తమ్మడి ఉమా, కడకంచి పద్మ,కడకంచి అనిత, దార సుగుణ, బేతి లక్ష్మి,దొప్ప ప్రమీల,పద్మ సుస్మిత, మారేబోయిన శ్రీలత,పంగ అండాలు, డొంకెన లక్ష్మీనర్సమ్మ,సత్తెమ్మ, అండాలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్--బీఆర్ఎస్‌లు ఒకే నాణేనికి రెండు వైపులు

### - ప్రజలను మభ్యపెట్టడమే వారి రాజకీయ సిద్ధాంతం



**మీడియా టుడే, సెప్టెంబరు03/ ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**
యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకే నాణేనికి రెండు వైపులని, కుటుంబ వారసత్వ రాజకీయాలు, స్వార్థ ప్రయోజనాలతో నడిచే ఈ రెండు పార్టీల మధ్య ప్రజలను మభ్యపెట్టడం, వంచించడంలోనే పోటీ నెలకొందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. కేసీఆర్ అయినా, రేవంత్‌రెడ్డి అయినా ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పేరుతో భూముల వ్యవహారాల్లో గందరగోళం సృష్టించి తమకు అనుకూలమైన వారికి ప్రయోజనం చేకూర్చిందని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి, హైడ్రా, 22ఏ పేర్లతో సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ భూముల వ్యవహారాలను వివాదాస్పదంగా మారుస్తోందని విమర్శించారు. ప్రభుత్వం మారింది కానీ ప్రజలపై భారాలు, భూ సమస్యలు, అవినీతి ఆరోపణలు మాత్రం కొనసాగుతున్నాయని అన్నారు. మద్యం ఆదాయంపైనే రెండు ప్రభుత్వాలు ఆధారపడుతున్నాయని మురళీధర్‌రెడ్డి మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మద్యం విక్రయాల ద్వారా భారీ ఆదాయం సమకూర్చుకుని పాలన సాగించిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధానాన్ని మరింత తీవ్రంగా కొనసాగిస్తోందని ఆరోపించారు. "ప్రజల ఆరోగ్యం కంటే మద్యం ఆదాయమే ప్రభుత్వాలకు ముఖ్యమా?" అని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినట్లే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం చేస్తోందని అన్నారు. రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగులు, సామాన్య ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రెండు ప్రభుత్వాలూ విఫలమయ్యాయని విమర్శించారు. "గతంలో కుటుంబం చుట్టూ అధికార కేంద్రీకరణ జరిగితే, ఇప్పుడు అధికార పార్టీ నాయకులపై అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి; దోచుకోవడం--దాచుకోవడమే వారి పాలనకు పరాకాష్ట" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. తెలంగాణలో జరుగుతున్న అనేక మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎయిమ్స్, రైల్వే అభివృద్ధి, ఎంఎంటీఎస్, జాతీయ రహదారులు, భువనగిరిలో కేంద్రీయ విద్యాలయం, భువనగిరి కొండ పర్యాటక అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలకు కేంద్రం నుంచి నిధులు, సహకారం అందుతున్నాయని పేర్కొన్నారు. "నిధులు కేంద్రం నుంచి వస్తున్నాయి ప్రచారం మాత్రం రాష్ట్ర ప్రభుత్వం చేసుకుంటోంది" అని ఎద్దేవా చేశారు. కుటుంబ పాలన, అవినీతి రాజకీయాలకు చరమగీతం పాడి అభివృద్ధి, పారదర్శక పాలన కోసం తెలంగాణ ప్రజలు బీజేపీకి అండగా నిలవాలని తుమ్మల మురళీధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. "మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతోంది. అదే అభివృద్ధి తెలంగాణలోనూ వేగంగా జరగాలంటే బీజేపీకి ప్రజలు ఆశీర్వదించాలి. కాంగ్రెస్--బీఆర్ఎస్‌లకు అధికారం స్వార్థం కోసం. బీజేపీకి అధికారం ప్రజల అభివృద్ధి కోసం" అని స్పష్టం చేశారు.

# గరిడేపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా బైక్ ర్యాలీ



**గరిడేపల్లి: సెప్టెంబర్ 3: మీడియా టుడే:** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 1000 రోజుల ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా గరిడేపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి నాయకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది.?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కఠోర శ్రమ, పట్టుదలతో తెలంగాణ రాష్ట్రంతో పాటు హుజూర్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, వరి క్వింటాలుకు ?500 బోనస్, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ, రూ.500 కే గ్యాస్ సిలిండర్ వంటి సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి గరిడేపల్లి మండల ప్రజలు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు.?ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్నవారిలో:?మండల పార్టీ నాయకులు: త్రిపురం అంజన్ రెడ్డి (మండల అధ్యక్షుడు), సీతారామరెడ్డి (వర్కింగ్ ప్రెసిడెంట్), పరమేష్ (ఉపాధ్యక్షుడు), నాగరాజు, బండారు సైదులు (కార్యదర్శులు). ?మాజీ ప్రజాప్రతినిధులు పైడిమర్రి రంగనాథ్( గరిడేపల్లి మండల మాజీ ఎంపీపీ ) కటిక ఆశ రమేష్ (మాజీ ఎంపీపీలు), నాగేశ్వరరావు (మాజీ సర్పంచ్).?సంస్థలు, ఫోరం బాధ్యులు కటకం వేణు (మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు), జుట్టుకొండ సత్యనారాయణ (రాయినిగూడెం పి,ఎ, సి, ఎస్ ,చైర్మన్), పెండెం ముత్యాలు గౌడ్ ( మాజీసింగిల్ విండో చైర్మన్), చాంద్ మియా (మైనార్టీ సెల్ అధ్యక్షుడు).?స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు, మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్ (గరిడేపల్లి సర్పంచ్), మాతంగ సంజీవ్ (ఉపసర్పంచ్), సందీప్ (బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు), బచ్చలకూరి కృష్ణప్రసాద్ (జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి), కానుగ అనిల్ గౌడ్ (గరిడేపల్లి యూత్ అధ్యక్షుడు), మేకపోతుల అఖిల్ గౌడ్, వెంకటేశ్వర్లు.?ముఖ్య నాయకులు: పెండెం కాశయ్య, మచ్చ శీను, మాతంగి గోపి, కొలిపాక వీరయ్య, మచ్చ జయరాజు, మచ్చ విష్ణు.?వీరితో పాటు మండలంలోని పలువురు సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న మండల ముఖ్య నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముత్తంగి జెడ్పీహెచ్ఎస్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 3 :** ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయడంలో స్వచ్ఛంద సంస్థలు, దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరిచి, పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యా వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ముత్తంగి డివిజన్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓసాట్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో రూ.80 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న నాలుగు అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు గురువారం ఉదయం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముత్తంగి ప్రాంతంలో పేద, మధ్యతరగతి కుటుంబాలు అధికంగా నివసిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన, మెరుగైన విద్య అందేలా అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం ఓసాట్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో నిర్మిస్తున్న నాలుగు అదనపు తరగతి గదులతో పాటు మరో 10 తరగతి గదుల నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు. పాఠశాల ప్రాంగణంలో వర్షాకాలంలో బురద ఏర్పడకుండా అవసరమైన ప్రాంతాల్లో సీసీ నిర్మాణ పనులు చేపట్టి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి వస్తున్నందున విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేకంగా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయ బృందంతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ప్రజలు సమిష్టిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలను కేవలం భవనాలుగా కాకుండా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే వేదికలుగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్య, సౌకర్యవంతమైన తరగతి గదులు, పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని స్పష్టం చేశారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద



సంస్థలు, స్థానిక ప్రజలు కలిసి పనిచేస్తే ప్రభుత్వ పాఠశాలలు మరింత అభివృద్ధి చెంది విద్యార్థులకు అత్యుత్తమ విద్య అందించే కేంద్రాలుగా రూపుదిద్దుకుంటాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వర్ రావు నాయక్, మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీలు స్వప్న శ్రీనివాస్, ప్రభాకర్, మాజీ సర్పంచ్ ఉపేందర్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శరణ్యన్, నరసింహ, మాధవరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారద, కిట్టు, అండాలు, సందీప్, రామకృష్ణ, రవి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 1000 రోజుల ప్రజా పాలన అభివృద్ధి, సంక్షేమం, మార్పుకు నిదర్శనం





**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 03 న్యూస్** డాక్టర్స్ కాలనీ డివిజన్ ఏఎస్ఆర్ గార్డెన్స్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 1000 రోజుల ప్రజా పాలన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు డాక్టర్స్ కాలనీ డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నల్లెంకి ధన్ రాజ్ గౌడ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత 1000 రోజుల్లో ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం కోసం అనేక కార్యక్రమాలను చేపట్టిందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, ప్రభుత్వ ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు వంటి పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్ రావు, సీనియర్ నాయకులు జంగారెడ్డి, జనార్ధన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యూనిస్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు అరుణ, నాయకులు ఆసిఫ్, అప్పారావు, అఫ్జల్, హబీబ్, సత్యం తదితరులు పాల్గొన్నారు. "మాట ఇచ్చాం -- నిలబెట్టుకుంటాం. ప్రజల కోసం... ప్రజల ప్రభుత్వం!" అని నాయకులు పేర్కొన్నారు.

# విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్ నిరంతర పోరాటం

**కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో విద్యార్థులు, యువతకు తీవ్ర అన్యాయం..**

**హామీల అమలులో ఘోర వైఫల్యం-జీవో 97ను వెంటనే రద్దు చేయాలి..**

**ప్రభుత్వం మెడలు వంచి విద్యార్థుల సమస్యల పరిష్కారం..-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 3 :** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో విద్యార్థులు, యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. విద్యార్థి, యువతకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు బిఆర్ఎస్ పార్టీ పక్షాన నిరంతర పోరాటం చేస్తామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 420 మోసాల పైన బిఆర్ఎస్ పార్టీ పోరుబాటలో భాగంగా గురువారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానం వేదికగా విద్యార్థులతో కలిసి భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు వాటి అమలులో ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. ప్రధానంగా విద్యార్థులకు 5 లక్షల రూపాయల భరోసా కార్డు, కాలేజీ విద్యార్థినులకు ఉచిత స్కూటీ, అర్హులైన నిరుద్యోగ యువతకు ప్రతినెల రూ. 4,000 నిరుద్యోగ భృతి, అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడం.. అంశాలలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. జీవో నంబర్ 97 పేరుతో పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థు ఆశలను అడియాశలు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడకుండా, పెండింగ్‌లో ఉన్న సమస్యల ను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, విద్యార్థి, యువజన నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ 1000 రోజుల విఫల పాలనకు నిరసనగా

# బడంగ్‌పేట్ సర్కిల్‌లో రెండవ రోజు పోరు యాత్ర



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 03 న్యూస్** కేటీఆర్ పిలుపు మేరకు, సబిత ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు బడంగ్‌పేట్ సర్కిల్‌లో రెండవ రోజు పోరు యాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1000 రోజుల విఫల పాలన పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా బడంగ్‌పేట్ సర్కిల్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. బడంగ్‌పేట్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి గారి ఆధ్వర్యంలో బడంగ్‌పేట్ వినాయక మండపం నుంచి బాలాపూర్ ఎమ్మార్వో కార్యాలయం వరకు పోరు యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూములను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్వో గారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ మాజీ కార్పొరేటర్లు, మాజీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇట్లు:బడంగ్‌పేట్ సర్కిల్‌బీఆర్ఎస్ పార్టీ

# అలరించిన విద్యార్థులు ఆటపాటలు

## బాలికల కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ వేడుక




**మంథని , సెప్టెంబర్ 03 (మీడియా టుడే):** మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గురువారం ఫ్రెషర్స్ డే వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బాలోజీ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత ఫలితాలు సాధించాలని సూచించారు. ఇటీవలే విద్యార్థులకు ప్రభుత్వం అల్పాహారం కూడా అందించడం జరుగుతుందన్నారు. తర్వాత మధ్యాహ్న భోజనం కూడా ఉంటుందని వెల్లడించారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జాన్సీ, తిరుపతి, రావుల తిరుమల్, శశాంక్, శ్రీదేవి, నగేష్, ఎల్ ఆర్ కే రెడ్డి, మౌనిక, సబిత, అతిథి అధ్యాపకులు సురేష్, దీపారాణి, సిబ్బంది బియ్యబాని, రాజయ్య, అర్జయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

# గ్రామాలసమగ్రఅభివృద్ధికికట్టుబడి ఉన్నాం మంత్రి పొంగులేటి



**నేలకొండపల్లి సెప్టెంబర్ 3 మీడియా టుడే ప్రతినిధి** గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మంత్రి, కూసుమంచి మండలం కేశవాపురం గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత రెండున్నర ఏళ్లలో కేశవాపురం గ్రామానికి రూ. 4 కోట్ల నిధులు మంజూరు చేసి, అభివృద్ధి పనులు చేశామన్నారు. ఇందులో రూ. 40 లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు, రూ. 3.30 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టడంతో పాటు ఎలక్ట్రికల్ లైన్లు, అంగన్‌వాడీ కేంద్రం, మంచినీటి సరఫరా వ్యవస్థలను అభివృద్ధి చేశామన్నారు. పేద మహిళలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తున్నామన్నారు. నిరుపేదల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు మొదటి విడతలో 4.5 లక్షల ఇళ్లు, రెండో విడతలో 2.5 లక్షల ఇళ్లను మంజూరు చేశామన్నారు. మూడో విడత, నాల్గో విడత ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని మంత్రి అన్నారు. రైతును రాజు చేయడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గత రెండున్నర ఏళ్లలో రైతు రుణమాఫీ, రైతు భరోసాతో కలిపి మొత్తం రూ. 1,76,000 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ. 500 బోనస్ అందిస్తున్నామని మంత్రి తెలిపారు. నిరుద్యోగ యువతకు భరోసానిస్తూ ఇప్పటివరకు 72,000 ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. మరో 11,000 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు సిద్ధంగా ఉన్నాయని మంత్రి తెలిపారు. డ్వాక్రా మహిళలకు సున్నా వడ్డీ పథకం కింద రూ. 67,000 కోట్లు విడుదల చేశామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. అక్కడక్కడా ఉన్న యురియా కొరత సమస్యను ఒకటి రెండు రోజుల్లో పూర్తిగా పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసివో గంగాధర్, జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, పిఆర్ ఎస్ ఈ వెంకట్ రెడ్డి, డీపీవో వినోద్ కుమార్, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, కూసుమంచి మండల తహశీల్దార్ సైదులు, కేశవాపురం గ్రామ సర్పంచ్ బానోతు మమత, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై భారీ బైక్ ర్యాలీ

**సంగారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణుల హోరెత్తిన నినాదాలు**

**పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి**



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, సెప్టెంబర్ 3.**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా సంగారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కంది, కొండాపూర్ మండల కేంద్రాలతో పాటు సంగారెడ్డి పట్టణంలో నిర్వహించిన ర్యాలీలను డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ద్విచక్ర వాహనాలతో ర్యాలీలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. సంగారెడ్డి పట్టణంలో రామ్ మందిర్ వద్ద ప్రారంభమైన బైక్ ర్యాలీ భవానీ మందిర్, నల్సాబ్ గడ్డ, రుక్మిణి థియేటర్, శాంతినగర్, రాజంపేట, ఇందిరానగర్, తారా డిగ్రీ కళాశాల, బైపాస్ రోడ్డు మీదుగా ఐబీ నెహ్రూ జంక్షన్ వరకు కొనసాగింది. ర్యాలీ అనంతరం ఐబీ జంక్షన్ వద్ద మాజీ ప్రధానులు జవహర్‌లాల్ నెహ్రూ, రాజీవ్ గాంధీ విగ్రహాలకు నిర్మలా జగ్గారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలతో పాటు మేనిఫెస్టోలో లేని అనేక సంక్షేమ కార్యక్రమాలను సైతం అమలు చేస్తోందన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డుల పంపిణీ చేపట్టడంతో పాటు మహిళా సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల పథకం నామమాత్రంగా సాగిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కల సాకారమవుతోందని నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ ప్రభు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘుగౌడ్, జార్జ్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హాఫీజ్, నాయకులు కూన సంతోష్, కిరణ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, మహేష్, కంది సర్పంచ్ శ్రీరామ్, రమేష్, భూమేష్, ఫయాజ్, అన్వర్, సురేష్, కిరణ్, వంశీ, రవీందర్ నాయక్, శ్రీశైలం, ప్రశాంత్, రాజుగౌడ్, హరీష్, తాహెర్, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యాలతో చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలి

**పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**



**ములుగు జిల్లా ఏటూరునాగారం సెప్టెంబర్03(మీడియా టుడే)**

విద్యార్థినులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని, తమ భవిష్యత్తుపై తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను నెరవేర్చాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సూచించారు. గురువారం ఏటూరు నాగారం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల జూనియర్ కళాశాలను ఐటిడిఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి మంత్రి పరిశీలించారు. విద్యార్థినులతో నేరుగా మాట్లాడి, అల్పాహారానికి ముందు నిర్వహించిన ప్రార్థనలో పాల్గొని, వారితో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, వసతిగృహ జీవితం విద్యార్థుల్లో ఐక్యత, పరస్పర సహకారం, కలిసిమెలిసి ఉండే తత్వాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. భయం, బిడియాన్ని అధిగమించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకుదోహదపడుతుందన్నారు. తోటి ద్యార్థినులు అనారోగ్యానికి గురైనా, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నా పరస్పరం ధైర్యం చెప్పుకుంటూ అండగా నిలవాలని సూచించారు. మారుమూల అటవీ గ్రామాలు, గూడాలు, తండాల నుంచి వచ్చిన విద్యార్థినులు తాము నేర్చుకున్న విజ్ఞానాన్ని కుటుంబ సభ్యులకు, గ్రామస్థులకు తెలియజేయాలన్నారు. సెలవుల్లో గ్రామాలకు వెళ్లినప్పుడు పాఠ్యాంశాల్లో నేర్చుకున్న విషయాలను స్థానిక పరిస్థితు లతో అన్వయించుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యాధుల నివారణపై అవగాహన కల్పిస్తూ మూఢనమ్మకాలను తొలగించేందుకు కృషి చేయాలన్నారు. తమ చదువు గ్రామానికి ఉపయోగపడేలా విద్యార్థినులు మార్గదర్శకులుగా నిలవాలని ఆకాంక్షించారు. చరవాణిని చదువుకు ఉపయోగపడే విషయాలను తెలుసుకోవడానికి, సాధారణ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి వినియోగించుకోవాలన్నారు. పుస్తకాన్ని మంచి మిత్రునిగా భావించి, ఎక్కడికి వెళ్లినా వెంట ఉంచుకోవాలని, ప్రయాణంలోనూ తీరిక సమయాల్లోనూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలకు మంచి భవిష్యత్తు అందించాలనే ఆశతో వసతిగృహాల్లో చేర్పిస్తున్నారని, వారి ఆకాంక్షలను నెరవేర్చేలా చదువుపై ఏకాగ్రత పెంచుకోవాలన్నారు. తాను కూడా నాలుగో తరగతి నుంచి ములుగులోని బాలికల వసతిగృహంలోనే చదువుకున్నానని గుర్తుచేశారు. విద్యార్థి దశలో ఎదురయ్యే ఆకర్షణలకు లోనుకాకుండా లక్ష్య సాధనకు కృషి చేయాలని, ఏవైనా సమస్యలు ఉంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్‌కు తెలియజేయాలని సూచించారు. వసతిగృహంలో ఎవరికైనా జ్వరం లేదా ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే ప్రిన్సిపాల్, వార్డెన్ దృష్టికి తీసుకురావాలని విద్యార్థినులకు సూచించారు. అనారోగ్యానికి గురైన విద్యార్థినులను నేరుగా ఇళ్లకు పంపించకుండా, తల్లిదండ్రులకు సమాచారం అందించి, వారి సమన్వయంతో ఆసుపత్రిలో అవసరమైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మారుమూల ప్రాంతాల్లో నివసించే తల్లిదండ్రులకు వైద్య సేవలు ఎక్కడ పొందాలో మార్గనిర్దేశం చేయాలని, విద్యార్థినులు పూర్తిగా కోలుకునే వరకు వారి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. అనంతరం హెచ్ఎంటిసి స్థలంలో ఐదు ఎకరాల విస్తీర్ణంలో నూతనంగా నిర్మించనున్న ఐటిడిఏ భవనానికి కేటాయించిన స్థలాన్ని మంత్రి అనసూయ సీతక్క, ఐటిడిఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి పరిశీలించారు. భవన నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించాలని, నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, గిరిజన సంక్షేమ శాఖ డిడి జనార్ధన్, కళాశాల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను నిలువునా ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**

**నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి ధ్వజం**

**గోవిందరావుపేటలో కాంగ్రెస్ వైఫల్య పాలనపై బిఆర్ఎస్ భారీ నిరసన ర్యాలీ**



**ములుగు జిల్లా గోవిందరావుపేట సెప్టెంబర్03(మీడియా టుడే)**

సాగునీరు లేక ఎండిపోతున్న పొలాలు.. యాసంగి నాటికి రైతు పరిస్థితి మరీ దారుణం పంపులు ఆన్ చేసే తెలివి లేని కాంగ్రెస్ ప్రభుత్వం–స్థానిక మంత్రి సీతక్క వైఫల్యంపై నిలదీత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్య పాలనకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపు మేరకు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా, ములుగు జిల్లా గోవిందరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యాలపై భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు ఈ సందర్భంగా లక్ష్మణ్ బాబు గారు మాట్లాడుతూ ఎండిపోతున్న పొలాలు – స్థానిక మంత్రి వ్యవసాయానికి మారుపేరైన గోవిందరావుపేట ప్రాంతంలో సాగునీరు అందక నేడు భూములు నెర్రెలు బారాయని ఆవేదన వ్యక్తం చేశారుస్థానిక మంత్రి సీతక్క గారు నిత్యం ఈ ప్రాంతంలోనే తిరుగుతున్నా, కంటిముందు ఎండిపోతున్న పంటలు కనిపించడం లేదా అని నిలదీశారు. దేవాదుల ప్రాజెక్టుపై నిర్లక్ష్యం ఉమ్మడి వరంగల్ జిల్లాకు గుండెకాయ లాంటి దేవాదుల ప్రాజెక్టులో గతంలో కేసీఆర్ గారు అదనంగా 6 పంపులు అమర్చి 4 లక్షల ఎకరాలకు నీరు అందించారని గుర్తుచేశారు. బీఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న పంపులను నడిపే తెలివి కూడా లేదని, బిఆర్ఎస్ నాయకులు హరీష్ రావు, కేటీఆర్ గారు ఒత్తిడి తెస్తే తప్ప పంపులు ఆన్ చేయలేని దౌర్భాగ్య స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. బిలక్నవరం కెనాల్‌పై నిర్లక్ష్యం: గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం లక్నవరం కెనాల్ తవ్వకాలకు పూనుకుంటే రైతులను రెచ్చగొట్టి అడ్డుకున్న సీతక్క గారు, అధికారంలోకి వచ్చి 3 ఏళ్లవుతున్నా కనీసం 3–4 కిలోమీటర్ల కెనాల్ ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. బిఈరోజు కెనాల్ పూర్తయి ఉంటే లక్నవరం నిండి పొలాలు పండేవని, వానాకాలంలోనే ఇలా ఉంటే రాబోయే యాసంగిలో రైతుల పరిస్థితి ఏంటని ఆందోళన వ్యక్తం చేశారు. రుణమాఫీ, రైతుబంధు దగా: రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి సగం మందికి కూడా చేయకుండా అతిపెద్ద మోసానికి పాల్పడ్డారని విమర్శించారు. కేసీఆర్ గారు ఇచ్చిన రైతుబంధును కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 15,000 ఇస్తామని చెప్పి, నాలుగు విడతల డబ్బులను ఎగ్గొట్టి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను తీవ్రంగా దగా చేసిందని మండిపడ్డారు యూరియా కష్టాలు – సొసైటీలపై భారం గతంలో నేరుగా లభించిన యూరియా కోసం ఈరోజు రైతులు ఉదయాన్నే 5 గంటలకే లైన్లలో నిలబడాల్సిన పరిస్థితి తెచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు (గూజా) ప్రభుత్వం ఇచ్చే ట్రాన్స్‌పోర్ట్, లోడింగ్ ఛార్జీలను నిలిపివేసి సొసైటీలను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. 3 ఏళ్లలో కాళేశ్వరం పూర్తి చేసిన కేసీఆర్ గారిపై కాంగ్రెస్ నాయకులు 'కూలేశ్వరం' అని దుష్ప్రచారం చేశారని, నేడు సాగునీరు అందించడం చేతకాక రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో పోరిక గోవింద్ నాయక్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, కాకులమర్రి ప్రదీప్ రావు గారు, గోవిందరావుపేట అధ్యక్షులు లక్క వత్తు నరసింహ, తాటి కృష్ణ, మాజీ ఎంపీటీసీ చందులాల్, మోహన్ రాథోడ్, స్వరూప, రామ్,చంద్రు, సర్పంచులు సీతారామ నాయక్, గాంధీ, రాకేష్, ఎండి వలీ బాబా, ఎండి ఖాజా పాషా, తాడూరి రఘు, కర్ర రవీందర్, ఎలవర్తి శ్రీనివాస్, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజరావు, వావిలాల పోశయ్య , కటుకూరి రాఖి, బాస శరత్, గోవిందరావుపేట మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

**అటవీ ఉత్పత్తులతో స్థానికంగానే ఉపాధి అవకాశాలు పెంపొందించాలి**

**పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**



**ములుగు జిల్లా ఏటూరునాగారం సెప్టెంబర్03(మీడియా టుడే)**

మహిళలు నైపుణ్యాలను పెంపొందించుకొని స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని, స్థానికంగా లభించే అటవీ ఉత్పత్తులను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సూచించారు. గురువారం ఏటూరు నాగారం మండల కేంద్రంలో ట్రెజరీ కార్యాలయం పక్కన ఏర్పాటు చేసిన దుస్తుల తయారీ, జూట్ బ్యాగుల తయారీ యూనిట్లను ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ మహిళలు సొంత కాళ్లపై నిలబడేలా ప్రోత్సహించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మహిళా సంఘాలకు బ్యాంకుల అనుసంధానంతో వడ్డీ లేని రుణాలు అందిస్తూ స్వయం ఉపాధికి తోడ్పాటు అందిస్తున్నామన్నారు. మహిళలు కుట్టు నైపుణ్యాలను నేర్చుకొని సొంతంగా యూనిట్లను ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఆదాయం పొందడంతోపాటు మరికొందరికి ఉపాధి కల్పించవచ్చని పేర్కొన్నారు. మహిళలకు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు రూ.10 లక్షలతో ఆధునిక యంత్రాలను సమకూర్చినట్లు తెలిపారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరిజన, ఆదివాసీ మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రాల ద్వారా ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజల అవసరాలకు ఉపయోగపడే వస్తువులను తయారు చేయడం ద్వారా స్థిరమైన ఆదాయాన్ని పొందవచ్చని సూచించారు. ములుగు నియోజకవర్గంలో ప్రైవేటు సంస్థల సహకారంతో సుమారు 2,000 మందికి శిక్షణ అందించినట్లు మంత్రి తెలిపారు. శిక్షణ పొందిన మహిళలకు మహిళా సంఘాలు, గ్రామీణాభివృద్ధి శాఖ, ఐటీడీఏ ద్వారా కుట్టు యంత్రాలు అందించే అంశంపై కృషి చేస్తున్నామన్నారు. బీసీ సంక్షేమ శాఖ ద్వారా నియోజకవర్గానికి 1,000 కుట్టు యంత్రాలు అందిస్తామని పేర్కొన్నారు. కుట్టు శిక్షణ పూర్తిచేసిన వారి జాబితాలను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గిరిజన మహిళలకు ఐటీడీఏ ద్వారా ఉచితంగా కుట్టు యంత్రాలు అందించేందుకు ముఖ్యమంత్రిని కోరుతున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తయిన తర్వాత మహిళలు తమ ఇళ్ల వద్దనే కుట్టు యంత్రాలను ఏర్పాటు చేసుకొని ఉపాధి పొందేలా ప్రోత్సహించాలని మంత్రి సూచించారు. పాఠశాలలు, వసతిగృహాల విద్యార్థులతోపాటు అంగన్‌వాడీ పిల్లల ఏకరూప దుస్తుల కుట్టు పనులను మహిళలకు అందించడం ద్వారా ఉపాధి అవకాశాలు పెంపొందిస్తామన్నారు. ఏకరూప దుస్తుల కుట్టు చార్జీలను పెంచాలన్న అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. ఇటువంటి శిక్షణ, తయారీ కేంద్రాలను మరిన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అటవీ ప్రాంతాల్లో లభించే ఇప్పపువ్వు, తేనె, విస్తరాకుల తయారీకి ఉపయోగపడే ఆకులతో ఆదాయ మార్గాలను పెంపొందించుకోవాలని మంత్రి సూచించారు. ఇప్పపువ్వుతో లడ్డూల తయారీ వంటి కార్యక్రమాలు మహిళలకు ఉపాధి కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. గోనెపల్లిలో తేనె ఉత్పత్తికి సంబంధించిన శిక్షణ అందిస్తున్నారని తెలిపారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానిక వనరులతో సొంత గ్రామాల్లోనే వ్యాపారాలు నిర్వహించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాల్లో భోజనాలకు విస్తరాకులను వినియోగించాలని మంత్రి సూచించారు. మేడారం జాతర సందర్భంగా మంత్రులు, సిబ్బంది, పోలీసులతోపాటు వేలాది మందికి భోజనాలు అందించేందుకు కామారం నుంచి సేకరించిన ఆకులను ఉపయోగించినట్లు గుర్తుచేశారు. ఆకులు లభించే చెట్లను, తేనె ఉత్పత్తికి దోహదపడే అటవీ వనరులను సంరక్షించుకోవాలని సూచించారు. జిల్లాలో ఏయే ప్రాంతాల్లో ఎటువంటి అటవీ ఉత్పత్తులు లభిస్తున్నాయి, వాటితో ఎలాంటి వస్తువులు తయారు చేయవచ్చనే అంశాలపై అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం ఇద్దరు లేదా ముగ్గురు యువతకు అధ్యయన బాధ్యతలు అప్పగించి, స్థానిక వనరుల ఆధారంగా ఉపాధి అవకాశాలను గుర్తించాలని సూచించారు. మహిళలకు నైపుణ్య శిక్షణ అందిస్తున్న నిర్వాహకులను మంత్రి అభినందించారు. అనంతరం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి మంత్రి అనసూయ సీతక్క పదిమంది విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను, ఏటూరు నాగారం మండల పరిధిలోని 1,219 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఐటీడీఏ పరిధిలోని ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో తొలిసారిగా ఎంపిక చేసిన 11 ఉత్తమ పాఠశాలలకు సంబంధించిన అవార్డులను ఆయా ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, ఇన్‌చార్జి ఏపీఓ ప్రతాప్, గిరిజన సంక్షేమ శాఖ డీడీ జనార్ధన్, ఆత్మ కమిటీ చైర్పర్సన్ రఘు , డివిజన్ చైర్పర్సన్ రవీందర్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఈవీఎం గోదాం త్రైమాసిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు



**ములుగు జిల్లా సెప్టెంబర్03(మీడియా టుడే)**

ఈవీఎం గోదాంలో జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. గురువారం జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు ఆర్డీవో కార్యాలయ ఆవరణలోని ఈవీఎం గోదాంను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాం సీల్‌ను పరిశీలించారు. గోదాంలో భద్రపరిచిన ఈవీఎంలు, వీవీప్యాట్ల భద్రతా స్థితిని కలెక్టర్ పరిశీలించారు. గోదాంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, అగ్నిప్రమాదాల నివారణ కోసం ఏర్పాటు చేసిన ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, ఇతర భద్రతా పరికరాలను తనిఖీ చేశారు. అత్యవసర పరిస్థితులు తలెత్తిన సందర్భంలో అనుసరించాల్సిన భద్రతా చర్యలపై సంబంధిత సిబ్బందికి సూచనలు జారీ చేశారు. గోదాం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, భద్రతా రిజిస్టర్లు, సందర్శకుల నమోదు పుస్తకాలను పరిశీలించారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని భద్రతా సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు ఈవీఎంలు, వీవీప్యాట్ల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించేందుకు ప్రతి నెల గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోదాం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈవీఎంల భద్రత విషయంలో ఎటువంటి రాజీ లేకుండా 24 గంటలు భద్రతా ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేస్తున్నామని, గోదాంలోని భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ ఎం.డి. సలీం, డిప్యూటీ తహసీల్దార్ నితీష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ మనోహర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ముత్యాలమ్మ తల్లి నూతన విగ్రహాలకు జలాభిషేకం



**చిలుకూరు, సెప్టెంబర్ 3 ( మీడియా టుడే)–:**

నారాయణపురం, పాలేఅన్నారం గ్రామంలో ముత్యాలమ్మ తల్లి నూతన విగ్రహాల వద్దకు మహిళలు ప్రతి ఇంటి నుంచి జలబిందెలతో నీటిని తీసుకొచ్చి ముత్యాలమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో జలాభిషేకం చేశారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు,హోమాలు నిర్వహించి, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ప్రార్థించారు. మహిళలు జలబిందెలతో తరలివస్తుండడంతో ఆలయ పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

# ఘనంగా క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలు




**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 04:రామన్నపేట,ప్రతినిధి**

మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ లో గురువారం విద్యార్థులకు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు చిన్ని కృష్ణుడు,గోపికల వేషధారణలో హాజరై వేడుకలలో పాల్గొన్నారు. ఉట్లు కొట్టడం,ఆనంద తాండవం నృత్యాల తో అందరినీ ఆకట్టుకునే విధంగా వేడుకలలో పాల్గొన్నారు. అనంతరం పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఉట్ల ఉత్సవంలో విద్యార్థులు అందరూ ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి,ప్రిన్సిపాల్ బి.సురేష్,అకాడమిక్ డైరెక్టర్ జె.మణి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, మురళి,రషీద్,అలిం, ఉమారాణి,వినోద, పూనం,లావణ్య, ఆసియా,ఫారియా తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్లకు డిజిటల్ పంట నమోదుపై పలు సూచనలు

**డిజిటల్ సర్వే అప్పుడు రైతులు భాగస్వామ్యం అవ్వాలి -ఏవో సాయిశివ**

**మీడియా టుడే ఎర్రుపాలెం:**



గ్రామాలలో రైతులు పంటలను వేసిన తర్వాత క్షేత్రస్థాయిలో నిర్మించిన డిజిటల్ పంట సర్వే అప్పుడు తప్పనిసరిగా రైతులు భాగస్వామి కావాలని మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి సాయి శివ తెలిపారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని సఖినవీడు గ్రామంలో గురువారం క్షేత్రస్థాయిలో నిర్వహించిన డిజిటల్ పంట సర్వే ను మండల వ్యవసాయ అధికారి సాయి శివ పరిశీలించి వాలంటీర్లకు డిజిటల్ పంట నమోదుపై పలు సూచనలు చేశారు. గ్రామంలో ప్రతి కమతంలో రైతులు వేసిన పంటను త్వరితగతిన కచ్చితత్వంతో నమోదు చేయాలన్నారు. రైతులు వేసిన పంటలు రకాలు మరియు నీటి వనరుల వివరాలు తెలపడం ద్వారా పంట సర్వే ను సులభతరంగా పూర్తి చేయవచ్చు అని పేర్కొన్నారు. ఈ డిజిటల్ పంట సర్వే ద్వారా నమోదు చేసిన పంట వివరాలను పంటలు కొనుగోళ్లకు పంట నష్టపరిహారం, రైతు రుణమాఫీ వంటి వివిధ ప్రభుత్వ పథకాలు అందించడానికి ఈ కీలక ప్రక్రియ ప్రామాణికంగా తీసుకుంటారని తెలిపారు. ఈ క్రమంలో రైతులు కావలసిన వాతావరణ సమాచారం మరియు వివిధ పంటలలో అవసరమైన సూచనలు సలహాలు అందించడానికి ఈ డిజిటల్ పంట సర్వే ఎంతో దోహదపడుతుందని వెల్లడించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి నాగిని నాగసాయి, వాలంటీర్ రేళ్ళచెర్ల దినేష్ ,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనకు ఘనంగా సంబరాలు

**మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆలం పల్లి జానయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు**

**--- ఉత్సాహంగా పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు**



**త్రిపురారం సెప్టెంబర్ 3 మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)**

త్రిపురారం మండల కేంద్రం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 1,000 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా త్రిపురారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆలం పల్లి జానయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను నాయకులు కొనియాడారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు, మండల అధ్యక్షుడు అల్లంపల్లి జానయ్య మాజీ ఎంపీపీ అనుముల శ్రీనివాసరెడ్డి మాజీ మండల అధ్యక్షుడు ముడిమళ్ళ బుచ్చిరెడ్డి జిల్లా నాయకులు మర్ల చంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు నర్సి పోతన పైన రవి మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని 1,000 రోజుల పాలన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.

# కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించిన చిన్నారులు**



**మంథని, సెప్టెంబర్ 03 (మీడియా టుడే)**

శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం మంథని పట్టణంలోని కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో అలరించారు.విద్యార్థులు శ్రీకృష్ణుని జీవిత విశేషాలను, గోపికలతో ఆయన బాల్య లీలలను ప్రదర్శిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారుల ఆటపాటలు సాంస్కృతిక నృత్యాలు, వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించగా అందులో చిన్ని కృష్ణులు పాల్గొని ఉట్టి కొట్టారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ శ్రీకృష్ణుని బోధనలు, ధర్మం, సత్యం, ప్రేమ, కర్తవ్యనిష్ఠ వంటి విలువలను విద్యార్థులు జీవితంలో ఆచరించాలని సూచించారు. ఈవేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నారాయణ స్కూల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**నిజామాబాద్ ( మీడియా టుడే ) సెప్టెంబర్ 03...**

నిజామాబాద్ సుభాష్‌నగర్‌లోని నారాయణ స్కూల్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజీఎం సూర్యవంశీ శివాజీ హాజరై వేడుకలను ప్రారంభించారు.శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధాదేవి వేషధారణలో ముస్తాబై అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారుల శ్రీకృష్ణ--రాధా వేషధారణలతో పాఠశాల ప్రాంగణం ఆధ్యాత్మికత, ఆనందోత్సాహాలతో కళకళలాడింది.ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా "ఉట్టి కొట్టడం" కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని,శ్రీకృష్ణుని బాల్య లీలలను గుర్తుచేస్తూ ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. విద్యార్థుల కేరింతలు, చప్పట్లతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.ఉట్టి కొట్టడం ద్వారా శ్రీకృష్ణుని బాల్యంలోని చిలిపి చేష్టలు, గోకులంలోని ఉత్సవ వాతావరణాన్ని విద్యార్థులకు పరిచయం చేశారు.

విద్యార్థులు శ్రీకృష్ణుని జీవిత విశేషాలు,బాల్య లీలలు,ధర్మ పరిరక్షణలో ఆయన పాత్రను వివరిస్తూ వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. అలాగే శ్రీకృష్ణుని బోధనలు, భగవద్గీత సందేశం, సత్యం,ధర్మం, కర్తవ్యనిష్ఠ,ప్రేమ, మానవతా విలువల ప్రాధాన్యతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.ముఖ్య అతిథి ఏజీఎం సూర్యవంశీ శివాజీ పాల్గొని మాట్లాడుతూ... శ్రీకృష్ణుని జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. విద్యార్థులు భగవద్గీతలోని కర్తవ్యబోధ,ధైర్యం, ఏకాగ్రత,నైతిక విలువలను తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను చిన్నారులకు పరిచయం చేస్తూ పండుగలను విద్యార్థులతో కలిసి నిర్వహించడం అభినందనీయమన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ జి. చందన మాట్లాడుతూ... శ్రీకృష్ణ జన్మాష్టమి వంటి పర్వదినాలను విద్యార్థులతో కలిసి జరుపుకోవడం ద్వారా వారిలో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఉట్టి కొట్టడం వంటి సంప్రదాయ కార్యక్రమాలు పిల్లల్లో ఐక్యత, ఉత్సాహం, సమన్వయం,టీమ్ స్పిరిట్‌ను పెంపొందించడంతో పాటు మన పూర్వీకుల సంస్కృతి, సంప్రదాయాలను వారికి చేరువ చేస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జి.చందన, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. శ్రీకృష్ణ--రాధా వేషధారణలు, సాంస్కృతిక ప్రదర్శనలు, బిప్రత్యేకంగా నిర్వహించిన ఉట్టి కొట్టడం కార్యక్రమం అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి.భక్తి,సంప్రదాయం, సంస్కృతి, చిన్నారుల ఉత్సాహం కలగలిపిన ఈ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఆనందోత్సావాల మధ్య ఘనంగా నిర్వహించారు.

# ప్రజా ప్రభుత్వం లో విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత

**శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**



**భూపాలపల్లి/శాయం పేట మీడియా టుడే సెప్టెంబర్3**

శాయంపేట మండల కేంద్రంలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో కలిసి అల్పాహారాన్ని పరిశీలించి,వారికి అందుతున్న ఆహారం నాణ్యతపై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. విద్యను మరింత పటిష్టం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంను ప్రవేశపెట్టి, ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పేద విద్యార్థులు ఆకలితో పాఠశాలకు రాకుండా ఉండేందుకు ప్రభుత్వం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని, విద్యార్థుల సంక్షేమాన్ని తల్లిదండ్రుల బాధ్యతగా భావించి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతో ందని అన్నారు.ంాష్ట్రవ్యా ప్తంగా విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ 11 వేల మంది ఉపాధ్యాయులను నియమించిందని ,దేశంలోనే ఆదర్శవంతమైన విధంగా బ్రేక్‌ఫాస్ట్ పథకం, మధ్యాహ్న భోజన పథకాలను అమలు చేస్తూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తోందని తెలిపారు.శ్యాంపేట మండలంలోని 27 పాఠశాలలు, ఒక జూనియర్ కళాశాలలో మొత్తం 922 మంది విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, నూతన భవనాల నిర్మాణం, డిజిటల్ విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు,పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక నిధులు వంటి కార్యక్రమాల ద్వారా విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం పాఠశాల భవనాల మరమ్మతులు చేపట్టడంతో పాటు ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేస్తూ విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తోందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారనే విషయానికి అనేక ఉదాహరణలు ఉన్నాయని,బీసీ వెల్ఫేర్ శాఖ కార్యదర్శి సైదులు కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఉన్నతాధికారిగా ఎదిగారని గుర్తుచేశారు.కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలని కోరారు.అనంతరం పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించి విద్యార్థినులతో మాట్లాడారు. వారి విద్యా పురోగతి, అవసరాల గురించి తెలుసుకుని ఉపాధ్యాయులతో చర్చించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, విద్యార్థినులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# భారీ ట్రాక్టర్ ర్యాలీతో బిఆర్ఎస్ రైతు నిరసన

**వంద రోజుల్లో హామీలన్నారు.. వెయ్యి రోజులు దాటినా ఆచరణ ఏదీ?**





**మీడియా టుడే ఎర్రుపాలెం:**

ఎన్నికల సమయంలో హామీల వర్షం కురిపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చాక రైతులు, యువత, మహిళలు, విద్యార్థులు, కార్మికులు, వృద్ధులు ఇలా అన్ని వర్గాలను విస్మరించిందని మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ తీవ్రంగా విమర్శించారు. రైతుల సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు రైతు నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఎర్రుపాలెం మండల బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం మామునూరులో భారీ రైతు నిరసన కార్యక్రమం నిర్వహించారు. రైతులు పెద్ద సంఖ్యలో ట్రాక్టర్లతో ర్యాలీగా తరలివచ్చి నిరసనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గూడూరు రమణారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో కమల్‌రాజ్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆరు హామీల కార్డును ప్రజలకు అందించి, దానిని భద్రంగా దాచుకోవాలని చెప్పారని గుర్తుచేశారు. రూ.100 స్టాంప్ పేపర్‌పై హామీలు రాసి ఇస్తామని చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. హామీలను అమలు చేయకపోవడంతో ఆ హామీ కార్డు ఇప్పుడు 'కాంగ్రెస్ బాకీ కార్డు'గా మారిందని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎంత బాకీ ఉందో బీఆర్ఎస్ శ్రేణులు ప్రతి గ్రామంలో ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ప్రతి కాంగ్రెస్ నాయకుడిని హామీల అమలుపై నిలదీసి.. ప్రజలకు రావాల్సిన బాకీని అడిగి వసూలు చేసుకునేలా ప్రజలను చైతన్య పరచాలన్నారు.పుట్టిన బిడ్డకు అందాల్సిన కేసీఆర్ కిట్ నుంచి విద్యార్థులకు ఫీజు కార్డులు, యువతులకు స్కూటీలు, వివాహమైన మహిళలకు రూ.1.16 లక్షలకు అదనంగా తులం బంగారం, ఆసరా పింఛన్లను రూ.4 వేలకు, దివ్యాంగుల పింఛన్లను రూ.6 వేలకు పెంచుతామని కాంగ్రెస్ హామీలు ఇచ్చిందని పేర్కొన్నారు. రైతులకు రూ.15 వేలు, రైతు కూలీలకు రూ.15 వేలు, ఆటో కార్మికులకు రూ.10 వేలు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు.కేసీఆర్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను సైతం ప్రస్తుత ప్రభుత్వ అభివృద్ధిగా స్థానిక ఎమ్మెల్యే చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని కమల్‌రాజ్ ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో పూర్తయిన పనులకు ఇప్పుడు కొత్త రంగులు అద్దుతూ తమ ఖాతాలో వేసుకోవడం తప్ప.. కొత్తగా ప్రజలకు కనిపించే అభివృద్ధి ఏమి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాల్సిన ప్రభుత్వం.. హామీలను పక్కనపెట్టి కాలయాపన చేయడం దారుణమన్నారు.వంద రోజుల్లో హామీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం.. నేటికి వెయ్యి రోజులు పూర్తయినా హామీల అమలు పూర్తిస్థాయిలో జరగలేదని విమర్శించారు.ఇక ప్రజలను మోసం చేయడం సాధ్యం కాదని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి అండగా బీఆర్ఎస్ నిలుస్తుందని, ప్రభుత్వం స్పందించే వరకు ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని కమల్‌రాజ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శీలం కవిత, మండల కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి,సర్పంచ్ లు శీలం రామకోటారెడ్డి, వేల్పుల బెంజిమెన్,కొల్లు శ్రీనివాసరావు,మండల నాయకులు గూడూరు రమణారెడ్డి, శేగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కుడుముల మల్లికార్జున రెడ్డి,బొర్ర నరసింహారావు,యరమల కృష్ణారెడ్డి,కోట శ్రీనివాసరావు, సంక్రాంతి కృష్ణారావు,షేక్ బహదూర్ ఖాన్,, బ్రహ్మానందరెడ్డి, వెంకటనర్సిరెడ్డి ,తిరుపతిరావు, ,సీతారామిరెడ్డి,పూర్ణారెడ్డి, మల్లారపు బాలాజీ,ఎ ెంకటేశ్వరావు,రైతులు, టిఆర్ఎస్‌కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలన

# విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ), సెప్టెంబర్ 3:**

కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల ప్రజా పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 15 జీహెచ్ఎంసీ డివిజన్లు, రెండు మండలాల్లో విజయోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.గురువారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి డివిజన్, మండలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రెస్‌మీట్లు నిర్వహించడంతో పాటు బైక్ ర్యాలీలు, ప్రజా సమావేశాలు చేపట్టాలని కోరారు. కాంగ్రెస్ జెండాలతో కార్యకర్తల భాగస్వామ్యంతో 1000 రోజుల పాలన విజయోత్సవాలను నిర్వహించాలని తెలిపారు.రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, పేద కుటుంబాల కోసం ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజలకు వివరించాలని లక్ష్మారెడ్డి సూచించారు. ప్రతి బూత్ స్థాయిలో ప్రజలతో సమావేశాలు నిర్వహించి సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ఆయన విమర్శలు చేశారు. ప్రజల చేత ఎన్నికైన ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ దాదాపు 1000 రోజులుగా అసెంబ్లీకి హాజరుకాకుండా, ప్రజలకు అందుబాటులో లేకుండా ఉండటం సమంజసం కాదని అన్నారు. ప్రజా సమస్యలపై పనిచేయలేకపోతే, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండలేకపోతే కేసీఆర్ తన పదవికి రాజీనామా చేసి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందని లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని 15 జీహెచ్ఎంసీ డివిజన్లు, రెండు మండలాల్లో పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి ప్రభుత్వ 1000 రోజుల పాలన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ప్రధాన కార్యక్రమాలు**



రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే ఎల్‌పీజీ సిలిండర్, గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు.అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఐటీఐల ఆధునీకరణ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, ప్రభుత్వ విద్యా మరియు వైద్య రంగాల బలోపేతం, మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రోత్సాహం వంటి కార్యక్రమాలను కూడా ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు.రోడ్లు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టులు, హైదరాబాద్ మెట్రో విస్తరణ, అర్బన్ డెవలప్‌మెంట్, మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీ, స్పోర్ట్స్ సిటీ, పెట్టుబడులు--పారిశ్రామిక అభివృద్ధి, పర్యాటక రంగం, సామాజిక న్యాయ కార్యక్రమాలు, తెలంగాణ రైజింగ్--2047 విజన్ వంటి అంశాలను కూడా ప్రభుత్వ విజయాలుగా కాంగ్రెస్ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లనున్నాయి.

# ఎక్సైజ్ శాఖలో ఇన్స్పెక్టర్లు

**ఎట్టకేలకు అర్బన్ సీఐ స్వప్న సొంత జిల్లాకు**

**ఫలించిన బదిలీ యత్నాలు...**




**నిజామాబాద్ ( మీడియా టుడే ) సెప్టెంబర్ 03...**

నిజామాబాద్ ఎక్సైజ్ శాఖలో లో మరో సారి బదిలీ లు అయ్యాయి ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలకు బదిలీలు జరిగాయి.ఈ మేరకు ఉన్నతాధికారుల ఉత్తర్వులు బుధవారం వెలువడ్డాయి. నిజామాబాద్లో ఎక్సైజ్ ఎస్హెచ్ఓ పని చేస్తున్న ఇన్స్పెక్టర్ స్వప్నను వరంగల్ అర్బన్కు బదిలీ చేయగా..ఆమె స్థానంలో సిద్దిపేట డిపిఎఫ్ ఎహెచ్వ్ సరితను నిజామాబాద్ కు బదిలీ చేశారు.అలాగే ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ వెంకటేషు మెదక్ కు,మరో ఇన్స్పెక్టర్ బాలకిషన్ను ఖమ్మం జిల్లా మధిరకు బదిలీ చేశారు. నిజామాబాద్ లో ఎస్ఐగా పనిచేస్తున్న మల్లేష్ను ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.నిజామాబాద్ అర్బన్ సీఐ స్వప్న సుదీర్ఘ కాలంగా పనిచేసారు.సమర్థవంతంగా పనిచేసారు అనేక వివాదాలు ఎదుర్కున్నారు. కొందరు కానిస్టేబుల్ ఆమె లక్ష్యంగా చేసుకొని తెరవెనుక ఉండి అనేక వివాదాలు సృష్టించారు.దీనితో సొంత జిల్లాకు వెళ్ళడానికి గత రెండు నెలలుగా ఉన్నతాధికారుల చుట్టూ తిరుగుతున్నారు.ఎట్టకేలకు ఆమె అర్జీ ని అంగీకరించి సొంత జిల్లాకు పోస్టింగ్ ఇచ్చారు.

## పంటపొలాల్లో డిజిటల్ సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**మీడియా టుడే ప్రతినిధి వరంగల్ జిల్లా, సెప్టెంబర్ 3:**
వరంగల్ జిల్లాలో పంటల వివరాలను కచ్చితంగా నమోదు చేసేందుకు పంటపొలాల్లో నిర్వహిస్తున్న డిజిటల్ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఐఏఎస్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.సంగెం మండలం రామచంద్రాపురం,దుగ్గొండి మండలం నాచినపల్లి, గిర్నిబావి గ్రామాల్లోని పంటపొలాలను సందర్శించిన కలెక్టర్, అక్కడ జరుగుతున్న డిజిటల్ సర్వే తీరును పరిశీలించారు. పంటల వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులు సాగు చేస్తున్న పంటలు, వాటి విస్తీర్ణం తదితర వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, డిజిటల్ సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితమైన వివరాలను నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.పంటల డిజిటల్ సర్వే ద్వారా వ్యవసాయానికి సంబంధించిన సమగ్ర సమాచారం అందుబాటులోకి వస్తుందని, రైతులకు ప్రభుత్వ పథకాల అమలులో ఈ వివరాలు ఉపయోగపడతాయని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంలో ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్ రావు,డిబిసిడిఓ పుష్పలత,సంబంధిత శాఖల అధికారులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## హుస్నాబాద్ ఆల్ఫోర్స్ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**కృష్ణుడు, రాధ వేషధారణలో చిన్నారుల సందడి**

**ఉట్టి కొట్టి సంబరాలు చేసుకున్న విద్యార్థులు**

**విద్యార్థుల్లో సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యం**



**సిద్దిపేట జిల్లా మీడియా టుడే బ్యూరో సెప్టెంబర్ 3**
హుస్నాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధాదేవి వేషధారణల్లో ముస్తాబై సందడి చేశారు. చిన్నారుల కృష్ణ, రాధ వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణుడి బాల్య లీలలను ప్రదర్శిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు.శ్రీకృష్ణుడి వేషధారణలో విద్యార్థులు ఉట్టిని కొట్టి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక వాతావరణం నెలకొంది. విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు పండుగల విశిష్టతను తెలియజేయడం కోసం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను కూడా తెలుసుకోవడం ఎంతో అవసరమని, పండుగల సందర్భంగా నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలు చిన్నారుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు.వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మాందాపూర్ పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారుల సందడి**

**జగదేవ్ పూర్ :సెప్టెంబర్3,(మీడియా టుడే)**



జగదేవపూర్: మండలంలోని మాందాపూర్ ఎంపీపీఎస్ పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో ముస్తాబై, నృత్యాలతో అందరినీ ఆకట్టుకున్నారు. పాఠశాల ఆవరణలో చిన్నారుల సందడితో పండుగ వాతావరణం నెలకొంది.అనంతరం విద్యార్థులంతా కలిసి ఉట్టి కొట్టి కృష్ణాష్టమి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి మాట్లాడుతూ శ్రీకృష్ణాష్టమి పండుగ విశిష్టత, శ్రీకృష్ణుడి జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిరణ్, అనిత పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

## రాష్ట్రస్థాయి శిక్షణకు దేగాం సర్పంచ్

**భైంసా సెప్టెంబరు 3 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**



రాష్ట్రస్థాయి మహిళా సర్పంచ్‌ల శిక్షణ కార్యక్రమానికి నిర్మల్ జిల్లా నుంచి దేగాం గ్రామ సర్పంచ్ సిరం సుష్మారెడ్డి ఎంపికయ్యారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మూడు రోజుల శిక్షణ శిబిరానికి వారు హాజరయ్యారు. గ్రామీణ పరిపాలన, పంచాయతీ రాజ్ వ్యవస్థ, గ్రామాభివృద్ధి తదితర అంశాలపై శిక్షణ పొందారు.శిక్షణలో భాగంగా రాష్ట్రంలోని పలువురు మహిళా సర్పంచ్‌లతో కలిసి పంచాయతీరాజ్ కమిషనర్ దివ్యను కలిశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో సర్పంచ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను వారు దృష్టికి తీసుకెళ్లారు. శిక్షణను విజయవంతంగా పూర్తిచేసిన సుష్మారెడ్డికి అధికారులు శిక్షణ ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.రాష్ట్రస్థాయి శిక్షణకు తనను ఎంపిక చేసిన అధికారులకు సర్పంచ్ సుష్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ వారిని అభినందించి శాలువాతో సత్కరించారు. శిక్షణలో పొందిన జ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజలకు మెరుగైన పాలన అందించడంతోపాటు గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

# కాంగ్టి మండల సర్వసభ్య సమావేశం పాల్గొన్న గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**నారాయణఖేడ్ నియోజకవర్గం**
కాంగ్టి మండల పరిషత్ కార్యాలయంలో ఈరోజు కాంగ్టి మండల సర్వసభ్య సమావేశంలో గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డా. పట్లోళ్ల సంజీవరెడ్డి గారు పాల్గొని, మండలంలోని గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై సంబంధిత అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు.కాంగ్టి మండలంలో నీటి సమస్య ఎక్కువగా ఉండేదని, కానీ మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ సమస్య అధికారుల సమన్వయం తో నీటి సమస్య తీరిందని ఇక ముందు కూడా తాండా/గ్రామాల్లో తాగునీటి కొరత లేకుండా చూడాలని ఎమ్మెల్యే నీటి శాఖ అధికారులకు సూచించారు. మిషన్ భగీరథ అమలు, పైప్‌లైన్/ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్వహణ, కనెక్షన్ల పెండింగ్‌ను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.గ్రామాల్లో స్థిరమైన విద్యుత్ సరఫరా, లో-వోల్టేజ్ సమస్యలు, బిల్లింగ్/కనెక్షన్ అంశాలపై విద్యుత్ శాఖ అధికారులు తక్షణం స్పందించాలని సూచించార .మండలంలోని అంతర్గత రోడ్లు, గ్రామాల అనుసంధానం, పనుల నాణ్యతపై ఇంజినీరింగ్/పంచాయతీ రాజ్ శాఖ అధికారులు పర్యవేక్షణ పెంచాలని ఎమ్మెల్యే కోరారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయ కొరత, ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది/మందుల కొరత తదితర అంశాలను సంబంధిత శాఖల అధికారులు ప్రాధాన్యంగా పరిష్కరించాలని దిశానిర్దేశం ఇచ్చారు. అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, నిర్మాణ పురోగతి, పెండింగ్ ఇళ్ల జాబితా సిద్ధం చేసి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని హౌసింగ్/రెవెన్యూ అధికారులకు సూచించారు. అవసరమైనచోట గ్రామస్థాయిలో అర్హత జాబితాలు, పారదర్శకత పాటించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులే గ్రామాల అభివృద్ధికి ముందడుగు వేయాలని, అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యలను త్వరితంగా పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారుగ్రామాల్లోని సమస్యలను సర్పంచులు నేరుగా అధికారుల దృష్టికి, అవసరమైనచోట ఎమ్మెల్యే కార్యాలయ దృష్టికి తీసుకురావాలని, తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని డా. సంజీవరెడ్డి హామీ ఇచ్చారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు ఆత్మ కమిటీ చైర్మన్ వినోద్ పాటిల్, మండల ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి గారు, మండలం ఉన్నతాధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు సర్పంచ్లు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

# దొంతికి ఈసారైనా మంత్రి పదవి దక్కేనా

**.మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ క్యాడర్ కు అండగా నిలిచిన దొంతి**

**. అధికారంలోకి వచ్చాక మొండి చేయి చూపిన అధిష్టానం.. -.మంత్రివర్గ విస్తరణలో చాన్స్ కోసం దొంతి ప్రయత్నాలు ఫలించేనా!?**

**జిల్లా మంత్రి బర్తరఫ్ తో లైన్ క్లియర్ అయినట్లేనా -.నియోజకవర్గ ఆవిర్భావం నుండి మంత్రి పదవికి నోచుకోని నర్సంపేట**



**మీడియా టుడే ప్రతినిధి వరంగల్ జిల్లా, సెప్టెంబర్ 3**
అధికారంలో ఉన్నా, లేకున్నా కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీ క్యాడర్ కు అండగా నిలుస్తూ, అధికారంలో లేనప్పుడు పదవుల ఆశ చూపినా పార్టీ మారకుండా గత మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బలమైన నేతగా నిలిచిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో చోటు దక్కేనా అంటూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ..మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ క్యాడర్ కు అండగా నిలిచిన దొంతి తన స్వగ్రామమైన చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామ సర్పంచ్ గా, డిసిసిబి చైర్మన్ గా, రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ లో బలమైన నేతగా ఎదిగారు. 2014లో తనకు పార్టీ అధిష్టానం టికెట్ ఇవ్వకుండా మొండి చెయ్యి ఇవ్వడంతో స్వతంత్ర అభ్యర్థిగా ఆటో గుర్తుపై పోటీ చేసి టిఆర్ఎస్ అభ్యర్థి పై అత్యధిక మెజార్టీతో గెలిచి రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపుమేరకు తిరిగి కాంగ్రెస్ లో కి వచ్చి 2018లో టిఆర్ఎస్ అభ్యర్థిపై పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత 2023లో ఎమ్మెల్యేగా గెలిచి రెండోసారి ఎమ్మెల్యే అయ్యారు....మంత్రివర్గ విస్తరణలో చాన్స్ కోసం దొంతి ప్రయత్నాలు ఫలించేనా!? తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండవసారి మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి కోసం మాధవరెడ్డి ఢిల్లీకి చేరుకొని అగ్ర నేతలతో మంతనాలు జరుపుతున్నారు. పార్టీలోని ముఖ్య నాయకులు నర్సంపేట నియోజకవర్గం తో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న మాధవ్ రెడ్డి అభిమానులు, కార్యకర్తలు మంత్రికి పదవి ఇవ్వాలంటూ పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నారు.జిల్లా మంత్రి మంత్రి బర్తరఫ్ తో లైన్ క్లియర్ అయినట్లేనా జిల్లా కేంద్రమంత్రి కొండా సురేఖ బర్తరఫ్ కావడం, రెండవసారి మంత్రివర్గ విస్తరణ కు పార్టీ అధిష్టానం కసరత్తులు చేస్తుండడంతో ఈసారి ఎలాగైనా దొంతికి మంత్రి పదవి దక్కుతుందన్న ఆశాభావాన్ని ఆ పార్టీ నాయకులు వ్యక్తం చేస్తున్నారు...నియోజకవర్గ ఆవిర్భావం నుండి మంత్రి పదవికి నోచుకోని నర్సంపేట 1957 లో నియోజకవర్గం ఏర్పడిన వాటి నుంచి నేటి వరకు నర్సంపేటకు మంత్రి పదవి దక్కకపోవడం ఈ ప్రాంత ప్రజలకు చిరకాల కోరికల మారింది. గతంలో పెద్ది సుదర్శన్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పెద్దికి మంత్రి పదవి వస్తుందని అందరూ అనుకున్నప్పటికీ అది నెరవేరలేదు. 2023లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏర్పాటు చేసిన మంత్రి వర్గంలో తనకు మంత్రి పదవి రాకపోవడంతో దొంతి మాధవరెడ్డి కొంత నిరాశకు గురైనట్లు తెలిసింది. ఈసారి మంత్రివర్గ విస్తరణలో దొంతికి చోటు దక్కితే కాంగ్రెస్ పార్టీ నాయకులతోపాటు నియోజకవర్గం ప్రజల చిరకాల మంత్రి పదవి కోరిక నెరవేరి ఈ ప్రాంత మరింత అభివృద్ధికి అవకాశాలు మెరుగుపడనున్నాయి.

# అంగన్వాడీ టీచర్లపై అధికారుల ఒత్తిడి తొలగించాలి

**పెండింగ్‌లో ఉన్న BLO పారితోషికాన్ని వెంటనే చెల్లించాలి -- చిరంజీవి**



మానూర్.అంగన్వాడీ టీచర్లకు కేటాయించిన దూూ విధుల విషయంలో అధికారుల ఒత్తిడిని వెంటనే తొలగించాలని, పెండింగ్‌లో ఉన్న దూూ పారితోషికాన్ని తక్షణమే చెల్లించాలని ట్రేడ్ యూనియన్ కోఆర్డినేషన్ సెంటర్ (ఖజజ) ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రం అందజే శారు.ఈ సందర్భంగా ఖజజ నాయకులు చిరంజీవి మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు తమ విధులతో పాటు దూూ బాధ్యతలను కూడా నిర్వహిస్తున్నారని, అయినప్పటికీ వారికి రావాల్సిన పారితోషికం ఇంకా పెండింగ్‌లో ఉండటం బాధాకరమన్నారు. దూూ విధులు నిర్వహించే అంగన్వాడీ టీచర్లపై ఎలాంటి అనవసర ఒత్తిడి లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.గ్రామాల్లో దూూలు విధులు నిర్వహించే సమయంలో ప్రజలు కూడా సహకరించే విధంగా అధికారులు అవగాహన కల్పించాలని, వారికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ట్రైనర్ కలెక్టర్ ప్రతిభ శేఖర్ మాట్లాడుతూ గ్రామాల్లో దూూలకు ఎవరైనా ఇబ్బందులు కలిగిస్తే వారిపై చట్టపరమైన, శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంగన్వాడీ టీచర్ల న్యాయమైన సమస్యలను కూడా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వీ=ూ విద్యాసాగర్, రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కు చెందిన గోపాల్, కాజా శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అలాగే దూూ విధుల్లో ఉన్న అంగన్వాడీ టీచర్లు వినకుమారి, పూలమ్మ, లక్ష్మి, లలిత, శశికళ, శోభ, సునీత, శైలజ తదితరులు పాల్గొన్నారు

# కొమ్మాలలో పోచమ్మ తల్లి బోనాల జాతర వైభవం

**భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు-పోతరాజుల విన్యాసాలతో ఆకట్టుకున్న వేడుకలు**

**నాగరాజు,గీసుకొండ,మీడియా టుడే, సెప్టెంబర్ 03**
మండలంలోని కొమ్మాల గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల పండుగను గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ కన్నెబోయిన యమున--ప్రవీణ్ దంపతుల ఆధ్వర్యంలో ఆలయాన్ని అందంగా ముస్తాబు చేసి, పోచమ్మ బోనాల ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు ఎత్తుకుని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. పోతరాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్లు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.పోచమ్మ తల్లితో పాటు ఎల్లమ్మ తల్లికి కూడా ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. సంప్రదాయాలను పాటిస్తూ కోళ్లు, గొర్రెలను సమర్పించి అమ్మవార్లను దర్శించుకున్నారు .ఆలయంలో పూజారులు సావిత్రి, కళమ్మ, అరుణ, హేమలత లు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి.బోనాల పండుగ సందర్భంగా కొమ్మాల గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు ఐకమత్యంతో ఉత్సవాల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలం దరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ఆకాంక్షించారు.భక్తి శ్రద్ధల మధ్య పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు వైభవంగా, ప్రశాంతంగా ముగిశాయి.

# వీధి వ్యాపారులకు బ్యాంకు రుణాలపై ప్రత్యేక అవగాహన



**నిర్మల్ జిల్లా: భైంసా: (మీడియా టుడే) సెప్టెంబర్ 03, 2026**
వీధి వ్యాపారులను ఆర్థికంగా బలోపేతం చేసి, వారికి చేయూత అందించేందుకు అమలు చేస్తున్న లోక్ కళ్యాణ్ మేళా కు సంబంధించి భైంసా మున్సిపల్ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెప్టెంబర్ 1 నుండి 30, 2026 వరకు దేశవ్యాప్తంగా ప్రత్యేక స్వనిధి ప్రచారం, లోక్ కళ్యాణ్ మేళా మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పురపాలక సంఘ పరిధులలోనూ, వివిధ బ్యాంక్ శాఖలలోనూ అర్హులైన వీధి వ్యాపారులకు బ్యాంక్ రుణాలు అందించడమే ధ్యేయంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. వీధి వ్యాపారాలను మరింత విస్తరించుకోవడానికి అలాగే ఆర్థిక... స్వావలంబన సాధించడానికి ప్రభుత్వం అందిస్తున్న ఈ స్వనిధి పథకం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి వీధి వ్యాపారి ఈ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు కుమార్, నరేష్ బాబు, ప్రియమ్ జీత్ సింగ్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు

# దేవనగర్‌లో బీజేపీలో చేరిన పది మంది యువకులు



**మల్లంపల్లి, సెప్టెంబర్ 3 ( మీడియా టుడే )**
భారతీయ జనతా పార్టీ మల్లంపల్లి మండల అధ్యక్షుడు బైకాని మహేందర్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో దేవనగర్ గ్రామానికి చెందిన పది మంది యువకులు బీజేపీలో చేరారు. మండల ఉపాధ్యక్షుడు గూడెల్లి కొమురెల్లి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన యువకులకు ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, మల్లంపల్లి మండల ఇన్‌చార్జి కృష్ణాకర్‌రావు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మండల సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. వెయ్యి రోజుల ప్రజాపాలన పేరుతో రాష్ట్ర బడ్జెట్‌ను పలు రకాల స్కామ్‌లకు వేదికగా మారుస్తున్నారని విమర్శించారు. మహిళలకు నెలకు రూ. 2,500, వృద్ధులు, బీడీ కార్మికులకు రూ. 4,000, దివ్యాంగులకు రూ. 6,000 పెన్షన్, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద ఆడబిడ్డల వివాహానికి తులం బంగారం, విద్యార్థులకు స్కూటీలు, నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, రైతు భరోసా, రుణమాఫీ, విద్యా భరోసా కార్డు, ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ. 12,000, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు కూలీలకు ఉపాధి హామీ తదితర హామీలను ప్రభుత్వం అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్ర మంత్రులు పాలనపై దృష్టి పెట్టకుండా అవినీతి, కుంభకోణాలపై దృష్టి సారిస్తున్నారని బలరాం విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. దేవనగర్ బూత్ కమిటీ నియామకంపార్టీలో చేరిన బొమ్మర వేణి అజయ్ను దేవనగర్ గ్రామ బూత్ కమిటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా నియమించారు. బూత్ ఉపాధ్యక్షుడిగా రాచర్ల వరుణ్, ప్రధాన కార్యదర్శిగా ముక్కామల రంజిత్ ను నియమించారు. బీజేపీలో చేరిన వారిలో గాదర వేణ, రజనీకాంత్, ఉప్పు చారి, దండిగా శ్రీధర్, గూడెల్లి హరీష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, జిల్లా కోశాధికారి గంగిశెట్టి రాజకుమార్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు దండిగా వెంకన్న, మండల ఉపాధ్యక్షులు మచ్చిక రవి గౌడ్, బండి బాబు, జనరల్ సెక్రటరీ ఎండిగా రాజు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు మామిడి శెట్టి రాజేందర్, సీనియర్ నాయకులు బొమ్మరాతి సారన్న, కాగితేజు చంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వెయ్యి రోజుల ప్రజా పాలన విజయోత్సవాలు

**హుజూర్ నగర్, సెప్టెంబర్ 02: మీడియా టుడే.**




హుజూర్‌నగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గెల్లి రవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇస్తూ సాగుతున్న కాంగ్రెస్ ప్రజా పాలనకు వెయ్యి రోజుల మైలురాయి సందర్భంగా పట్టణంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయోత్సవాలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, రైతు సంక్షేమం, మహిళలకు అండగా నిలిచే కార్యక్రమాలు, పేదలకు ఇళ్లు, ఉచిత విద్యుత్, సన్నబియ్యం, రూ. 500కే గ్యాస్ వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలను నాయకులు వివరించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు భరోసా పెరిగింది. ప్రభుత్వంపై నమ్మకం పెరిగింది...అభివృద్ధి పనులు వేగం పుంజు కున్నాయి. సంక్షేమ పథకాలతో పేద కుటుంబాలకు అండ లభిస్తోంది. నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కృషి, పట్టణ అభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధుల కృషిని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. వెయ్యి రోజుల ప్రజా పాలన సందర్భంగా పట్టణంలో నెలకొన్న ఉత్సాహం చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వంగా నిలిచిందని స్పష్టమవుతోంది. వెయ్యి రోజులు -- ప్రజల కోసం నిరంతర పాలన. అభివృద్ధి బాటలో హుజూర్‌నగర్‌సంక్షేమమే లక్ష్యం -- ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వ బలం. వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రజా పాలన -- ముఖ్య సాధనలుమహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం. ?500కే గ్యాస్ సిలిండర్ అందించే పథకం. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, గృహజ్యోతి పథకం ద్వారా, రైతు భరోసా ద్వారా రైతులకు పెట్టుబడి సాయం. రైతు రుణమాఫీ ద్వారా అన్నదాతలకు ఆర్థిక ఉపశమనం. సన్న వడ్లకు క్వింటాల్‌కు ?500 బోనస్ అందిస్తూ రైతులకు ప్రోత్సాహం. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు ఇళ్ల నిర్మాణానికి సహాయం. రాజీవ్ యువ వికాసం వంటి కార్యక్రమాల ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలకు ప్రోత్సాహం. ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగులకు అవకాశాలు కల్పించేందుకు చర్యలు. మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రోత్సాహం, ఆర్థిక సాధికారతకు చర్యలు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి, విద్యా ప్రమాణాల మెరుగుదలకు చర్యలు. వైద్య రంగంలో మౌలిక వసతుల బలోపేతం, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు. యువత, విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యత. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా పాలనను మరింత చేరువ చేయడం. అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తూ పట్టణాలు, గ్రామాల్లో మౌలిక వసతుల మెరుగుదల. సంక్షేమం -- అభివృద్ధిని సమన్వయం చేస్తూ ప్రజలకు భరోసా కల్పించే పాలన.

# రైతులంతా క్రాప్ సర్వేలో పంటల వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**నిర్మల్ జిల్లా: సారంగాపూర్ మండలం (మీడియా టుడే) సెప్టెంబర్ 03, 2026**
రైతుల సమక్షంలోనే క్షేత్రస్థాయిలో పంటల వివరాల నమోదుఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా సర్వే పూర్తి చేయాలిజిల్లాలోని రైతులందరూ తమ సాగు, పంటల వివరాలను క్రాప్ సర్వేలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా స్పష్టం చేశారు. గురువారం సారంగాపూర్ మండలం గోపాల్‌పేట్ గ్రామ శివారులో పొలాల్లో కొనసాగుతున్న క్రాప్ సర్వే ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ, పంటల వివరాలు క్రాప్ సర్వేలో సక్రమంగా నమోదైతే భవిష్యత్తులో ధాన్యం విక్రయాలు, ప్రభుత్వ పథకాల ద్వారా లభించే సహాయం, ఇతర వ్యవసాయ ప్రయోజనాలు పొందే సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ సిబ్బందికి అవసరమైన సహకారం అందించి, తమ పంటల వివరాలను సక్రమంగా నమోదు చేయించుకోవాలని సూచించారు. క్రాప్ సర్వేలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పంటల వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే సిబ్బంది తప్పనిసరిగా రైతుల సమక్షంలోనే పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాస్తవ సాగు వివరాలను నమోదు చేయాలని స్పష్టం చేశారు. నిర్దేశిత గడువులోగా క్రాప్ సర్వేను పూర్తి చేసేందుకు పదో తరగతి ఉత్తీర్ణులైన స్థానిక యువతను వాలంటీర్లుగా నియమించుకుని వారి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. సర్వే ప్రక్రియను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, నమోదు ప్రక్రియలో పారదర్శకత, ఖచ్చితత్వం ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సుజాత, ఎంపీఓ అజీజ్ ఖాన్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల్లో చిన్నారులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించాలి

## పిల్లల సమగ్ర వికాసంపై ప్రత్యేక దృష్టి సారించాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ గ్రామీణం: (మీడియా టుడే) సెప్టెంబర్ 03, 2026**
అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు ఆహ్లాదకరమైన వాతావరణంలో గడిపేలా అన్ని రకాల మౌలిక వసతులు, ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం నిర్మల్ గ్రామీణ మండలం రత్నాపూర్ కాండ్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని రికార్డులను పరిశీలించి, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న సేవలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లోని చిన్నారులందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించేలా అధికారులు, సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. కేంద్రాలను పిల్లలను ఆకట్టుకునే విధంగా రంగురంగుల బొమ్మలు, పెయింటింగ్స్, వర్ణమాల, విద్యా చార్టులతో అలంకరించి, ఆటపాటల ద్వారా చిన్నారులకు విద్యాబోధన అందించాలని తెలిపారు. చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి తోడ్పడేలా ప్రతిరోజూ పౌష్టికాహారం అందించడంతో పాటు ఆటలు, రైమ్స్ వంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పిల్లల ఆరోగ్య పరిస్థితి, ఎత్తు, బరువు తదితర వివరాలను ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలని ఆదేశించారు. సామ్, మామ్ పిల్లలపై ప్రత్యేక దృష్టిసామ్ , మామ్ కేటగిరీకి చెందిన పిల్లల వివరాలను పకడ్బందీగా నమోదు చేసి, పోషకాహార లోపం ఉన్న చిన్నారులకు అదనపు పౌష్టికాహారం అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి గర్భిణి, బాలింతకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, పోషకాహార సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తనిఖీ సందర్భంగా కలెక్టర్ చిన్నారులతో సరదాగా ముచ్చటించారు. వారి పేర్లు, చదువు గురించి అడిగి తెలుసుకుని, ప్రతిరోజూ క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రానికి రావాలని సూచించారు. చిన్నారులతో రైమ్స్ చెప్పించి, సంఖ్యలు చదివించడంతో పాటు వారికి చాక్లెట్లు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వినూత్న, వైద్యారోగ్య శాఖ అధికారులు పవన్ కుమార్, సౌమ్య, నయనా రెడ్డి, రమేష్, అలీ, సర్పంచ్ హరీష్, ఉప సర్పంచ్ భూమేష్, అంగన్వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# మల్లంపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడికి జర్నలిస్టుల సన్మానం

**మండల కేంద్రంలో ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి - జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించేలా చొరవ చూపాలి**

**జర్నలిస్టుల సమస్యలను మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లాలి - జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలి**



**జేడీ మల్లంపల్లి, సెప్టెంబర్ 3: ( మీడియా టుడే)**
మల్లంపల్లి కాంగ్రెస్ గ్రామ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పొనుగంటి రవిని స్థానిక జర్నలిస్టులు కలసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. అనంతరం జర్నలిస్టులు మాట్లా డుతూ మండలంలో జర్నలి స్టులు ఎదుర్కొం టున్న సమస్యల పరిష్కా రానికి పొనుగంటి రవి సహకరిం చాలని కోరారు. ముఖ్య ంగా మండల కేంద్రంలో ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి, రాష్ట్ర మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ప్రెస్‌క్లబ్ భవనం అందుబాటులో ఉంటే సమావేశాలు నిర్వహించుకోవడంతో పాటు ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. అలాగే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించేలా ప్రభుత్వంపై చొరవ తీసుకోవాలని కోరారు. ఎలాంటి జీతభత్యాలు లేకుండా సమాజ సేవలో నిరంతరం పాటుపడుతూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని కోరారు. జర్నలిస్టుల హక్కులు,సంక్షేమ సమస్యలను మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని పొనుగంటి రవిని కోరారు. కార్యక్రమంలో మల్లంపల్లి ప్రెస్‌క్లబ్ సభ్యులు,జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన

**మల్లంపల్లి, సెప్టెంబర్ 3 ( మీడియా టుడే):**
ఆయిల్‌పామ్ పంట సాగు, ఉద్యానవన శాఖ అందిస్తున్న రాయితీలు, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలోని ఆత్మ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని భూపాల్‌నగర్ గ్రామపంచాయతీ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యానవన అధికారి సంజీవరావు, ఆత్మ చైర్మన్ కొండం రవీందర్‌రెడ్డి, సర్పంచ్ నాగిడి రమణారెడ్డి, మండల వ్యవసాయ అధికారి నల్లెల్ల శ్రీధర్, ఏఈఓ కావ్య, హెచ్‌ఈఓ జీవన్‌రెడ్డి, ఆత్మ సభ్యులు బిలావత్ మల్లిక, సోమశెట్టి బక్కయ్య, ఆయిల్‌పామ్ కంపెనీ ప్రతినిధులు సందీప్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవన అధికారి సంజీవరావు మాట్లాడుతూ ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, అంతర పంటల సాగు, బిందు సేద్య పరికరాలపై రాయితీలు, జాతీయ వెదురు మిషన్, సెంట్రలైజ్డ్ కిచెన్ క్లస్టర్ ప్రోగ్రాం, కూరగాయల సాగు, డిజిటల్ పంటల సర్వే తదితర అంశాలపై రైతులకు వివరించారు. ఉద్యానవన శాఖ ద్వారా అమలవుతున్న వివిధ రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆత్మ చైర్మన్ కొండం రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ బోరుబావుల కింద నీటి వసతి ఉన్న ప్రాంతాల్లోనే ఆరుతడి పంటలు, ఆయిల్‌పామ్, పండ్ల తోటలను సాగు చేయాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు చిన్న నీటి కుంటలను నిర్మించుకోవడంతో పాటు వర్షపు నీటిని ప్రతి చుక్కా సంరక్షించుకునే విధంగా రైతులు చర్యలు చేపట్టాలని కోరారు. మండల వ్యవసాయ అధికారి నల్లెల్ల శ్రీధర్ మాట్లాడుతూ రైతులు యూరియా యాప్పై అవగాహన పెంచుకుని అవసరమైన ఎరువులను ముందుగానే బుక్ చేసుకోవాలని సూచించారు. రైతు గ్రూపుల్లో ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ యాప్ వివరాలను పంపించినట్లు తెలిపారు. అలాగే రైతులు తమ పంటలను డిజిటల్ క్రాప్ సర్వేలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారులను, డిజిటల్ క్రాప్ సర్వే వాలంటీర్లను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నిరంజన్, రైతులు రాజేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రమేష్‌బాబు, వెంకట్‌రెడ్డి, మొగిలి మాధవరెడ్డి, భద్రయ్య, తిరుపతిరెడ్డి, మల్లారెడ్డి, సుధాకర్‌రెడ్డి, జి. భద్రయ్య, శివతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ కాంగ్రెస్ ప్రజాపాలనలో రాష్ట్రం సుభిక్షం

**వెయ్యి రోజులు ఫామ్ హౌస్ లో పడుకున్న కేసీఆర్**

**కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్**

**నడిగూడెం, సెప్టెంబర్ 03 (మీడియా టుడే)–:**
ప్రజా పాలన ఇందిరామరాజ్యం తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడి కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు ఇచ్చిన హామీల్లో భాగంగా 6 గ్యారంటీలు వెయ్యి రోజులలో మహిళలు గృహజ్యోతి ఉచిత బస్సు ఉచిత కరెంటు సన్నబియ్యం రైతులకు రుణమాఫీ 70 వేల ఉద్యోగాలు 10 లక్షల ఉచిత వైద్యం మహిళలకు వడ్డీ లేని రుణాలు తోపాటు అన్ని రంగాలలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుస్తుంటే ప్రతిపక్ష నాయకుడుగా కెసిఆర్ మాత్రం ప్రజలలోకీ రాకుండా వెయ్యి రోజులు ఫామ్ హౌస్ లోనే పండుకున్న చరిత్ర కేసీఆర్ కి దక్కుతుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ ఎద్దేవా చేశారు గురువారం మండల కేంద్రాల్లో మండల పార్టీ అధ్యక్షులు బిక్షపతి చైర్ పర్సన్ తిరుపతమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన వెయ్యి రోజుల ప్రజా పాలన విజయోత్సవ భారీ బైక్ ర్యాలీ కార్యక్రమంలో కార్యకర్తలతో పాల్గొని మాట్లాడారు మండల పార్టీ అధ్యక్షుడు బిక్షపతి మాట్లాడుతూ అన్ని వర్గాలకు న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ప్రజా పాలనలో రాష్ట్రనికి ప్రజలకు మెరుగైన అభివృద్ధి మేలు జరుగుతుందన్నారు కార్యక్రమంలో మండల ఫోరం అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి స్థానిక సర్పంచ్ దున్న శ్రీనివాస్ సర్పంచులు రాజేష్ సోమయ్య దాట్ల నాగేశ్వరరావు సరిత చైతన్య సరోజన,సరిత లక్ష్మన్,రమ్య ఉప సర్పంచ్ లు ఏలుగూరి నాగరాజు,దోసపాటి రవి కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీను,పల్లపు శ్రీను,గుర్రం నీలిమా గాంధీ ముదిరెడ్డి నలిని రెడ్డి కాసాని శివలింగం ,బాణాల నాగరాజు, కంభంపాటి చైతన్య, చిల్లంచర్ల సత్యనారాయణ, నాగిరెడ్డి లింగారెడ్డి,గడ్డం మల్లేష్,గుండు విజయ రామారావు ,పాతకోట్ల నాగేశ్వరరావు,దున్న శ్రీకాంత్ దున్న లింగయ్య,గుండు మహేందర్,నాగవరపు రాము,కాసాని గోపీనాథ్, బాణాల సతీష్ గంటే పంగు విజయ్ లంజపల్లి రవి భారీ వెంకన్న కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,వార్డ్ మెంబర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు



## సైదాపురం బోనాల వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**మీడియా టుడే, సెప్టెంబరు03/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం సైదాపురం గ్రామంలో నిర్వహించిన బోనాల మహోత్సవాల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, యువకులు పాల్గొని గజమాలతో సత్కరించి మల్లన్నకి ఘన స్వాగతం పలికారు.అనంతరం బోనాల ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనందదాయకమని అన్నారు. ప్రజల సుఖశాంతులు, రాష్ట్ర అభివృద్ధి కోసం అమ్మవారి ఆశీస్సులు కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొమిరిశెట్టి నర్సింహులు,రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బంధారపు నర్సయ్య గౌడ్,రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ రాజ్,నాయకులు పిట్టల శంకర్,స్టేట్ ఆఫీస్ కో ఆర్డినేటర్ లింగం యాదవ్ ,జిల్లా టీఆర్పీ నాయకులు, కార్యకర్తలు, యువకులు,గ్రామ పెద్దలు మరియు భక్తులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం)పట్టణ నూతన బిసి సెల్ అధ్యక్షులు ఉగ్గె నరేష్‌కు బీర్ల ఐలయ్య శుభాకాంక్షలు



**మీడియా టుడే, సెప్టెంబరు03/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)పట్టణ నూతన బిసి సెల్ అధ్యక్షునిగా ఎన్నికైన ఉగ్గె నరేష్ గురువారం రోజు తెలంగాణ ప్రభుత్వ విప్, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్యని యాదగిరిగుట్ట పట్టణంలో మర్యాద పూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య ఉగ్గె నరేష్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.తనను అభినందించిన బీర్ల ఐలయ్యకి ఉగ్గె నరేష్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## పెద్దమందడి నుండి నుండి వనపర్తి రోడ్డు కోసం బీఆర్ఎస్ పాదయాత్ర



**వనపర్తి జిల్లా మీడియా ప్రతినిధి సి రమేష్ రెడ్డి సెప్టెంబర్ 3**
కలెక్టరేట్ ఏఓకి వినతిపత్రం టిఆర్ఎస్ నాయకులు.వనపర్తి జిల్లా: పెద్దమందడి మండల కేంద్రం నుంచి వనపర్తి పట్టణానికి వెళ్లే ప్రధాన రహదారిని వెంటనే నిర్మించి ప్రజల ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ మండల యూనిట్ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు.ఏళ్లుగా శిథిలావస్థకు చేరిన రహదారిపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు, స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం పెద్దమందడి మండలంలోని పలు గ్రామాల ప్రజలు వనపర్తికి రాకపోకలు సాగిస్తుండటంతో రహదారి అధ్వానంగా ఉండటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని కలెక్టరేట్ ఏఓకి వినతిపత్రం ఇచ్చారు.గతంలో ఈ రోడ్డు అభివృద్ధి కోసం ప్రభుత్వం సుమారు రూ.40 కోట్ల నిధులు మంజూరు చేసిందని, ముఖ్యమంత్రి, వివిధ శాఖల మంత్రులు పలుమార్లు శంకుస్థాపనలు చేశారని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. అయితే పనులు ప్రారంభించి మధ్యలోనే నిలిపివేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు.రోడ్డు పనులు టెక్నికల్ సమస్యల కారణంగా ఆలస్యమయ్యాయని, తాజాగా పనులు ప్రారంభమయ్యాయని ప్రభుత్వ ప్రతినిధులు చెబుతున్నప్పటికీ.. గతంలో పలుమార్లు పనులు ప్రారంభించి నిలిపివేసిన నేపథ్యంలో ప్రజలకు నమ్మకం కలగడం లేదని బీఆర్ఎస్ నాయకులు అన్నారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వెంటనే చొరవ తీసుకుని రహదారి పనులను వేగవంతం చేసి, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు.పాదయాత్రకు నిరంజన్‌రెడ్డి సంఘీభావంబీఆర్ఎస్ నేతలు చేపట్టిన పాదయాత్రకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సంఘీభావం తెలిపారు. పాదయాత్రలో కొద్దిదూరం నడిచారు.పెద్దమందడి--వనపర్తి ప్రధాన రహదారి అధ్వానంగా ఉండటంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నిరంజన్‌రెడ్డి అన్నారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ అబద్ధపు మాటలతో నట్టేట ముంచింది

### -నందిపేట్ లో నిరసన వ్యక్తం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా సెప్టెంబర్ 3 :**
భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల దుర్మార్గ పాలనకు నిరసనగా ఆరు గ్యారెంటీలు 420 హామీలు 13 డిక్లరేషన్లు పెట్టి ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రేవంత్ రెడ్డి చేస్తున్న దుష్టపాలన నిరసిస్తూ రైతులకు చేస్తున్న అన్యాయానికి నిరసనగా రైతు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. రైతులకు మూడు పంటలకు రైతుబంధు ఇస్తానని మోసం చేసి మూడు సంవత్సరాలలో ఒక్కసారి కూడా రైతుబంధు ఇవ్వకుండా రైతు బీమా ప్రీమియం కట్టకుండా నాణ్యతలేని కరెంటు సరైన సమయంలో విత్తనాలు ఇవ్వకుండా కొనుగోలు కేంద్రాలలో అవకతవకలు మిల్లర్ల దోపిడీ ప్రభుత్వ అవినీతి 45 టీఎంసీల నీళ్లు ఉన్న శ్రీరామ్ సాగర్ గుత్ప నీటిని విడుదల చేయకుండా ఒక సైకో మనస్తత్వంతో కాళేశ్వరం పంపులు ఆన్ చేయకుండా నీటిని ఆంధ్ర పొలాలకు వదిలిపెడుతూ చంద్రబాబు అడుగులకు మడుగులొత్తుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల జీవితాలతో ఆడుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నాయకులను తరిమికొట్టి వారికి బుద్ధి చెప్పాలని పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నందిపేట్ మండల భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు మచ్చర్ల సాగర్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, వెల్మల్ రాజన్న, బాలగంగాధర్, బాబు, రాజ్, బొడ్డు రాజశేఖర్, సాయన్న, ఆర్మూర్ నియోజకవర్గ తాజా మాజా జెడ్పిటిసిలు సర్పంచులు తాజా మాజీ ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఖర్గేను అవమానించడం సరికాదు

### రాహుల్ వ్యాఖ్యలను బీజేపీ వక్రీకరిస్తోంది -కాంగ్రెస్, బీజేపీలకు ఉన్న తేడా ఇదే: జగ్గారెడ్డి

**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే, బ్యూరో సెప్టెంబర్ 3.**
దళిత నాయకుడు, రాజ్యసభ ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గేను అవమానించడం సరికాదని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి అన్నారు. ఖర్గేను కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ ఎంతో గౌరవిస్తారని పేర్కొన్నారు. ఇటీవల రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలను బీజేపీ నాయకులు కావాలనే వక్రీకరిస్తూ దళిత వ్యతిరేక ముద్ర వేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.ఉత్తరాఖండ్‌లో జరిగిన ఓ సభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొన్న అనంతరం సభా ప్రాంగణాన్ని బీజేపీ అనుబంధ నాయకులు శుభ్రం చేయడాన్ని ప్రస్తావిస్తూ రాహుల్‌గాంధీ ప్రశ్నించారని జగ్గారెడ్డి తెలిపారు. ఇలాంటి చర్యలు చేయకూడదని బీజేపీ, దాని అనుబంధ సంస్థలకు సూచించాల్సిన అవసరం ఉందన్నారు. ఖర్గే రాజ్యసభ ప్రతిపక్ష నాయకుడని, దళిత నాయకుడైన ఆయనను అవమానించడం సమంజసం కాదన్నారు.తెలంగాణకు చెందిన దళిత నాయకుడు బంగారు లక్ష్మణ్‌ను బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నియమించినప్పటికీ.. అనంతరం ఆయనను పదవి నుంచి తొలగించిందని జగ్గారెడ్డి విమర్శించారు. జాతీయ అధ్యక్ష పదవిలో దళిత నాయకుడు కొనసాగడం ఇష్టం లేకే తెహల్కా స్టింగ్ ఆపరేషన్ ద్వారా పార్టీ ఫండ్ వ్యవహారాన్ని తెరపైకి తెచ్చి ఆయనను అవమానకర పరిస్థితుల్లో పదవి నుంచి తొలగించారని ఆరోపించారు.దళిత నాయకత్వాన్ని గౌరవించే విషయంలో కాంగ్రెస్, బీజేపీలకు ఉన్న తేడా ఇదేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎస్సీ, ఎస్టీ అనే వివక్షకు తావులేదని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీకి ఎలాంటి అహంకారం లేదని జగ్గారెడ్డి అన్నారు. ఖర్గేతో కలిసి నడవాల్సిన సందర్భంలో ఆయన చేయి పట్టుకుని రాహుల్‌గాంధీ నడుస్తారని పేర్కొన్నారు. రాహుల్ కుటుంబానికి, కాంగ్రెస్ పార్టీకి దళితులు, గిరిజనుల విషయంలో వివక్షతో కూడిన ఆలోచన లేదన్నారు.బీజేపీ నాయకులు అహంకారంతో వ్యవహరి




స్తున్నారని, రాహుల్‌గాంధీపై అనవసర ఆరోపణలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని జగ్గారెడ్డి విమర్శించారు. రాహుల్‌గాంధీని దళిత వ్యతిరేకిగా చిత్రీకరించే బీజేపీ ప్రయత్నాలను ప్రజలు నమ్మబోరన్నారు.

# రాజ్యాంగ రక్షణే ధ్యేయం: ప్రతి ప్రతినిధి ఒక తిరుగులేని లీడర్‌గా ఎదగాలి

**- రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీమ్ - కమిషన్ పేరు దుర్వినియోగం చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు**

**గణేష్ ఉత్సవాలు, డిసెంబర్ 10 మానవ హక్కుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలి ఇండియా ఇంచార్జి రాష్ట్ర అధ్యక్షులు బి సర్వేందర్**



**హైదరాబాద్, సెప్టెంబర్ 03:**
నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో ఇండియా ఇంచార్జ్ బి. సర్వేందర్ గారి సమక్షంలో, రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీమ్ గారి అధ్యక్షతన ఈరోజు ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ రహీమ్ గారు మాట్లాడుతూ.. నూతన సభ్యత్వాల (చీవష వీవఎవవతీంప్తఱజూ) నమోదు ప్రక్రియలో అత్యున్నత ప్రమాణాలు, పారదర్శకత పాటిస్తామన్నారు. సామాజిక సేవ పట్ల నిజాయితీ ఉన్న వ్యక్తులకే కమిషన్‌లో ప్రాధాన్యత ఉంటుందని, చట్ట నిబంధనలకు వ్యతిరేకంగా నడుచుకుంటూ, వ్యక్తిగత స్వార్థం కోసం కమిషన్ పేరును దుర్వినియోగం చేయాలని చూసే వారికి ఇక్కడ ఎలాంటి చోటు లేదని తేల్చి చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.కమిషన్ ప్రతినిధులకు దిశా నిర్దేశం చేస్తూ.. "మన కమిషన్‌లో పనిచేసే ప్రతి కార్యకర్త సమాజంలో ఒక సమర్థవంతమైన లీడర్‌గా ఎదగాలి. భారత రాజ్యాంగ రక్షణ, మానవ హక్కుల పరిరక్షణే మన ఏకైక అజెండా" అని పిలుపునిచ్చారురాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలను, అలాగే డిసెంబర్ 10న నిర్వహిం చబోయే "అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం" వేడుకలను రాష్ట్ర, జిల్లా, డివిజన్, మండల స్థాయి నాయకుల ందరూ పూర్తి సపోర్ట్‌తో విజయవంతం చేయాలని ఆదేశించారు. ఇట్లు,అబ్దుల్ రహీమ్,రాష్ట్ర చైర్మన్,నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్,తెలంగాణ రాష్ట్రం.

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు

### ఐడియా బొల్లారం పీఎస్‌లో 100 కెమెరాల ప్రారంభం - :డీసీపీ సీహెచ్ శ్రీనివాస్




**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, సెప్టెంబర్ 3.**
నేరాల నియంత్రణతో పాటు నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలకంగా పనిచేస్తాయని శేరిలింగంపల్లి జోన్ డీసీపీ సీహెచ్ శ్రీనివాస్ ఐపీఎస్ అన్నారు. ఐడీఏ బొల్లారం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన 100 సీసీటీవీ కెమెరాలను ఆయన రామచంద్రాపురం ఏసీపీ శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు.బొల్లారం సీఐ సుధీర్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగకరమన్నారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర కేసుల్లో నేరాలను ఛేదించేందుకు వీటి ద్వారా కీలక ఆధారాలు లభిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పోలీస్‌స్టేషన్ల పరిధిలో సీసీ కెమెరాల నిఘా పెంచడం వల్ల నేరాల సంఖ్య గణనీయంగా తగ్గుతోందన్నారు. కెమెరాల ఏర్పాటుకు సహకరించిన ఖాజిపల్లి మున్సిపల్ చైర్మన్‌తో పాటు ఎన్వీఆర్, జాయ్ ఇంటర్నేషనల్ పాఠశాలలు, పీబీఆర్ ఆసుపత్రి, హెడ్‌క్వార్టర్ రెస్టారెంట్, మైత్రి కన్‌స్ట్రక్షన్స్, ఐటీసీ, జెనెక్స్ పరిశ్రమ, ఆర్ఆర్‌కే హబ్ ప్రతినిధులను పోలీసుల తరఫున సన్మానించారు. కార్యక్రమంలో ఖాజిపల్లి సీనియర్ నాయకుడు గద్దె నర్సింహా, ఎస్ఐ అక్షిత, బొల్లారం ఇండస్ట్రీస్ అధ్యక్షుడు ఆనంద్‌రావు, ప్రధాన కార్యదర్శి రాయుడు, జాయ్ స్కూల్ యాజమాన్య ప్రతినిధులు ప్రసాద్‌రెడ్డి, సతీష్, ఎన్వీఆర్ స్కూల్ యాజమాన్య ప్రతినిధి వెంకట్రావు, మైత్రి కన్‌స్ట్రక్షన్స్ ప్రతినిధి కొండల్‌రెడ్డి, హెడ్‌క్వార్టర్ హోటల్ యాజమాన్య ప్రతినిధులు శ్రీకాంత్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కట్టుదిట్టమైన భద్రత మధ్య ఈవీఎంలు

### త్రైమాసిక తనిఖీలో భాగంగా ఈవీఎం గోదామును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక

**నారాయణపేట జిల్లా, మీడియా టుడే ప్రతినిధి**
కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఈవీఎం గోదాములో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎంలు), వీవీప్యాట్లు కట్టుదిట్టమైన భద్రత మధ్య భద్రపరిచినట్లు జిల్లా కలెక్టర్ ప్రియాంక తెలిపారు. గురువారం త్రైమాసిక తనిఖీలో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ ఈవీఎం గోదామును పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎంలు, వీవీప్యాట్లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ను తనిఖీ చేసి, అక్కడ భద్రపరిచిన యంత్రాల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈవీఎంలు, వీవీప్యాట్లకు సంబంధించిన రికార్డులు, సీల్స్ పరిస్థితి, భద్రతా ఏర్పాట్లను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల నిఘా, పోలీస్ బందోబస్తు, భద్రతా సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు.గోదాములోని ఒక ఫైర్ సేఫ్టీ పరికరం కాలపరిమితి ముగిసినట్లు గుర్తించిన కలెక్టర్, వెంటనే దానిని మార్చాలని సంబంధిత అధికారులను ఆదేశించగా, పరికరాన్ని అధికారులు ఆ పరికరాన్ని అప్పటికప్పుడే మార్చారు. త్రైమాసిక తనిఖీలో భాగంగా ఈవీఎంలు, వీవీప్యాట్ల భద్రత, నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్ భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ తనిఖీలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, ఆర్డీవో రమేష్, ఎన్నికల విభాగం అధికారి జయసుధ,



మున్సిపల్ కమిషనర్ శంకర్, సంబంధిత రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

# సూర్యాపేట టౌన్ ప్లానింగ్ అధికారి ఆస్తులపై ఏసీబీ దాడులు

**3.03 ఎకరాల వ్యవసాయ భూమి.. 8 ఓపెన్ ప్లాట్లు.**

**ఐదు నివాస ఆస్తులు.. రూ.13 లక్షల బ్యాంకు బ్యాలెన్స్.**

**రూ.3.54 కోట్ల ఆస్తులు గుర్తించిన ఏసీబీ. - మరిన్ని ఆస్తులపై కొనసాగుతున్న ఏసీబీ విచారణ.**

**ఇళ్లు, భూములు, ప్లాట్లు, బంగారం స్వాధీనం.**

**సూర్యాపేట టౌన్ ప్లానింగ్ అధికారి, కోదాడ ఇన్‌చార్జి టీపీఓగా విధులు నిర్వహిస్తున్న ఉయ్యాల సోమయ్య.**





**సూర్యాపేట బ్యూరో (మీడియా టుడే):** ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలపై సూర్యాపేట మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారి, కోదాడ మున్సిపాలిటీ ఇన్‌చార్జి టౌన్ ప్లానింగ్ అధికారిగా పనిచేస్తున్న వి. సోమయ్యపై ఏసీబీ కేసు నమోదు చేసింది. అవినీతి, అనుమానాస్పద మార్గాల ద్వారా ఆస్తులు కూడబెట్టినట్లు ఆరోపణలు రావడంతో నల్గొండ రేంజ్ ఏసీబీ అధికారులు గురువారం సోమయ్య కార్యాలయంతో పాటు ఆయనకు సంబంధించిన మరో ఏడు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు.సోదాల్లో సూర్యాపేట జిల్లాలో 3 ఎకరాల 3 గుంటల వ్యవసాయ భూమి, సూర్యాపేట జిల్లా, హయత్‌నగర్ పరిధిలో ఐదు నివాస ఆస్తులు ఉన్నట్లు గుర్తించారు. వీటిలో జీ౦1 భవనం, జీ౦2 భవనం, జీ౦4తో పాటు పెంట్‌హౌస్ భవనం, రెండు గ్రౌండ్‌ఫ్లోర్ ఇళ్లు ఉన్నాయి.అలాగే సూర్యాపేట పరిధిలో ఎనిమిది ఓపెన్ ప్లాట్లకు సంబంధించిన పత్రాలను గుర్తించారు. వీటి మార్కెట్ విలువ అధికారిక విలువ కంటే చాలా ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఏసీబీ పేర్కొంది.సోదాల్లో రూ.4,63,990 నగదు, బ్యాంకు ఖాతాల్లో రూ.13 లక్షల నిల్వలు గుర్తించారు. 709 గ్రాముల బంగారు ఆభరణాలు, 1,750 గ్రాముల వెండి ఆభరణాలు లభించాయి. వీటి విలువ సుమారు రూ.20 లక్షలుగా అంచనా వేశారు. రెండు నాలుగు చక్రాల వాహనాలు, మూడు ద్విచక్ర వాహనాలు కలిపి సుమారు రూ.25.20 లక్షల విలువైన వాహనాలు, రూ.11 లక్షల విలువైన గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువులను గుర్తించారు.అదేవిధంగా 66.9 తులాల బంగారాన్ని బ్యాంకులో తాకట్టు పెట్టి రూ.49 లక్షల గోల్డ్ లోన్ పొందినట్లు ఏసీబీ గుర్తించింది. మరిన్ని ఆస్తులకు సంబంధించిన వివరాలపై పరిశీలన కొనసాగుతోందని అధికారులు తెలిపారు.ఇప్పటివరకు గుర్తించిన ఆస్తుల మొత్తం విలువను ఏసీబీ అధికారులు రూ.3,54,36,490గా ప్రాథమికంగా అంచనా వేశారు. అయితే ఆస్తుల మార్కెట్ విలువ, ఆదాయ వనరులపై మరింత పరిశీలన జరుగుతోంది.సోమయ్యను హైదరాబాద్‌లోని ప్రత్యేక ఏసీబీ కోర్టు ఎదుట హాజరుపరిచి న్యాయ రిమాండ్‌కు తరలించనున్నట్లు ఏసీబీ వెల్లడించింది. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

# గణేష్ ఉత్సవాలకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

**జిల్లాలో గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా, ఘనంగా నిర్వహించాలి**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: సెప్టెంబర్ 03**

గణేష్ ఉత్సవాలను శాంతి యుతంగా, ఘనంగా నిర్వహిం చాలి, వినాయక చవితి పండుగను పురస్కరిం చుకుని జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులే కుండా శాంతియు తంగా, సురక్షితంగా ఉత్సవాలు నిర్వహించేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులకు సూచించారు.గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గణేష్ చవితి ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా అదనపు కలెక్టర్ డి విజయేందర్ రెడ్డి తో కలిసి డీసీపీలు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ అధికారులు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 14న వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమై, 25న నిమజ్జనం జరగనున్న నేపథ్యంలో మండపాల నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో పాటు భద్రతా ప్రమాణాలను పాటిస్తూ ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. గణేష్ శోభాయాత్ర మార్గాల్లో గుంతలు, దెబ్బతిన్న రహదారులకు ప్యాచ్‌వర్క్ చేపట్టాలని, నిమజ్జన ప్రదేశాల్లో క్రేన్లు, బారికేడింగ్, విద్యుత్ దీపాలు , సి సి కెమెరాలు, మొబైల్ టాయిలెట్లు, తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చెరువుల దగర శుభ్రంగా ఉంచుతూ, నిరంతర పారిశుద్యం ఉండేలా, ఎప్పటికప్పుడు చెరువులను శుభ్రం చేస్తూ తగినంత పార్కింగ్ స్థలం ఉండేలా చెర్యలు తీసుకోవాలి అని సంబంధిత శాఖల అధికారులను కోరారు. మునిసిపల్ అధికారులు, తహసీల్దార్లు, పోలీసు అధికారులు సమన్వయంతో ప్రతి వినాయక మండపాన్ని ముందుగానే పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. విద్యుత్ సరఫరా, ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ వైర్లు, కనెక్షన్లు తదితర అంశాలను విద్యుత్ శాఖ నిపుణుల సహకారంతో తనిఖీ చేయాలని సూచించారు. విగ్రహాల ఏర్పాటు ప్రదేశాలను సురక్షితంగా ఎంపిక చేసి, అవసరమైన అనుమతులు తప్పనిసరిగా పొందాలని, మండపాల నిర్మాణం పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రదేశాలను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉత్సవాల సందర్భంగా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన ప్రాంతాల్లో అదనపు పోలీస్ బందోబస్తు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. మండపాల వద్ద పరిశుభ్రత, ఫాగింగ్, పారిశుద్ధ్య చర్యలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి వేలాడుతున్న విద్యుత్ తీగలను సరి చేయాలని సూచించారు.విగ్రహాల ఊరేగింపు సమయంలో వాహనాల్లో యాంత్రిక సమస్యలు తలెత్తకుండా ముందస్తు తనిఖీలు చేపట్టాలని, నిమజ్జన మార్గాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలు, వంగిన చెట్లు తదితర ప్రమాదకర అంశాలను తొలగించాలని తెలిపారు. చెరువుల వద్ద అవసరమైన సంఖ్యలో క్రేన్లు, బారికేడింగ్, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి భక్తుల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మున్సిపల్, పోలీస్, రెవెన్యూ, విద్యుత్, వైద్య, ఆర్‌అండ్బీ తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు, కంట్రోల్ రూమ్, వేగవంతమైన స్పందన వ్యవస్థను ఏర్పాటు చేసి, ఎక్కడైనా ఎప్పుడైనా సమస్య తలెత్తిన వెంటనే స్పందించేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేసి గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో, ఎలాంటి ప్రమాదాలు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని కోరారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి శశిధర్ కోరిన విదంగా క్షేత్ర స్థాయిలో తలైతే సమస్యల పరిష్కారానికి వెనువెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్డీఓలు వెంకట్ రెడ్డి, శ్యామ్ ప్రకాష్, డిప్యూటీ కమిషనర్లు , మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ అధికారులు, గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధరల దరువుతో సామాన్యుడి బతుకు భారమవుతోంది

**బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి**

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**




**కోదాడ, సెప్టెంబర్ 03 (మీడియా టుడే)-:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల దేశంలో సామాన్య ప్రజల జీవనం రోజురోజుకూ భారంగా మారుతోందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్నా ప్రజల ఆదాయాలు మాత్రం పెరగడం లేదని, ఫలితంగా పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని తెలిపారు. ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో పోరాటాలను ఉధృతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.గురువారం కోదాడ పట్టణంలోని వర్తక సంఘం భవన్‌లో సీపీఎం కోదాడ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూబియ్యం, పప్పులు, కూరగాయలు, వంట నూనె, పాలు తదితర నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో కుటుంబ బడ్జెట్లు తారుమారవుతున్నాయని అన్నారు. వచ్చే ఆదాయంలో ఎక్కువ భాగం ఆహారం, ఇతర నిత్యావసరాలకే ఖర్చు చేయాల్సి రావడంతో పిల్లల చదువులు, వైద్యం, పోషకాహారం వంటి అవసరాలను కూడా పేద కుటుంబాలు పక్కన పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో రవాణా ఖర్చులు పెరుగుతున్నాయని, రవాణా వ్యయం పెరగడం ద్వారా ప్రతి వస్తువు ధరపై దాని ప్రభావం పడుతోందని అన్నారు. కూలీలు, వ్యవసాయ కార్మికులు, రైతులు, చిరుద్యోగుల ఆదాయాలు స్థిరంగా ఉండగా ఖర్చులు మాత్రం నిరంతరం పెరుగుతున్నాయని తెలిపారు.ప్రజల కొనుగోలు శక్తిని పెంచే చర్యలు చేపట్టాల్సిన కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలమైన విధానాలను అమలు చేస్తోందని జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. నిత్యావసర ధరలను అదుపులోకి తీసుకురావడంతో పాటు రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఉపాధి కొరత, ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారాలపై గ్రామస్థాయి నుంచి ఉద్యమాలను నిర్మించాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. ప్రజా సమస్యలను నిరంతరం గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి పోరాటాలు నిర్వహించినప్పుడే ప్రజలకు అండగా నిలిచే ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిని బలోపేతం చేయగలమని అన్నారు. ఇండియా కిసాన్ సభ మహాసభ విజయవంతానికి రైతాంగాన్ని సమీకరించాలి నవంబర్ 15 నుంచి 18 వరకు నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న అఖిలభారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. రైతాంగ సమస్యలపై దేశవ్యాప్తంగా పోరాటాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.మహాసభల ప్రాధాన్యతను ప్రజలకు వివరించేందుకు సీపీఎం, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లాలని సూచించారు. మహాసభల విజయవంతానికి ప్రజల నుంచి నిధులు సమీకరించాలని కోరారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం రైతాంగానికి అనుకూలంగా కాకుండా కార్పొరేట్ ప్రయోజనాలకు పెద్దపీట వేస్తోందని విమర్శించారు.ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా రైతులను విస్తృతంగా సమీకరించి నల్గొండలో జరిగే మహాసభలను విజయవంతం చేయాలని అన్నారు. నవంబర్ 15న జరిగే భారీ బహిరంగ సభకు లక్షలాది మంది రైతాంగం తరలిరావాలని, ప్రతి ఇంటి నుంచి ఒకరు సభకు హాజరయ్యేలా గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు.సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ములకలపల్లి రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మిట్ట గనుపుల ముత్యాలు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, జె. నరసింహారావు, బెల్లంకొండ సత్యనారాయణ, షేక్ సైదా, బచ్చలకూర స్వరాజ్యం, పల్లె వెంకటరెడ్డి, వట్టెపు సైదులు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకట్ నారాయణ, సీపీఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, రాపోలు సూర్యనారాయణ, నాగటి రాములు, అలసగాని బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఆర్థికాభివృద్ధే ధ్యేయం

**-వట్టిపల్లిలో ఉచితంగా పండ్ల, అటవీ మొక్కల పంపిణీ**

**-తెలంగాణ ప్రాజెక్టు మేనేజర్ గాండ్ల రాజు**

**జగదేవ్పూర్ : సెప్టెంబర్3, (మీడియా టుడే)** రైతులు ఆర్థికంగా ఎదగాలంటే ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని, రైతుల ఆర్థిక అభివృద్ధి మారి సంస్థ ధ్యేయమని తెలంగాణ రాష్ట్ర ప్రాజెక్టు మేనేజర్ రావుల రాజేందర్ అన్నారు. గురువారం జగదేవపూర్ మండలం వట్టిపల్లి గ్రామంలో రైతులకు ఉచితంగా పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల వ్యవసాయ అధికారి యు వసంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ? ౖతులు సాంప్రదాయ పంటలతో పాటు పండ్ల తోటల పెంపకం ద్వారా సుస్థిర ఆర్థికాభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో మరి సంస్థ ముందుకు వచ్చిందన్నారు. వట్టిపల్లి గ్రామంలో ఉచితంగా మొక్కల పంపిణీ, నాటే కార్యక్రమం నిర్వహించమన్నారు. మారిసంస్థ ఆధ్వర్యంలో, సే ట్రీస్, బ్లూ యెండర్, ప్రతినిధుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టమన్నారు. 20 మంది రైతులకు సుమారు 40 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేసుకునేందుకు ఉచితంగా మామిడి, కొబ్బరి వంటి ఫలసాయాన్ని ఇచ్చే మొక్కలు అందజేశామని పేర్కొన్నారు. భవిష్యత్తులో అధిక ఆదాయాన్నిచ్చే ఎర్రచందనం, మహాగని మొక్కలను పంపిణీ చేసి, భూముల్లో నాటడం జరిగిందన్నారు. పండ్ల తోటల పెంపకం ద్వారా రైతులకు సుదీర్ఘ కాలంలో స్థిరమైన రాబడి లభిస్తుందని సూచిం చారు. పర్యావ రణ ఎ పాటు భూమి సారవంతం అవుతుందని, అధికారులు మారి సంస్థ ప్రతినిధులు తెలిపారు. పంపిణీ చేసిన మొక్కలను సక్ర మంగా కాపాడుకుంటూ ఆర్థికం గా ఎదగాలని రైతులకు సూచిం చారు.ఈ కార్యక్రమంలో జగదేవపూర్ మేనేజర్ రావుల రాజేందర్, మారి టీమ్ సభ్యులు తప్పెట్ల కర్ణాకర్, రాచకొండ బాలకృష్ణ,పండుగ వెంకటేష్ ,నిమ్మల రాజు, మౌనిక, మహేశ్వరి,రవళి,ఉమాదేవి,శ్రీధర్,రమేష్ లు సే ట్రీస్' ప్రతినిధులు నారాయణ, శుభాన్,'బ్లూ యెండర్' టీమ్ సభ్యులు ప్రియం, ప్రసాద్, స్థానిక ఏఈఓ కృష్ణమూర్తి, ఉపసర్పంచ్ నాగరాజు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.




# ఎస్ఐఆర్ హియరింగ్ ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్**




వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి సెప్టెంబర్ 3

గురువారం అదనపు కలెక్టర్ వనపర్తి మున్సిపల్ కార్యాలయంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ హియరింగ్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. హియరింగ్‌కు హాజరైన ఓటర్లు, దరఖాస్తుదారుల వివరాలను పరిశీలించి, సంబంధిత అధికారులను ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఎస్ ఐ ఆర్ ప్రక్రియ లక్ష్యమని అదనపు కలెక్టర్ తెలిపారు. అర్హత ఉన్న ఒక్క ఓటరు పేరు కూడా ఓటర్ల జాబితా నుంచి తొలగించబడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లు సమర్పించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ప్రతి కేసును వాస్తవాలను పరిశీలించిన అనంతరం పరిష్కరించాలని ఆదేశించారు. హియరింగ్ ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న హియరింగ్‌లను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి అనుమానాలు ఉన్నా సంబంధిత అధికారులు, బీఎల్ఓలను సంప్రదించి అవసరమైన వివరాలు తెలుసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ అధికారులు, సంబంధిత బీఎల్ఓలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు

**యూరియా కోసం రైతులు క్యూలో నిలబడటం బాధాకరం: మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి**

**నారాయణఖేడ్:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతాంగం అనేక సమస్యలను ఎదుర్కొంటోందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఏడు రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా నిజాంపేట్ మండల కేంద్రంలో రైతు సదస్సు, వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాల్‌రెడ్డి నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. "షాపుల్లో లేని యూరియా.. యాపుల్లో ఉంటుందా?" అంటూ ప్రభుత్వ తీరుపై ప్రశ్నించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టుల ద్వారా రైతులకు భరోసా కల్పించామని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రైతుబంధు, రైతుబీమా అమలుతో పాటు సాగునీటి ప్రాజెక్టుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.ఎరువుల కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా యూరియా కోసం సొసైటీలు, ఎరువుల దుకాణాల వద్ద పడిగాపులు కాస్తున్నారని భూపాల్‌రెడ్డి అన్నారు. రైతుల సమస్యలను స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు .రైతులకు అవసరమైన యూరియా, ఇతర ఎరువులను తక్షణమే అందుబాటులోకి తీసుకురావాలని, సాగునీటి ప్రాజెక్టులపై దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుబీమాను పకడ్బందీగా అమలు చేయడంతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు.రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని, రైతుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని భూపాల్‌రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సిఈఐఆర్ పోర్టల్ ద్వారా పోయిన మొబైల్ ఫోన్‌ను గుర్తించి బాధితునికి అప్పగించిన ఎస్ ఐ బి అశోక్



**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే సెప్టెంబర్ 3**

గణపురం మండలం బుర్రకాయలగూడెం గ్రామానికి చెందిన కలియా సాగర్ తన మొబైల్ ఫోన్ పోయినట్లు ఫిర్యాదు చేయగా, గణపురం పోలీసులు (సెంట్రల్ ఈక్వయిప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ ) పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్‌ను ట్రేస్ చేసి స్వాధీనం చేసుకున్నారు.సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి మొబైల్ ఫోన్‌ను గుర్తించిన అనంతరం, ఈ రోజు కలియా సాగర్‌కు మొబైల్ ఫోన్‌ను గణపురం ఎస్ ఐ అశోక్ అప్పగించారు.పోయిన దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను తిరిగి పొందడంలో సి ఈ ఐ ఆర్ పోర్టల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ప్రజలు తమ మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేసుకోవాలని గణపురం ఎస్ ఐ బి అశోక్ సూచించారు

## ఇబ్రహీంపట్నంలో అంగన్వాడీ కొలువులు ఇబ్రహీంపట్నం సిడిపిఓ వినీతాదేవి

**మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం.. సెప్టెంబర్ 10 చివరి గడువు**

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 3 (మీడియాటుడే):**
రంగారెడ్డి జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఐసీడీఎస్ ఇబ్రహీంపట్నం ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న 21 అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీకి మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీడీపీఓ వినీతాదేవి తెలిపారు.ఇబ్రహీంపట్నం, యాచారం, మంచాల మండలాలతో పాటు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ, జీహెచ్ఎంసీ పరిధిలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో పోస్టులు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. అర్హతలు, నియమ నిబంధనలను ఒుఒఓ్‌.న్ర.అఱఒ.ఱఅ వెబ్‌సైట్‌లో పరిశీలించవచ్చని తెలిపారు. అర్హులైన మహిళా అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా సెప్టెంబర్ 10 సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ ద్వారా కాకుండా ప్రజావాణి లేదా ఇతర కార్యాలయాల్లో సమర్పించే దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేశారు.

## ఏజెన్సీ న్యాయస్థానాలకు అధికారాలు ఉన్నా క్రమబద్ధమైన నిర్వహణ ఏదీ

**న్యాయవాది శ్యామ్ ప్రసాద్ బజారు ప్రశ్నాస్త్రం!**

**జిల్లా పాలనాధికారికి న్యాయాధికారాలు ఉన్నప్పటికీ విచారణ సమయంపై స్పష్టత కరువు!**

**ఏజెన్సీ నిబంధనల అమల్లో పర్యవేక్షణ వ్యవస్థ లోపించిందని ఆవేదన**



**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 03 ( మీడియా టుడే)**

తెలంగాణ ఏజెన్సీ ప్రాంతాల్లో పౌర (సివిల్) వివాదాలను పరిష్కరించేందుకు అమల్లో ఉన్న ఏజెన్సీ నిబంధనలు-1924 ప్రకారం ప్రభుత్వ ప్రతినిధికి న్యాయాధికారాలు కల్పించినప్పటికీ, ఆ న్యాయస్థానాలు ఎప్పుడు, ఎన్ని రోజులు, ఎంతసేపు క్రమం తప్పకుండా నిర్వహించాలనే అంశంపై స్పష్టమైన నియంత్రణ వ్యవస్థ ఉందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయని హైకోర్టు న్యాయవాది శ్యామ్ ప్రసాద్ బజారు పేర్కొన్నారు.జిల్లా పాలనాధికారి (కలెక్టర్) ఒకవైపు అనేక పరిపాలనా బాధ్యతలు నిర్వహిస్తూ, మరోవైపు ప్రభుత్వ ప్రతినిధిగా ఏజెన్సీ ప్రాంతాల్లో పౌర వివాదాల కేసులను విచారిస్తారు. దీంతో న్యాయ విధుల నిర్వహణకు ప్రత్యేకంగా నిర్ణయించిన విచారణ రోజులు, పనివేళలు, వివాదాల జాబితా (కాజ్-లిస్ట్) విధానం, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, వాస్తవ విచారణల పర్యవేక్షణ వంటి అంశాలపై స్పష్టత అవసరమవుతోందని తెలిపారు.సాధారణ న్యాయస్థానాల విషయంలో పనివేళలు, నిర్వహణ, వివాదాల జాబితా, నివేదికల సమర్పణ వంటి అంశాలకు ప్రత్యేక నియమాలు ఉంటాయి. అయితే అవే నిబంధనలు ఏజెన్సీ న్యాయస్థానాలకు నేరుగా వర్తిస్తాయని చెప్పలేం. అందువల్ల ఈ న్యాయస్థానాలకు వర్తించే ప్రత్యేక విచారణ నియమాలు లేదా ప్రభుత్వ ఉత్తర్వులు ఏమిటో ప్రభుత్వం వెంటనే స్పష్టం చేయాల్సిన అవసరం ఉందని న్యాయవాది శ్యామ్ ప్రసాద్ అభిప్రాయపడ్డారు.

**ఉన్నత న్యాయస్థానం జోక్యం:**
తెలంగాణ ఉన్నత న్యాయస్థానం (హైకోర్టు) కూడా ఏజెన్సీ న్యాయస్థానాల పనితీరుపై పలు సందర్భాల్లో జోక్యం చేసుకుంది. 'చవాన్ ప్రకాష్' కేసులో ఏజెన్సీ నిబంధనల ప్రకారం సంబంధిత అధికారుల అధికార పరిధి, పెండింగ్ కేసుల స్థితిగతులు, నిబంధన 57 కింద నివేదికల అంశాలను పరిశీలించింది.అదేవిధంగా 2023లో 'చాదమల్ల ఆనంద కుమారి' కేసులో ప్రభుత్వ ప్రతినిధి వద్ద పెండింగ్‌లో ఉన్న కేసును త్వరగా పరిష్కరించాలని ఆదేశించింది. 2026లో 'శాకుమరి తులసమ్మ' కేసులో ఆంతరంగిక దరఖాస్తు (ఇంటరిమ్ అప్లికేషన్) పదేపదే వాయిదా పడిన పరిస్థితిపై ఉన్నత న్యాయస్థానం జోక్యం చేసుకుని త్వరగా తేల్చాలని స్పష్టం చేసింది.ఇటీవల ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 10 (తేదీ: 03-08-2026) జారీ చేసి, 1924 ఏజెన్సీ నిబంధనలలోని మూడో నియమంలో మార్పులు చేసి ప్రస్తుతం ఉన్న తొమ్మిది జిల్లాల పేర్లను చేర్చింది. అయితే కేవలం జిల్లాల పేర్లను నవీకరించడం మాత్రమే కాకుండా, ఏజెన్సీ న్యాయస్థానాల క్రమబద్ధమైన పనితీరుకు స్పష్టమైన వ్యవస్థ అవసరమని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వం స్పష్టం చేయాల్సిన ముఖ్యాంశాలు: ఏజెన్సీ న్యాయస్థానాలకు నిర్ణీత విచారణ రోజులు ఉన్నాయా?్న స్పష్టమైన న్యాయ విచారణ వేళలు ఉన్నాయా? వాటిని నిర్దేశించిన నియమాలు, ప్రభుత్వ ఉత్తర్వులు లేదా సమాచార పత్రాలు ఏవి? జిల్లా పాలనాధికారి పరిపాలనా విధుల్లో ఉన్నప్పుడు న్యాయ విచారణకు ప్రత్యామ్నాయ వ్యవస్థ ఏమిటి? నియమం 57 ప్రకారం వాస్తవ విచారణలు, పెండింగ్ కేసులపై క్రమం తప్పకుండా నివేదికలు సమర్పిస్తున్నారా? ్న సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్న కేసులు, తాత్కాలిక వినతులపై పర్యవేక్షణ ఎలా జరుగుతోంది?ది ఏ ఒక్క జిల్లా పాలనాధికారిపై చేసిన వ్యక్తిగత ఆరోపణ కాదని, కేవలం వ్యవస్థాపరమైన ప్రశ్న అని న్యాయవాది శ్యామ్ ప్రసాద్ స్పష్టం చేశారు. న్యాయస్థానానికి అధికారాలు కల్పించడం మాత్రమే సరిపోదని, ఆ అధికారాలు ప్రజలకు క్రమం తప్పకుండా అందుబాటులో ఉండేలా చట్టబద్ధమైన వ్యవస్థ ఉండాలని కోరారు. ఏజెన్సీ న్యాయస్థానాలు కేవలం చట్ట పుస్తకాలకే పరిమితమా లేక ప్రజలకు వాస్తవంగా అందుబాటులో ఉన్నాయా అన్నది ప్రభుత్వం తేల్చాలని డిమాండ్ చేశారు.

# యాచారంలో బీఆర్ఎస్ భారీ ర్యాలీ

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి -కాంగ్రెస్ పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులు**

**420 హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం -రైతుబంధు, రైతుబీమా, యూరియా, బోనస్‌పై ప్రభుత్వాన్ని నిలదీసిన బీఆర్ఎస్**

**22-ఏ సమస్యతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపణ - ఫార్మాసిటీ రద్దు హామీని కాంగ్రెస్ విస్మరించిందని విమర్శ**

**యాచారం, సెప్టెంబర్ 3 (మీడియాటుడే):**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి, 1000 రోజులు గడిచినా హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎస్ చేపట్టిన పోరుబాటలో భాగంగా యాచారం మండల కేంద్రంలో రైతు సదస్సు నిర్వహించారు. మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి (బంటి) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలోని రైతులు రైతుబంధు, రైతుబీమా, యూరియా, ధాన్యం బోనస్ వంటి అంశాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. రైతుల సంక్షేమాన్ని పట్టించుకోకుండా ప్రభుత్వం వ్యవహరిస్తుండటంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు.ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని రైతులు 22-ఏ సమస్యతో అనేక ఇబ్బందులు పడుతున్నారని, భూముల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.యాచారం ప్రాంతంలో ఫార్మాసిటీని రద్దు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అనంతరం మాట మార్చి రైతులను మోసం చేసిందని ఆరోపించారు. రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న రైతు సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.రైతుల పక్షాన బీఆర్ఎస్ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు.



రైతు సమస్యలపై గ్రామస్థాయి నుంచి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ వెంకటరమణరెడ్డి, టీఆర్ఎస్ నాయకులు దండెం రాంరెడ్డి, బూడిద రాంరెడ్డి, అంజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి భాష,రాజేందర్ రెడ్డి, రాజు నాయక్, మక్కపల్లి స్వరూప,బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రైతు కష్టాలు

**- 1000 రోజుల్లో వెయ్యి సమస్యలు: దీ=గా రైతు సదస్సులో మండిపడ్డ పల్లా నర్సిరెడ్డి**



**నడిగూడెం, సెప్టెంబర్ 03(మీడియా టుడే)-:**
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు, కోదాడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ సూచన మేరకు నడిగూడెం మండల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పల్లా నర్సిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను, ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి, 1000 రోజులు గడిచినా హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని విమర్శిం చారు. "ఆరు గ్యారంటీలు -- వంద రోజులు అన్నారు... 1000 రోజులు గడిచినా రైతు జీవితంలో మాత్రం మార్పు రాలేదు. మాటలు ఎక్కువ... చేతల్లో మాత్రం శూన్యం" అని అన్నారు.రైతులకు సక్రమంగా విద్యుత్ సరఫరా చేయకపోవడంతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని, ప్రభుత్వం హామీ ఇచ్చిన 24 గంటల విద్యుత్ కూడా సక్రమంగా అందడం లేదని ఆరోపించారు. రైతు భరోసా, రైతు బీమా వంటి రైతు సంక్షేమ కార్యక్రమాల విషయంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.పంట పొలాలకు అవసరమైన సాగునీటిని అందించడంలో కూడా ప్రభుత్వం విఫలమైందని, ఎల్-35 నుంచి సాగర్ నీటిని పంట పొలాలకు అందించాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ పాలనలో రైతు కడుపు నిండేలా పథకాలు అమలు చేస్తే... కాంగ్రెస్ పాలనలో రైతు కడుపు కొట్టే పరిస్థితి వచ్చింది. కేసీఆర్ రైతును రాజుగా చూస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతును కూలీ కన్నా తక్కువగా చూస్తోంది" అని పల్లా నర్సిరెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు.రైతులు, విద్యార్థులు, వ్యాపారులు, ఉద్యోగులు, కార్మికులు ఇలా అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం... ప్రజలకు ఇబ్బందులు తెచ్చే ప్రభుత్వంగా మారింది. రైతు కన్నీరు తుడవాల్సిన ప్రభుత్వం, రైతు కన్నీటికి కారణం కావడం బాధాకరం" అని అన్నారు.రైతుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి, సక్రమమైన విద్యుత్ సరఫరా చేయడంతో పాటు, ఎల్ 34, ఎల్-35 నుంచి సాగర్ నీటిని పంట పొలాలకు విడుదల చేయాలని, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పల్లా నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలం సమన్వయ సమితి కమిటీ సభ్యులు అనంతల ఆంజనేయులు. గార్లపాటి శ్రీనివాసరెడ్డి. నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు బోనగిరి ఉపేందర్. ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దాసరి శ్రీనివాస్. మండల ఉపాధ్యక్షులు జొన్న రవి. మాజీ సర్పంచ్ దున్న సుధాకర్. పోలంపల్లి వెంకటేశ్వర్లు. నీలకంఠం వెంకన్న.నల్లమదా నాగేశ్వర్రావు మండల మాజీ కోఆప్షన్ ఎస్కే జలీల్.మండల ఉద్యమ నాయకులు దున్న ప్రవీణ్.రఫీ. మైనార్టీ నాయకులు ఎస్.కె మౌలానా. ఎస్కే గౌస్. నక్క సైదులు. డాక్టర్ సైదులు. చిత్తలూరి రవి. కంబంపాటి నాగేశ్వరరావు.. ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత శిక్షణతో యువత ఉద్యోగ కలలకు తోడ్పాటు

**విజయం సాధించే వరకు ప్రయత్నం చేయాలి -ప్రజలకు భరోసానిచ్చే పోలీస్ అధికారులుగా ఎదగాలి**

**ˊంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**



**ములుగు జిల్లా సెప్టెంబర్03(మీడియా టుడే)**
నిరుద్యోగ యువత ఉద్యోగ కలలను సాకారం చేసేందుకు ఉచిత శిక్షణ ద్వారా తోడ్పాటు అందిస్తున్నామని, అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోలీస్ ఉద్యోగాలు సాధించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.గురువారం ములుగు ఆర్డీఓ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి మంత్రి అనసూయ సీతక్క కానిస్టేబుల్, ఎస్సై ఉద్యోగాలకు ఉచిత శిక్షణ పొందనున్న అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ చదువుకొని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతీ యువకులకు తగిన ప్రోత్సాహం, శిక్షణ అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఉద్యోగ ప్రకటన వెలువడిన వెంటనే జిల్లా ఎస్పీతో చర్చించి ఉచిత శిక్షణ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామన్నారు. శిక్షణ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లలో పూర్తి సహకారం అందించిన జిల్లా కలెక్టర్‌ను అభినందించారు. టాస్క్ సౌజన్యంతో అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించేందుకు ముందుకొచ్చిన విశ్వనాథ్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులను మంత్రి అభినందించారు.పోలీస్ ఉద్యోగాల ఎంపికలో శారీరక ప్రమాణాలు కీలకమైనందున అభ్యర్థులు కష్టపడి సిద్ధమైన తర్వాత కొలతల కారణంగా అనర్హులు కాకుండా ముందుగానే పరిశీలన చేపట్టినట్లు తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక శారీరక కొలతలు పరిశీలించి శిక్షణకు ఎంపిక చేసిన 250 మంది అభ్యర్థులను అభినందించారు. శిక్షణ పొందుతున్న ప్రతి ఒక్కరూ పట్టుదలతో చదివి ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు. ములుగు నియోజకవర్గ పరిధిలోని ఇతర జిల్లాలకు చెందిన యువతకు కూడా శిక్షణ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలోని గంగారం, కొత్తగూడ మండలాల యువత కోసం అక్కడి కలెక్టర్, ఎస్పీతో మాట్లాడామని, ఆ జిల్లాలో కూడా శిక్షణ ప్రారంభమైనట్లు పేర్కొన్నారు. భూపాలపల్లి జిల్లాలో ఉన్న నియోజకవర్గ పరిధిలోని ఐదు గ్రామాల యువతకు కూడా అవకాశం కల్పించాలని కోరినట్లు తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గతంలో ఉద్యోగ మేళా నిర్వహించామని, ప్రస్తుతం అందుబాటులోకి వచ్చిన ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విజయం సాధించే వరకు ప్రయత్నం కొనసాగించాలని, రాత పరీక్షల్లోనైనా, శారీరక సామర్థ్య పరీక్షల్లోనైనా ఆశించిన ఫలితం రాకపోతే నిరుత్సాహపడకుండా మళ్లీ ప్రయత్నించాలని సూచించారు. కుటుంబ బాధ్యతలకు సమయం కేటాయిస్తూనే చదువుకు, శారీరక సాధనకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. పోషకాహారం తీసుకుంటూ క్రమం తప్పకుండా సాధన చేయాలని, శిక్షణ సమయంలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే తనకు లేదా డీఎస్పీకి తెలియజేయాలని సూచించారు. ఇప్పుడు కష్టపడి ఉద్యోగం సాధిస్తే భవిష్యత్తులో కుటుంబానికి అండగా నిలవగలుగుతారని తెలిపారు.పోలీస్ ఉద్యోగానికి మార్కులు, శారీరక దృఢత్వంతోపాటు మానసిక సామర్థ్యం, క్రమశిక్షణ, మంచి ప్రవర్తన కూడా అవసరమని మంత్రి పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలు తమకు రక్షణ, భరోసా లభిస్తుందనే నమ్మకంతో ఉండేలా సేవలందించాలన్నారు. అందుకు అవసరమైన మానవీయ దృక్పథాన్ని శిక్షణ దశ నుంచే పెంపొందించుకోవాలని సూచించారు. అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని, ప్రజలకు భరోసానిచ్చే పోలీస్ అధికారులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ పోటీ పరీక్షల్లో విజయానికి ప్రతిభతోపాటు నిరంతర సాధన, పట్టుదల ఎంతో అవసరమని అన్నారు. అభ్యర్థులు తొలి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో పూర్తి స్థాయిలో కృషి చేయాలని సూచించారు. ప్రతిరోజూ తమ అభ్యసన పురోగతిని పరిశీలించుకుంటూ, నిరుత్సాహాన్ని అధిగమించి సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలన్నారు. గత పోటీ పరీక్షల ప్రశ్నపత్రాలను పరిశీలించి, వాటికి అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా సాధన చేయాలని, చదివిన అంశాలను పునశ్చరణ చేయాలని సూచించారు. ఉద్యోగం సాధించిన తర్వాత కూడా ఇదే క్రమశిక్షణ, నిలకడను కొనసాగించాలని, అభ్యర్థులకు జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ గత రెండు రోజులుగా జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటూ, ప్రజాపాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మండలాల వారీగా ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు. నూతన రేషన్ కార్డుల పంపిణీ, అభివృద్ధి పనుల ప్రారంభం, విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌ల అందజేత వంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇందులో భాగంగానే మారుమూల ప్రాంతాల నిరుద్యోగ యువత పోలీస్ ఉద్యోగాలు సాధించేందుకు ప్రత్యేకంగా ఉచిత శిక్షణ ఏర్పాటు చేసినట్లు వివరించారు.పట్టణాలకు వెళ్లి అధిక మొత్తంలో ఖర్చు చేసి శిక్షణ పొందలేని పేద యువతకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఎస్పీ, స్థానిక పోలీస్ అధికారుల సహకారంతో పోలీస్ శాఖ నిబంధనల ప్రకారం 300 మంది అభ్యర్థుల శారీరక కొలతలను పరిశీలించగా, 250 మంది శిక్షణకు ఎంపికైనట్లు వెల్లడించారు. అభ్యర్థులకు అధ్యయన సామగ్రితోపాటు రాత పరీక్ష, శారీరక సామర్థ్య పరీక్షలకు అవసరమైన శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.అభ్యర్థులను రెండు బృందాలుగా విభజించి శిక్షణ ఇస్తామని, దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి, స్థానికంగా వసతి లేని వారికి వసతి సౌకర్యం కల్పిస్తామని మంత్రి తెలిపారు. అందిస్తున్న శిక్షణకు అభ్యర్థుల సొంత సాధన, కృషి తోడైతే విజయాన్ని అందుకోగలుగుతారని అన్నారు. ప్రతి ఒక్కరూ ఉద్యోగం సాధించి కుటుంబాలకు అండగా నిలవడంతోపాటు ప్రజల రక్షణలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తూ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్, ములుగు సీఐ, పసర సీఐ, పోలీస్ సిబ్బంది, అభ్యర్థులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ చైర్మన్ గా ఎనగండ్ల సుధాకర్ నియామకం సన్మానించిన మిత్రులు శ్రీకాంత్ తదితరులు



మీడియా టుడే, సెప్టెంబరు03/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో ఆత్మ (ఆగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ) చైర్మన్ గా నియామకమైన ఎన్ఎస్యుఐ మరియు యూత్ కాంగ్రెస్ నుండి సహచరునిగా ఉన్న మా ఆత్మీయుడు ఎనగండ్ల సుధాకర్ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో పాల్గొని సన్మానించిన ముదిగొండ శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## రాంటెక్ గ్రామంలో దోమల బెడదకు చెక్



ముధోల్ సెప్టెంబర్ 3 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

ముధోల్ మండలం రాంటెక్ గ్రామంలో దోమల నివారణకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఫాగింగ్ చేపట్టారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ బి. గంగాధర్ సూచన మేరకు గురువారం రాత్రి గ్రామంలోని ప్రధాన వీధులు, నివాస ప్రాంతాల్లో ఫాగింగ్ మిషన్ ద్వారా దోమల నివారణ మందును పిచికారీ చేశారు.దోమల బెడదను అరికట్టడంతో పాటు సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా ఫాగింగ్ నిర్వహించినట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామంలోని అన్ని ప్రాంతాల్లో దశలవారీగా ఫాగింగ్ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు తమ పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

## ఆత్మ కమిటీ చైర్మన్ ఎనగండ్ల సుధాకర్ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ఆత్మకూరు(ఎం) కాంగ్రెస్ నాయకులు



మీడియా టుడే, సెప్టెంబరు03/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్: ఆత్మ కమిటీ చైర్మన్ ఎనగండ్ల సుధాకర్ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొని సుధాకర్ ని సన్మానించిన ఆత్మకూరు(ఎం)మండల పిఏసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి, డైరెక్టర్ పోతగాని మల్లేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతరబోయిన భాస్కర్, కొరటికల్ దేవస్థాన కమిటీ చైర్మన్ ముదిరెడ్డి సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠశాల యూనిఫామ్ పంపిణీ

### మారడుగు గ్రామ సర్పంచ్ దేశవత్ హనుమా నాయక్.







మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 3): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదర మండలం మారడుగు గ్రామంలో అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ చొరవతో 3 రోజుల క్రితం ఆకస్మికంగా పాఠశాలనూ చెకింగ్ చేయగా. అందులో భాగంగా విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లేదని, ఉపాధ్యాయులు చెప్పగా స్పందించి వెంటనే విద్య పై అధికారులతో మాట్లాడి గురువారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్ లు పంపిణీ చేసినట్లు మారడుగు గ్రామ సర్పంచ్ దేశవత్ హన్మ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గఫ్ఫార్, మహిళా సమైక్య అధ్యక్షురాలు అంజమ్మ, ఉపాధ్యాయులు లావణ్య, మరియు జయమ్మ విద్యార్థులకు యూనిఫామ్ అందించారు.విద్యార్థులకు యూనిఫామ్ లేవని చెప్పగానే పంపించిన అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణకి ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు, కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ లోక్ అదాలత్ పై జడ్జి సమావేశం



మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 3): ఈనెల సెప్టెంబర్ 12న జరిగే జాతీయ లోక్ అదాలత్ పై నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట జూనియర్ సివిల్ జడ్జి స్పందన అచ్చంపేట సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. కేసులను రాజీ కుదిరించేందుకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు కోర్టు సిబ్బంది కోర్టు కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు

# ఆత్మ కమిటీ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



మీడియా టుడే, సెప్టెంబరు03/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని మున్నూరు కాపు సత్రంలో ఆత్మ కమిటీ (ఆగ్రికల్చర్) చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,బీర్ల ఫౌండేషన్ చైర్పర్సన్ బీర్ల అనిత అయిలయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన ఆత్మ కమిటీ చైర్మన్ ఎనగండ్ల సుధాకర్ మరియు డైరెక్టర్లను ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఘనంగా సన్మానించి, ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ "వ్యవసాయ రంగం అభివృద్ధి, రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ సాగు విధానాలపై అవగాహన కల్పించడంతో పాటు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ఆత్మ కమిటీలు కీలకపాత్ర పోషించాలి. ఆలేరు నియోజకవర్గంలోని రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వ్యవసాయ శాఖ ద్వారా అందుతున్న సేవలు పూర్తిస్థాయిలో చేరేలా కమిటీ సభ్యులు కృషి చేయాలి. రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలి. చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎనగండ్ల సుధాకర్ తో పాటు నూతన డైరెక్టర్లందరికీ అభినందనలు. తమపై ప్రభుత్వం, రైతులు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అంకితభావంతో పనిచేయాలి. ఆలేరు నియోజకవర్గాన్ని వ్యవసాయ రంగంలో మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అందరం సమన్వయంతో పనిచేద్దాం" అని అన్నారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేసి, అర్హులైన ప్రతి రైతుకు వాటి ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ నూతన చైర్మన్, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతు ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, వ్యవసాయ శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో మీసేవ ఆధార్ సెంటర్ల వరుస తనిఖీలు

**అధిక రుసుము వసూలు చేస్తే చర్యలు తప్పవు ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్**

**రేట్ చార్ట్ ప్రకారమే రుసుము తీసుకోవాలి, దరఖాస్తు దారులతో దురుసుగా ప్రవర్తించకూడదు**

**జిపిఓ మరియు ఆర్ ఐ లకు ప్రత్యేక మీసేవ మొబైల్ యాప్**

**దరఖాస్తుదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేదు**



ములుగు జిల్లా సెప్టెంబర్03(మీడియా టుడే) ములుగు జిల్లా గోవిందరావుపేట మరియు వెంకటాపూర్ మండలంలోని ఆధార్ మరియు మీసేవ సెంటర్లను ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్, డిస్ట్రిక్ట్ మేనేజర్ విజయ్ లతో కలిసి తనిఖీ చేశారు. గోవిందరావుపేట మండలంలోని పస్రా, గోవిందరావుపేట, చల్వాయి మరియు వెంకటాపూర్ మండలంలోని పాలంపేట, కేశవాపూర్, నర్సాపూర్ ఒ వెంకటాపూర్ గ్రామాలలోని మీసేవ మరియు ఆధార్ సెంటర్లలో తనిఖీలు చేసి.. దరఖాస్తు దారుల నుండి అధిక రుసుము వసూలు చేయవద్దు అని ఆధార్ నిర్వాహకులను మరియు మీసేవ నిర్వాహకులను తీవ్రంగా హెచ్చరించారు.మీసేవ కేంద్రాలను ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంచి జూరణ గైడెన్స్ ప్రకారం మీ సేవ కేంద్రాన్ని నడపవలనని సూచించారు. మీసేవ మరియు ఆధార్ సెంటర్లో తప్పకుండా సిటిజెన్ చార్టర్, ఛూభారతి కి సంబంధించిన ఫ్లెక్సీలు, మీసేవ లోగో, మరియు తహసీల్దార్, ఈడీఎం, పరిష్కారం కాల్ సెంటర్ల యొక్క ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా ఉండవలెనని ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ ఆదేశించారు. కల్యాణ లక్ష్మి /షాదీముబారక్(సరదం), బర్త్ మరియు డెత్ సర్టిఫికెట్లు ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని మరియు మీసేవ ఆపరేటర్లు ప్రజల పట్ల సున్నితంగా ఉంటూ వారికి మీసేవ సర్వీసులను మరియు ఇతర అన్ని రకాల ఆన్లైన్ సేవలను అందించాలని ఆదేశించారు. నిర్ణీత రుసుము కంటే ఎక్కువ రుసుము దరఖాస్తుదారుడు నుంచి తీసుకున్నట్లయితే తప్పనిసరిగా అట్టి మీసేవ సెంటర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మీసేవ జిల్లా మేనేజర్ పోలోజు విజయ్ మరియు మీసేవ మరియు ఆధార్ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# జీడీఆర్ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు





గజ్వేల్ సెప్టెంబర్ 03 మీడియా టూ డే

గజ్వేల్ పట్టణంలోని జీడీఆర్ పాఠశాలలో గురువారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ.. మన సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ ముందుండాలని అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. చిన్ననాటి నుంచే విద్యార్థులకు ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా వారిలో మన సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందడంతో పాటు, వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకు దోహదపడుతుందని తెలిపారు.అనంతరం చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అలాగే ఆటపాటలు, నృత్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. విద్యార్థుల కృష్ణుడు, గోపికల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి విద్యార్థులకు కృష్ణాష్టమి శు భాకాంక్షలు తెలియజేస్తూఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలపై ప్రభుత్వ నిర్లక్ష్యం వీడాలి

## పిడిఎస్యు జిల్లా నాయకులు అల్తాఫ్ షేక్

మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 3): తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని పిడిఎస్యు జిల్లా నాయకులు అల్తాఫ్ షేక్ డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రూ.12 వేల కోట్ల మేర ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని విడుదల చేయడంలో జరుగుతున్న జాప్యం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఫీజులు చెల్లించలేక అనేకమంది విద్యార్థులు కళాశాలల నుంచి ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, స్కాలర్‌షిప్‌లు అందకపోవడంతో తమ విద్యా అవసరాలను తీర్చుకోవడానికి తల్లిదండ్రులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని తెలిపారు. ముఖ్యంగా పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను కొనసాగించేందుకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ఎంతో కీలకమని పేర్కొన్నారు.విద్యార్థుల చదువుకు సంబంధించిన నిధులను సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉంచడం వల్ల ఎంతోమంది విద్యార్థుల విద్యాభ్యాసం, భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యను అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణించి దాదాపు రూ.12 వేల కోట్ల పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఇకపై ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పెండింగ్‌లో ఉండకుండా ప్రతి విద్యా సంవత్సరంలో సకాలంలో నిధులు విడుదల చేసేలా ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో విద్యార్థి సంఘాలు, విద్యార్థులను సమీకరించి ప్రజాస్వామ్య పద్ధతుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పిడిఎస్యు నాయకులు అల్తాఫ్ షేక్ హెచ్చరించారు.



# బీసీ ఎస్సీ ఎస్టీ డి.ఎస్.పి సంయుక్త ఆధ్వర్యంలో తాసిల్దార్‌కు వినతి



మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 3): నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో డి.ఎస్.పి మండల నాయకులు విష్ణు మహారాజ్ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి జిల్లా అధ్యక్షులు సాయి మహారాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన దాదాపు 14 వేల కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉందని ఈ ఫీజులు చెల్లించలేని దుస్థితి కారణంగా ముఖ్యంగా బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థులు కళాశాలలో తమ చదువులు కొనసాగించేందుకు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారని బకాయిలు ఆలస్యం కావడం వల్ల విద్యార్థుల సదువులకు అంతరాయం కలిగి మధ్యలో చదువు మానేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, మొత్తంగా ఈ ప్రభావం కోటిమంది విద్యార్థుల కుటుంబాలపై పడిందని ఇంతటి దౌర్భాగ్య పరిస్థితి బీసీ,ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఎదుర్కొంటున్నారని బకాయిల ఆలస్యం కావడం వల్ల విద్యార్థుల చదువులకు తీవ్ర ఆటంకం కలిగి మధ్యనే ఆగిపోతున్నాయని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఫీజు రియింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేసి విద్యార్థులకు ఎటువంటి ఆటంకం లేకుండా తమ విద్యను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కళాశాలలో చెల్లించే ఫీజులతో నిమిత్తం లేకుండా విద్యార్థుల సర్టిఫికెట్లు కాలేజీ యాజమాని ఆపకుండా వెంటనే ఇచ్చేలా ప్రభుత్వం జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ, మండల నాయకులు విజయ్ నేనావత్ గోపాల్ నాయక్,, శ్రీను ముదిరాజ్, డి.ఎస్.పి మండల నాయకులు విష్ణు, వీరయ్య, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

మీడియా టుడే
శుక్రవారం, సెప్టెంబర్ 4, 2026

## భూభారతి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ కలెక్టరేట్: (మీడియా టుడే) సెప్టెంబర్ 03, 2026**

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న భూభారతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భూభారతి దరఖాస్తుల పరిష్కారంపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, వాటి పరిష్కార ప్రగతిని పరిశీలించారు. ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరం నిబంధనల ప్రకారం తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం, జాప్యానికి తావులేకుండా నిర్ణీత గడువులోగా పెండింగ్ కేసులన్నింటినీ క్లియర్ చేయాలని స్పష్టం చేశారు. ఏదైనా సాంకేతిక లేదా ఇతర కారణాలతో దరఖాస్తును తిరస్కరించాల్సి వస్తే, తిరస్కరణకు గల స్పష్టమైన కారణాలను రికార్డుల్లో తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే 22ఏ (22ఖా) నిషేధిత జాబితాలోని భూములకు సంబంధించిన సమస్యలను ప్రత్యేకంగా పరిశీలించి, నిబంధనల మేరకు తక్షణమే పరిష్కరించాలని సూచించారు. దరఖాస్తుదారులకు పారదర్శకంగా, నిబంధనల ప్రకారం సేవలు అందించడంతో పాటు భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో దేవీదాస్, సంబంధిత శాఖల అధికారులు, తహసీల్దార్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సన్‌రైజర్స్ హైస్కూల్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

### డి.ఎల్.ఆర్. ఫంక్షన్ హాల్‌లో చిన్నారుల సందడి




**ములుగు జిల్లా సెప్టెంబర్03(మీడియా టుడే)**

సన్‌రైజర్స్ హైస్కూల్ ఆధ్వర్యంలో డి.ఎల్.ఆర్. ఫంక్షన్ హాల్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ పెట్టెం రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో ముస్తాబై ఆకట్టుకున్నారు. చిన్నారుల సంప్రదాయ వేషధారణలు, అలంకరణలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు శ్రీకృష్ణుడి బాల్య ఘట్టాలను ప్రతిబింబించేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పెట్టెం రాజు గారు మాట్లాడుతూ.. విద్యార్థులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు పండుగల విశిష్టతను తెలియజేయాలనే ఉద్దేశంతో శ్రీకృష్ణాష్టమి వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, సాంస్కృతిక విలువలు పెంపొందుతాయని పేర్కొన్నారు. వేడుకల్లో వైస్ ప్రిన్సిపాల్ జనార్దన్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చిన్నారుల కృష్ణ, రాధ వేషధారణలతో డి.ఎల్.ఆర్. ఫంక్షన్ హాల్ శ్రీకృష్ణాష్టమి సందడితో కళకళలాడింది

## వెయ్యి రోజుల విజయోత్సవం

### అమీన్‌పూర్‌లో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు!

### ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల.. స్వీట్ల పంపిణీ



**అమీన్పూర్, సెప్టెంబర్ 3 (మీడియా టుడే):**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా అమీన్‌పూర్‌లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమీన్‌పూర్ ప్రభుత్వ పాఠశాల నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు అమీన్‌పూర్, బీరంగూడ డివిజన్లకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, స్వీట్లు పంపిణీ చేశారు. సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాల ద్వారా ప్రజలకు ప్రయోజనం చేకూరుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు.

# 41 వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు

**భూపాలపల్లి ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో నేత్ర దానంపై అవగాహన సదస్సు ర్యాలీ"**

**నేత్రదానం ద్వారా అంధుల జీవితంలో వెలుగులు నింపాలి"**

**వైద్య కళాశాల నేత్ర వైద్య విభాగ అధిపతి డాక్టర్ భరత్ కుమార్**

**భూపాలపల్లి డెస్క్ మీడియా టుడే సెప్టెంబర్ 3**

: నేత్రదానం ద్వారా అంధుల జీవితాల్లో వెలుగు నింపాలని వైద్య కళాశాల నేత్ర వైద్య విభాగ అధిపతి డా భరత్ కుమార్ తెలిపారు. 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరించుకుని గురువారం ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, భూపాలపల్లిలో నేత్రదానంపై అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నేత్రదానం ప్రాముఖ్యత, ప్రయోజనాలు ప్రజల్లో ఉన్న అపోహలపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. బి.ఆర్. భరత్ కుమార్ మాట్లాడుతూ మరణానంతరం నేత్రదానం చేయడం ద్వారా అంధత్వంతో బాధపడుతున్న వారికిచూపునుప్రసాదించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ నేత్రదానంపైఅవగాహనపెంచుకుని, కుటుంబ సభ్యులకు కూడా దాని ప్రాముఖ్యతను వివరించాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. దేవేందర్ మాట్లాడుతూ నేత్రదానంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. నేత్రదానం మరణానంతరం మరొకరి జీవితంలో వెలుగును నింపే మహత్తర మానవతా కార్యక్రమమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోనర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి జి. హెప్సీబా,ఆప్తామిక్ అధికారి బూరుగు రవికుమార్, మురళీధర్ రెడ్డి,ఎన్‌సీడీ కోఆర్డినేటర్లు,అధ్యాపకులు, విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖల

## అధికారులు సమన్వయంతో పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టాలి

### జిల్లాకలెక్టర్ జిల్లా రోడ్డు భద్రత కమిటీ చైర్మన్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే సెప్టెంబర్ 3:**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పటిష్టమైన రక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా రోడ్డు భద్రతా కమిటీ చైర్మన్ రాహుల్ శర్మ ఆదేశించారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్‌తో కలిసి పోలీస్, రవాణా, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, జాతీయ రహదారులు, మున్సిపల్, వైద్య తదితర శాఖల అధికారులతో జిల్లా రోడ్డు భద్రతా కమిటీ, డిస్ట్రిక్ట్ హైవే టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో రోడ్డు ప్రమాదాల పరిస్థితి, బ్లాక్ స్పాట్లు, ప్రమాదకర ప్రాంతాలు, ట్రాఫిక్ నియంత్రణ, హైవే పెట్రోలింగ్, అత్యవసర వైద్య సేవలపై సమీక్షించారు. జిల్లాలో ప్రమాదాలు అధికంగా జరుగుతున్న 10 బ్లాక్ స్పాట్లను గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. గుర్తించిన బ్లాక్ స్పాట్లను రెవెన్యూ, పోలీస్, ఆర్అండ్‌బీ, ఎన్‌హెచ్ఏఐ, పంచాయతీరాజ్ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవసరమైన భద్రతా చర్యలపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. క్రాష్ బ్యారియర్లు, రిఫ్లెక్టర్లు, హెచ్చరిక బోర్డులు, రోడ్ మార్కింగ్స్, లైటింగ్ తదితర సదుపాయాలను మెరుగు పరచాల నిసూచించారు. అతివేగం, వర్‌లోడింగ్,డ్రంక్ అండ్ డ్రైవ్‌పై తనిఖీలు ముమ్మరం చేయాలని,అవసరమైన ప్రాంతాల్లో స్పీడ్ లిమిట్ బోర్డులు,రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు .ప్రధానరహదారులపై అనధికార పార్కింగ్‌ను నియంత్రించి,అవసరమైన చోట ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటుచేయాలనిసూచించారు. లిఎస్పీ సంకీర్త్" మాట్లాడుతూ ప్రమాదాలు జరిగిన వెంటనే స్పందించేలా హైవేలపై పెట్రోలింగ్ వాహనాలు, క్రేన్లు, అంబులెన్స్‌లు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. 1033 హెల్ప్‌లైన్‌పై ప్రజలకు అవగాహన కల్పించేలా హైవేల వెంట ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారులపై పశువుల సంచారం వల్ల ప్రమాదాలు జరగకుండా పశువుల యజమానులకు కౌన్సెలింగ్ నిర్వహించాలని, నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు అవసరాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. సమావేశంలో చర్చించిన అంశాలపై శాఖల వారీగా బాధ్యతలు, కాలపరిమితితో కూడిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేసి పురోగతి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించకపోవడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్‌ఫోన్ వినియోగించడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని అధికారులు సూచించారు. సమావేశంలో డీఎస్పీ సంపత్‌రావు, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్, ఆర్అండ్‌బీ ఈఈ మనోహర్, పీఆర్ ఈఈ విద్యాసాగర్, జాతీయ రహదారుల ఈఈ కిరణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ ఉదయ్‌కుమార్, ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. శ్రీదేవి, ఈ-డార్ డీఆర్ఎం లక్ష్మణ్, పంచాయతీరాజ్, ఆర్టీసీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతుల పక్షాన బీఆర్ఎస్ నిరసన

### పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు

**నర్సాపూర్ ప్రతినిధి । సెప్టెంబర్ 03 । మీడియా టుడే**

మెదక్ జిల్లా కౌడిపల్లి మండలంలో రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరై కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. కౌడిపల్లి మండలంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుల పక్షాన నిరసన కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 33 నెలలు గడిచినా ఆ హామీని అమలు చేయలేదని హరీష్ రావు విమర్శించారు. తెలంగాణలో ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి విద్యార్థులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. ఉద్యోగాల కోసం విద్యార్థులు జాబ్ క్యాలెండర్ ఎక్కడ అని ప్రశ్నిస్తే ప్రభుత్వం వారి సమస్యలను పట్టించుకోవడం లేదని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం విద్యార్థులు ప్రశ్నిస్తే వారిపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరికాదని హరీష్ రావు మండిపడ్డారు. ఆశా వర్కర్లు తమ జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తే వారిపై దౌర్జన్యం చేసి అరెస్టులు చేయిస్తున్నారని ఆరోపించారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ పూర్తిగా జరిగిందని ప్రభుత్వం రుజువు చేస్తే తాను తన పదవికి రాజీనామా చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సవాల్‌పై కూడా హరీష్ రావు స్పందించారు. రైతులందరికీ రుణమాఫీ పూర్తిగా జరిగిందని ప్రభుత్వం నిరూపించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని హరీష్ రావు హెచ్చరించారు. కేసీఆర్‌పై విమర్శలు చేసే ముందు తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకోవాలని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, కౌడిపల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సార రామ గౌడ్, మాజీ ఎంపీపీ డి. రాజు, జెడ్పీటీసీ అంబర్ సింగ్, రైతు నాయకుడు బాన్సువాడ మైపాల్ రెడ్డి తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# ఎల్‌నినో ప్రభావంతో వరికి బదులు కంది సాగు

### పంటల వైవిధ్యీకరణకు గుట్టమల్లారం రైతుల ముందడుగు




**మణుగూరు ,సెప్టెంబర్ 3(మీడియా టుడే):**

ఎల్‌నినో పరిస్థితుల ప్రభావంతో వర్షపాతం అనుకూలంగా లేకపోవడం, నీటి లభ్యత తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో మణుగూరు మండలం గుట్టమల్లారం గ్రామానికి చెందిన రైతులు వరి సాగుకు బదులుగా నీటి అవసరం తక్కువగా ఉండే కంది పంటను సాగు చేస్తూ పంటల వైవిధ్యీకరణకు ముందడుగు వేశారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు రైతులు తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంచుకోవాలని, పరిస్థితులకు అనుగుణంగా పంటల మార్పిడి చేపట్టాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ క్రమంలో గుట్టమల్లారం రైతులు వరి స్థానంలో కంది పంటను సాగు చేస్తూ ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు గురువారం కంది సాగు చేస్తున్న రైతుల పొలాలను సందర్శించి పంట పరిస్థితిని పరిశీలించారు. రైతులతో మాట్లాడి కంది సాగు విధానం, పంట యాజమాన్య పద్ధతులు, తెగుళ్ల నివారణ, పంట ద్వారా లభించే ప్రయోజనాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు నీటి లభ్యతకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని, అధిక నీటి అవసరం ఉన్న వరి వంటి పంటలకు ప్రత్యామ్నాయంగా కంది తదితర తక్కువ నీటి అవసరం కలిగిన పంటలను సాగు చేయడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సహాయ సంచాలకులు వ్యవసాయం బి. తాటారావు, మండల వ్యవసాయ అధికారి వి. రాహుల్ రెడ్డి, పినపాక వ్యవసాయ అధికారి ఈ. వెంకటేశ్వర్లు, వ్యవసాయ విస్తరణ అధికారి డా. కొమరం లక్ష్మణ్ రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 1000 రోజులు కాంగ్రెస్ పాలన పై విమర్శలు చేసిన మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు మహాధర్నా





**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 03** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి 420 హామీలు ఇచ్చి మోసం చేసిన దానిపై రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ శ్రేణులు ఏడు రోజుల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడానికి నిరసిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని గురువారం రోజు వలిగొండ మండల కేంద్రంలో మహాధర్న కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి హాజరై మాట్లాడుతూరాష్ట్రంలో కాంగ్రెస్ పాలన రాక్షస పాలన కొనసాగిస్తుందని అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు చేసింది ఏమీ లేదని భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులుదగ్గరలో ఉన్నాయనివచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. అధికారంలోకి రావడానికి ఆరు గ్యారెంటీ హామీలను వందరోజులు అమలు చేస్తామని చెప్పి వెయ్యి రోజులైనా ఇంతవరకు హామీలను అమలు చేయక ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలోనే తగిన బుద్ధి చెప్పడం జరుగుతుందని సందర్భంలో ఆయన అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం హాయంలో చేసిన హామీలు అభివృద్ధి పనులు మాత్రమే కనిపిస్తున్నాయి కానీ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అయినా అభివృద్ధి పనులు కనిపించడం లేదని గత పది సంవత్సరాలు ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి చేసిన అభివృద్ధిని ఇప్పుడు వచ్చిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులు ఏ ఒక్కటి కనిపించడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో 24 గంటల కరెంటు రైతులకు అందించిన వారిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 12 గంటల కరెంటు కూడా రైతులకు అందించడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. అనంతరం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో కొనసాగుతూ రాష్ట్రాన్ని దేశంలో మొదటి స్థానంలో నిలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని 27వ స్థానానికి దిగజార్చారని ఈ సందర్భంగా ఆయన ఎద్దేవా చేశారు. కెసిఆర్ అమలు చేసిన అభివృద్ధి పథకాలను కొనసాగించకుండా ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలోనే బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాజీ జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి రాష్ట్ర నాయకులుపైళ్ల రాజవర్ధన్ రెడ్డి రాష్ట్ర నాయకులు వంగాల వెంకన్న గౌడ్ శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ పలుసం రమేష్ మాజీ పిఏసిఎస్ చైర్మన్ సురకంటి వెంకట రెడ్డి వలిగొండ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జానీ అఫ్రోజ్ లింగరాజు పల్లి గ్రామ సర్పంచ్ బొడిగె లింగస్వామి, మాజీ సర్పంచ్ బొడ్డుపల్లి కృష్ణ సంగెం మాజీ సర్పంచ్ కాసుల కృష్ణ, కీసరి రాంరెడ్డి పలుసం రాజు అయిటిపాముల సత్యనారాయణ కొండూరు వెంకటేశం కళ్లెం మారయ్య నలబోలు నరసింహ జోగు అంజయ్య ఆకుల వెంకన్న సైదులు బల్గూరి నరేష్ రెడ్డి అజ్జు భాయ్ బిఆర్ఎస్ పార్టీ వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 5, 6, 12, 13 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలు



**నిజామాబాదు సెప్టెంబర్ 03 (మీడియా టుడే ప్రతినిధి):**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ నెల 5, 6, 12, 13 తేదీలలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల పరిధిలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం (స్పెషల్ క్యాంపెయిన్) నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. మొదటి విడతగా 5, 6 తేదీలలో, రెండవ విడతగా 12, 13వ తేదీలలో స్పెషల్ క్యాంపెయిన్ కొనసాగుతుందన్నారు. ప్రత్యేక ఓటరు నమోదు సందర్భంగా ప్రతి బూత్ లెవల్ అధికారి (బీఎల్ఓ) తమకు కేటాయించిన నిర్దేశిత ప్రదేశంలో అందుబాటులో ఉంటారని అన్నారు. ఓటర్లకు అవసరమైన ఫారం-6, ఫారం-7, ఫారం-8లతో పాటు ముసాయిదా ఓటరు జాబితాను అందుబాటులో ఉంచడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాల్సిన వారు ఫారం-6 ద్వారా, ఓటరు జాబితాలోని పేర్ల తొలగింపు లేదా అభ్యంతరాలకు ఫారం-7 ద్వారా, ఓటరు వివరాల్లో మార్పులు, సవరణలు, చిరునామా మార్పు వంటి వాటికి ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సంబంధిత బూత్ లెవల్ అధికారులతో పాటు బూత్ లెవల్ ఏజెంట్లు కూడా అందుబాటులో ఉండాలని, ముసాయిదా ఓటరు జాబితాను ఓటర్లు పరిశీలించేందుకు సహకరించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో పరిశీలించుకోవడంతో పాటు, అవసరమైన సవరణలు, మార్పులు లేదా కొత్తగా ఓటరు నమోదు కోసం స్పెషల్ క్యాంపెయిన్ రోజుల్లో తమ సమీప పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# గజ్వేల్‌లో గర్జించిన గులాబీ సైన్యం

**కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై వంటావార్పుతో నిరసన**

**కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై తీవ్ర విమర్శలు....**

**కేసీఆర్ మళ్లీ సీఎం కావడం ఖాయం: బీఆర్ఎస్ నేతలు**




**గజ్వేల్, సెప్టెంబర్ 03 మీడియా టూ డే**

కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల అసమర్థ పాలనను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో గజ్వేల్‌లో వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ్‌రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్త ప్రభాకర్‌రెడ్డి, డాక్టర్ యాదవ్‌రెడ్డి, వంటేరు ప్రతాప్‌రెడ్డి, మాదాసు శ్రీనివాస్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్, రంగనాయకసాగర్ ప్రాజెక్టులను ప్రస్తుత నీటిపారుదల శాఖ మంత్రి ఇప్పటివరకు సందర్శించలేదని ఆరోపించారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు, కుంటలను అభివృద్ధి చేసి నీటితో నింపామని, కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్లుగా కాల్వలు, సాగునీటి సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. రెవెన్యూ శాఖలో 22ఏ నిబంధన పేరుతో రైతులు తమ భూములను విక్రయించుకోలేని పరిస్థితి ఏర్పడిందని కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆరోపించారు. వైద్య ఖర్చులు, వివాహాలు తదితర అత్యవసర అవసరాల కోసం భూములను విక్రయించాలన్నా రిజిస్ట్రేషన్ల సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది కొరత కారణంగా వైద్య సేవలు దారుణంగా మారాయని విమర్శించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మోడల్‌గా అభివృద్ధి చేసిన గజ్వేల్‌ను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్యాదరి బాలమల్లు, మాజీ జెడ్పీటీసీ చైర్మన్ రోజా రాధాక్రిష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ నేతి చిన రాజమౌళి, మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందన, వైస్ చైర్మన్ కళ్యాణాకర్ పద్మాబాయి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్‌లో మండల స్థాయి క్రీడా పోటీలు

**అండర్--14, అండర్--17 విభాగాల్లో ఉత్సాహంగా టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్....**




**గజ్వేల్: సెప్టెంబర్ 03 మీడియా టూ డే**

గజ్వేల్ మండల స్థాయి టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ అండర్--14, అండర్--17 బాలురు బాలికల క్రీడా పోటీలు గజ్వేల్ మోడల్ స్కూల్ క్రీడా మైదానంలో ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి. గజ్వేల్ మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ పోటీల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. కబడ్డీ, ఖోఖో తదితర క్రీడాంశాల్లో విద్యార్థులు హోరాహోరీగా తలపడుతున్నారు. ముఖ్యంగా జీడీఆర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు కబడ్డీ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నారు. గాళ్ల ఉత్సాహభరితమైన ప్రదర్శనలతో క్రీడా మైదానం సందడిగా మారింది. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను గుర్తించి తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు అధ్యాపకులు తెలిపారు. క్రీడల్లో ప్రతిభ ఉన్న విద్యార్థులను ప్రోత్సహించడం వారిలో పోటీతత్వం మరియు క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం లక్ష్యంగా ఈ సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం పట్ల ఉపాధ్యాయులు, క్రీడా అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత ఉపాధ్యాయులు, క్రీడా సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ

**వినాయక చవితికి పటిష్ట బందోబస్తు- డీజేలపై కఠిన నిషేధం.**



**సూర్యాపేట, సెప్టెంబర్ 3 (మీడియా టుడే):**
సూర్యాపేట పట్టణ పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పీ నరసింహ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలు, సిబ్బంది విధుల నిర్వహణ, బాధితులకు అందుతున్న సేవలను పరిశీలించారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని, అసాంఘిక కార్యకలాపాలు,అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు .పెట్రోకార్, బ్లూకోట్స్ సిబ్బందితో 24 గంటల నిరంతర గస్తీ నిర్వహించాలని, అనుమానితులపై నిఘా ఉంచడంతో పాటు వాహన తనిఖీలు ముమ్మరం చేయాలని సూచించారు. నేరాల నియంత్రణకు పట్టణంలో మరిన్ని సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో ముందస్తు రక్షణ చర్యలు చేపట్టి ఉత్సవ కమిటీలతో శాంతి సమావేశాలు నిర్వహించాలని సూచించారు. గణేష్ మండపాలకు ముందస్తు అనుమతులు తీసుకునేలా చూడాలని,రాకపోకలకు ఇబ్బంది కలిగేలా రోడ్లపై మండపాలు ఏర్పాటు చేయవద్దని స్పష్టం చేశారు. విగ్రహాలకు నంబరింగ్ కేటాయించి నిమజ్జన మార్గాలను ముందుగానే పరిశీలించాలని ఆదేశించారు. పండుగల సందర్భంగా డీజేల వినియోగాన్ని పూర్తిగా నియంత్రించాలని, నిర్వాహకులను ముందస్తుగా బైండోవర్ చేయాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఎస్పీ హెచ్చరించారు. తనిఖీలో పట్టణ సీఐ వెంకటయ్య, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, ఎస్ఐలు సాయిరాం, రామచందర్, రహిముద్దిన్, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కర్బూజా కాయమీద శ్రీకృష్ణుని అద్భుత చిత్రం

**భక్తితో చిత్రించిన ఆవిష్కరించి రామకోటి రామరాజు**

**గజ్వేల్ సెప్టెంబర్ 3మీడియా టూ డే**



శ్రీకృష్ణాష్టమి సందర్భంగా శ్రీకృష్ణుని అద్భుత రూపాన్ని కర్బూజా కాయమీద అద్భుతంగా చిత్రించి తనకున్న అపారమైన భక్తిని చాటుకున్నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక,అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ బాల బాలుడే నందగోపాలుడు మురిపాల ముద్దుల యశోదనందనుడు అన్నారు. భక్తితో ప్రతి సంవత్సరం ఎన్నో చిత్రాలను ఎన్నో రకాలుగా చిత్రించానన్నారు. భగవంతునికి మించిన సేవ మరొకటి లేదన్నారు. ఆ భగవంతుని ఆశీస్సులతో గత 30 సంవత్సరాలనుండి నానారకాలుగా చిత్రాలను రూపొందించానన్నారు.

# డ్రగ్స్ సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎస్సై లక్ష్మీనారాయణ



**మీడియా టుడే,సెప్టెంబరు 03/ ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో డ్రగ్స్ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని ఆత్మకూరు(ఎం) ఎస్సై లక్ష్మీనారాయణ అన్నారు. డ్రగ్స్,రోడ్డు భద్రత సైబర్ నేరాలపై గంజాయి డ్రగ్స్ మత్తు మందులు గుట్కాలు సైబర్ నేరాలలో పడవద్దని ఆన్లైన్ మోసాలకు యువత బలి కావద్దని అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ మరియు హెల్మెట్ ధరించాలని రోడ్డు భద్రతలు పాటించాలని సూచించారు. బ్యాంక్ ఖాతా ఏటీఎం పిన్ నెంబర్లు ఓటిపి వివరాలు ఎవరికి ఇవ్వకూడదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు,పోలీస్ సిబ్బంది,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆలేరు బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కొలుపాక సబ్ స్టేషన్ ముందు రైతుల ధర్నా



**మీడియా టుడే, సెప్టెంబరు03/ఆలేరు ఆర్సీ ప్రతినిధి ఎన్ ఆర్ ఆర్:**
వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్, యూరియా కొరత, రైతుబంధు, రైతు బీమా, ఇవ్వకుండా, కోతలతో రైతాంగాన్ని నట్టేట ముంచుతూ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కోలనుపాక సబ్‌స్టేషన్ ముందు భారీ ధర్నా చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్, కొలనుపాక సర్పంచ్ బెదరబోయిన యాకమ్మ వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షులు జంగస్వామి, టంగుటూరు సర్పంచ్ జూకంటి అనిల్, మామిడాల అంజయ్య, ఆరె మల్లేశం, బక్క రాంప్రసాద్ మాజీ సర్పంచ్, యువజన అధ్యక్షులు ఐలి కృష్ణ, బొమ్మన ఉప్పలయ్య, సీనియర్ నాయకులు మొరిగాడి అశోక్ గౌడ్, మడిపల్లి సురేష్, నంద మహేందర్, సురేందర్ రెడ్డి మశీదనపల్లి మాజీ సర్పంచ్ పండరి, శంకరయ్య, రామకృష్ణ, శ్రీధర్ గౌడ్, మచ్చునాగరాజు, మహేందర్, మొరిగాడి శ్రీనివాస్ గౌడ్, సొంటెం ప్రవీణ్, నరేష్, మండలంలోని అన్ని గ్రామాల రైతులు, ప్రజలు,కార్యకర్తలు ఈ నిరసనలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డిప్యుటేషన్లు రద్దైన టీచర్లను వెంటనే రిలీవ్ చేయాలి



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 3 (మీడియాటుడే):**
రంగారెడ్డి జిల్లాలో డిప్యుటేషన్లు రద్దైనప్పటికీ విధుల్లో కొనసాగుతున్న 79 మంది ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేసి వారి స్వస్థల పాఠశాలలకు పంపించాలని సేవ్ టీచర్స్ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సూపరింటెండెంట్ హనీఫ్‌కు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు బొడ్డు రవి, అధ్యక్షుడు బత్తుల మధుకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తలారి సురేష్‌కుమార్ సంఘం నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డిప్యుటేషన్లు కొనసాగడం వల్ల ముఖ్యంగా గ్రామీణ ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఏర్పడి విద్యార్థుల విద్యకు నష్టం జరుగుతోందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన డిప్యుటేషన్లపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ౪ా+ుఖ జిల్లా అధ్యక్షుడు దుగ్గి గణేష్ పాల్గొన్నారు.

## ఉత్తమ అధ్యాపకుడిగా తిరుపతి

**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 3:**



రాయికల్ పట్టణానికి చెందిన డాక్టర్ పడాల తిరుపతి రాష్ట్రస్థాయిలో ఉత్తమ అధ్యాపకుడిగా ఎంపికైనారు. ఈ నెల 5న జరిగే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంచే పురస్కారం పొందనున్నారు. శాతవాహన యూనివర్సిటీలో వృక్షశాస్త్ర విభాగ ప్రొఫెసర్ గా పని చేస్తున్న డాక్టర్ పడాల తిరుపతి ఉత్తమ అధ్యాపకుడిగా ఎంపిక కావడం పట్ల ఏంఈఓ రాఘవులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు చెరుకు మహేశ్వర శర్మ, ముక్కెర శేఖర్, కొల్లూరి రాజేందర్, ఎద్దండి రమేష్ పుర ప్రముఖులు తదితరులు అభినందనలు తెలిపారు.

## కుర్మపల్లి పాఠశాలలో ఏక్ పేడ్ మా కే నామ్

**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 3:**



రాయికల్ మండలం కుర్మపల్లి ప్రాథమిక పాఠశాలలో పర్యావరణ పరిరక్షణలో బాగంగా గురువారం ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఎలిగట్టటి రాజకిశోర్ ఆధ్వర్యంలో పిల్లల తల్లులు పాఠశాల ఆవరణలో, పాఠశాలకు వచ్చె దారిలో గుంతలు తీసి 60మొక్కలు పైగా నాటారు. ప్రధానోపాధ్యాయులు ఈ సందర్భంగా పిల్లల తల్లులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మ్యాకల మల్లేశం, ఉపసర్పంచ్ పుల్లలత-మల్లేష్, ఉపాధ్యాయులు వోడ్నాల ప్రియాంక, తల్లులు మ్యాకల రజిత, దయ్యాల మంజుల, పుల్ల తిరుమల, మ్యాకల లావణ్య, దయ్యాల స్వరూప, పుల్ల రజిత, శెట్టి అనుష్య, పుల్ల పద్మ, పుల్ల మనస, తుప్పతి గంగాజల, పుల్ల మహేశ్వరి, పుల్ల మంగ, దయ్యాల కల్యాణి, చెట్టె మమత, దయ్యాల జయలక్ష్మి, సంబ మల్లు, దయ్యాల పద్మ, తుప్పతి రేణుకా, పుల్ల మనీషా, అది నాగవ్వ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం




**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 3:**

రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామ మున్నూరు కాపు సంఘ భవనంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో 122 మందికి కంటి పరీక్షలు చేయగా 43మందికి ఆపరేషన్ అవసరమని గుర్తించి రేకుర్తి కంటి హాస్పిటల్ కు తరలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడమే లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యమని అన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ అన్నారు. ప్రోగ్రాం చైర్మన్ లయన్ తంగేళ్ల రమేష్ మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేష్, లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, కోశాధికారి సుధవేణి మురళి, చార్టర్డ్ ప్రెసిడెంట్ మోర హన్మాండ్లు, టెక్నీషియన్ ప్రభాకర్, సభ్యులు మచ్చ శేఖర్, దాసరి గంగాధర్, కుర్మ సుదర్శన్ రెడ్డి, కట్ల నర్సయ్య, సత్యనారాయణ, పారిపెల్లి శివప్రసాద్, సింగిల్ విండో చైర్మన్ రాజలింగం, వైద్యులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 3:**

రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి, విశ్వశాంతి పాఠశాలల్లో గురువారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో హాజరై అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులకు శ్రీకృష్ణుడి చిత్రపటం గీయడం మరియు "కృష్ణుడి బోధనలు-- విద్యార్థి జీవితంలో వాటి ప్రాముఖ్యత" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం ఉట్టి కార్యక్రమం నిర్వహించారు. శ్రీకృష్ణుడి బోధనల్లోని కర్తవ్యనిష్ఠ, ధైర్యం, ఏకాగ్రత, నిజాయితీ వంటి విలువలను విద్యార్థులు తమ జీవితంలో ఆచరించాలని ఉపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో మచ్చ గంగాధర్, వేణు గోపాల్, పాఠశాల యజమాన్యం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**ఆలూరులో....**

మండలంలోని ఆలూరు ప్రాథమిక పాఠశాలలో ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీతో పాటు ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అక్కినపల్లి సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రీ-ప్రైమరీ విద్యార్థుల కోసం యూనిఫాంలు, షూస్, ఆట వస్తువులతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలను అందజేసిందని వివరించారు. అనంతరం విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్లాల స్వామి, ఉపసర్పంచ్ చల్ల మహేష్ రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ చిలుక సంజీవ్, వైస్ చైర్మన్ శేఖర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

**అధికారులకు కీలక ఆదేశాలు. - ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి.**

**విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరాలి.**

**సరైన ధ్రువీకరణ పత్రాలతోనే ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేయాలి.**



**సూర్యాపేట బ్యూరో,(మీడియా టుడే):**

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ అలవర్చాలని, ఓటరు జాబితాల సవరణలో నిబంధనలను కచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన జిల్లాలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా, వైద్య సంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రభుత్వ ఆసుపత్రిలో తనిఖీసూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ పురుషుల, మహిళల ఓపీ విభాగాలు, ఏఎంసీ వార్డు, పీఎంజేవై, ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్ కౌంటర్, డ్రగ్స్ స్టోర్, జనరల్ మెడిసిన్ విభాగం, డయాగ్నస్టిక్ రూమ్, బ్లడ్ శాంపిల్ కౌంటర్, జనరల్ వార్డులను పరిశీలించారు. ఓపీ రిజిస్టర్, పరీక్షల వివరాలు, రిపోర్టులు, మందుల నిల్వలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.మెడిసిన్ రియాక్షన్‌తో చికిత్స పొందుతున్న తిరుమలగిరికి చెందిన రహీమా బేగంను పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని ఆర్ఎంను ఆదేశించారు. వర్షాకాలంలో డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఫీవర్ కేసులు, అడ్మిషన్లు, డిశ్చార్జ్ వివరాలను ప్రతిరోజూ అప్‌డేట్ చేయాలని సూచించారు. మందుల కొరత లేకుండా బఫర్ స్టాక్ ఉంచుకోవాలని, అవసరమైన పరికరాలు, మందుల కొనుగోలుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే పేదలు, వృద్ధులు, దివ్యాంగులతో మర్యాదగా వ్యవహరించి మెరుగైన సేవలు అందించాలని, ఆసుపత్రిలో వీల్‌చైర్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ తప్పనిసరిగా డ్రెస్‌కోడ్, ఐడీ కార్డులు పాటించాలని ఆదేశించారు.

**చదువును ఆయుధంగా చేసుకోవాలి :**

పెనపహాడ్ మండలం అనంతారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కూడా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగది, తరగతి గదులు, విద్యాబోధన, విద్యార్థుల హాజరు, భోజనం, పాఠశాల వసతులను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి యూనిఫాం, సిలబస్, హోంవర్క్, క్లాస్‌వర్క్ వివరాలను తెలుసుకున్నారు.

చదువును ఆయుధంగా చేసుకుంటే పేదరికాన్ని జయించి ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని కలెక్టర్ అన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదవాలని సూచించారు. చదువుతో పాటు క్రమశిక్షణ, బాధ్యత, వ్యక్తిత్వ వికాసానికి ఉపాధ్యాయులు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేసి, వారి ప్రతిభను గుర్తించి లక్ష్య సాధనకు ఉపాధ్యాయులు మార్గనిర్దేశం చేయాలని ఆదేశించారు.

**ధ్రువీకరణ పత్రాలతోనే పేర్ల నమోదు :**

ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=)లో భాగంగా పెనపహాడ్ మండలం అనంతారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని, సూర్యాపేట పట్టణంలోని రాజీవ్‌నగర్ చౌరస్తా (బర్ల పెంట బజార్)లో 7, 22, 23 వార్డులకు ఏర్పాటు చేసిన ూ×= కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్యుమరేషన్‌లో మ్యాపింగ్ కాని ఓటర్లు, వివరాల్లో తప్పులున్న ఓటర్లకు నోటీసులు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నోటీసులు అందుకున్న వారు సరైన ధ్రువీకరణ పత్రాలు సమర్పించిన అనంతరం మాత్రమే వారి పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీల్లో వైద్యులు, తహసీల్దార్లు, ఆర్ఐలు, బీఎల్ఓలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మున్సిపల్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కర్రెగుట్టల్లో ల్యాండ్‌మైన్ పేలుడు.. వ్యక్తి మృతి

**ఆపరేషన్ కగార్‌కు ముందే మావోయిస్టులు అమర్చిన బాంబులే కారణమని అనుమానం**

**ములుగు జిల్లా, సెప్టెంబర్ 3( మీడియా టుడే)**

వెంకటాపురం మండలం నూగూరు గ్రామానికి చెందిన మడకం నాగేశ్వరరావు (పేరు) ల్యాండ్‌మైన్ పేలుడులో మృతి చెందిన ఘటన కలకలం రేపింది. ఆవులను మేపేందుకు కర్రెగుట్టల అటవీ ప్రాంతానికి వెళ్లిన నాగేశ్వరరావు బుధవారం సాయంత్రం ప్రమాదవశాత్తు ల్యాండ్‌మైన్‌పై అడుగుపెట్టడంతో భారీ పేలుడు సంభవించినట్లుసమాచారం.పేలుడు ధాటికి నాగేశ్వరరావు అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆపరేషన్ కగార్‌కు ముందు మావోయిస్టులు అటవీ ప్రాంతంలో అమర్చిన పేలుడు పదార్థాల్లో ఒకటి పేలి ఉండవచ్చనిఅనుమానాలు వ్యక్తమవుతున్నాయి.సమాచారం అందుకున్న నూగూరు గ్రామస్తులు అటవీ ప్రాంతానికి చేరుకుని మృతదేహాన్ని కాలినడకన గ్రామానికి తీసుకొచ్చారు. ఘటనపై పోలీసులు, భద్రతా బలగాలు వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. అటవీ ప్రాంతంలో మరిన్ని పేలుడు పదార్థాలు ఉండే అవకాశం ఉందన్న అనుమానంతో అప్రమత్తత కొనసాగుతోంది.



# బుల్లెట్ రైలు సాధన ఉద్యమం ఉధృతం చేస్తాం

**రైల్వే కారిడార్ కోసం ఢిల్లీలో దీక్షకు సిద్ధం**

**సూర్యాపేట, సెప్టెంబర్ 3 (మీడియా టుడే):**



జాతీయ రహదారి-65కు సమాంతరంగా బుల్లెట్ రైలు, రైల్వే కారిడార్ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో కొనసాగుతున్న ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని సూర్యాపేట పట్టణంలోని వాణిజ్య, వ్యాపార సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థల యాజమాన్యాలు, పౌర సంఘాలు, మీడియా ప్రతినిధులు నిర్ణయించారు. బుల్లెట్ రైలు, రైల్వే కారిడార్ సాధన పోరాట కమిటీ ఆహ్వానం మేరకు గురువారం సాయంత్రం స్థానిక పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో సమావేశం నిర్వహించారు.లయన్స్ ఐ హాస్పిటల్ ఉపాధ్యక్షులు తోట శ్యామ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ రైల్వే రంగంలో సూర్యాపేటకు మొదటి నుంచి అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజ అభివృద్ధిలో రవాణా రంగం, ముఖ్యంగా రైల్వేలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.సూర్యాపేట మీదుగా బుల్లెట్ రైలు, రైల్వే కారిడార్ సాధించే వరకు స్థానికంగా ఉద్యమాన్ని కొనసాగించడంతో పాటు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద దీక్ష చేపట్టేందుకు సిద్ధం కావాలని నిర్ణయించారు.సమావేశంలో పెద్దిరెడ్డి గణేష్, గండూరి శంకర్, సంకినేని గోపాల్‌రావు, పగడాల ఉపేందర్, శ్రీకాకులం రాము, పొనుగోటి నిర్మల, ఇరిగి కోటేశ్వరి, బండారి రాజా, బెలిదే శ్రీను, సాజిద్‌ఖాన్, దూలం నగేష్, చీడేటి సత్తిరెడ్డి, విద్యాసాగర్, భవాని శ్రీనివాస్, మొరిశెట్టి కోటేశ్వర్‌రావు, వెంపటి సురేష్, మాధ శాంతయ్య, ఆరుట్ల జానకిరెడ్డి, రమణచారి, మల్లు నాగార్జున్‌రెడ్డి, ధర్మార్జున్, దేవిడ్‌కుమార్, చల్లమల నర్సింహా, వెలుగు వనిత, జర్నలిస్టు భూపతి రాములు, కర్నాటి కిషన్, సత్తు నాగయ్య, యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగాన్ని చిన్నాభిన్నం చేశారు

**-ట్రక్ షీట్....ధర్మ కంట వ్యత్యాసం రైతులకు చెల్లించాలి**





**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 3:**

కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని చిన్నాభిన్నం చేసిందని, ట్రక్ షీట్ ధర్మ కంట వ్యత్యాసం రైతులకు చెల్లించాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. రాయికల్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన వైఫల్యాలు, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ గురువారం బీఆర్ఎస్ నాయకులు, రైతుల భారీ ర్యాలీ నిర్వహించారు. గాంధీ విగ్రహం నుంచి ప్ల కార్డులు పట్టుకొని, నినాదాలు చేస్తూ, బీఆర్ఎస్ పార్టీ జెండాలు, ఫ్లెక్సీలతో పాటు డిజె పాటలతో బస్టాండ్ వరకు ర్యాలీగా వచ్చారు. అనంతరం బస్టాండ్ లో నిర్వహించిన సమావేశంలో మాజీ మంత్రి బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ జడ్పి చైర్పర్సన్ దావ వసంత సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలనలో రైతుబంధు, రైతు బీమా నీరుగార్చడంతో పాటు వరి ధాన్యం సేకరణలో తరుగు పేరిట కోత.. వరి ధాన్యానికి బోనస్ ఎగవేత.. అరకొర విద్యుత్ సరఫరాతో రైతాంగాన్నీ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. కేసీఆర్ ఉద్యమ నేతగా రాష్ట్రాన్ని సాధించి, అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారు. ప్రజలను ఆశల పల్లకిలో ఊరేగించి, కాంగ్రెస్ అధికారంలో వచ్చింది. తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డిని నమ్మరని రాహుల్ గాంధీ తో వరంగల్ లో రైతు డిక్లరేషన్ చేయించారు. వెయ్యి రోజుల పాలనలో చేసిన వాగ్దానాలు అమలు చేయకపోవడంపై కేసీఆర్, కేటీఆర్ సూచనల మేరకు ప్రజలను చైతన్య పరిచేందుకు నిరసన చేపడుతున్నామన్నారు. పదేళ్ల కేసీఆర్ కాలంలో ఎస్ఆర్ఎస్పిలో కాలువ నీళ్లు రాని దినం ఏనాడు చూడలేదని అన్నారు. రైతు బంధు.. రైతు బీమా నీరుగార్చారు. రసాయనిక ఎరువులు తాగేది కాదు తినేది కాదు ఎరువుల పంపిణీపై ఎందుకీ ఆంక్షలని నిలదీశారు. ధర్మకాంట, ట్రాక్ షీట్ తూకంలో వ్యత్యాసాలు ఎందుకు... విజిలెన్స్ విచారణ చేపట్టి, ధర్మ కాంట వ్యత్యాసం రైతులకు చెల్లించాలని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇళ్లకు కొబ్బరికాయలు కొట్టడం, బిఆర్ఎస్ మంజూరు చేసిన పనులు మినహా చేసింది ఏమీ లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం 42 లక్షల మందికి రుణ మాఫీ చేయాల్సి ఉండగా, 21 లక్షల మందికి రుణ మాఫీ చేశారని దిక్కు మాలిన పరిపాలనలో రైతు బీమా రెన్యువల్ చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్, ఎలిగేటి అనిల్, మాజీ జడ్పి వైస్ చైర్మెన్ హరిచరణ్ రావు, వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్, గోపి మాధవి, మారంపల్లి రాణి, సర్పంచులు,

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103